

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ : fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-2-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 9, పేజీలు : 10+4 వెల : 6.50


దేశంలో గొప్ప పథకం 'కంటి వెలుగు' కార్యక్రమం 3లో

కేంద్రబడ్జెట్‌పై మోడీ, నిర్మలమ్మకు సత్కారం 5లో

# 140 కోట్ల ప్రజలే నా కవచం



## పదేళ్ల యుపిఎ పాలన కుంభకోణాలమయం

## రాహుల్ వ్యాఖ్యలకు దీటుగా స్పందించిన ప్రధాని మోడీ

## రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలో ప్రధాని

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** పదేళ్ల యుపిఎ పాలనలో దేశంలో అవినీతి, హింస పెచ్చుమీరిపోయాయయని, దేశాన్ని పూర్తిగా సంక్షోభంలోనికి నెట్టివేసారని ప్రధానిమోడీ పార్లమెంటులో దుయ్యబట్టారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగించిన మోడీ ముందురోజు రాహుల్‌చేసినవ్యాఖ్యలపై ధీటుగా స్పందించారు. 2004 నుంచి 2014వరకూ పదేళ్లపాటు కుంభకోణాలే జరిగాయని, హింస పెచ్చుమీరిపోయిందని యుపిఎ పాలనలోప్రతి అవకాశాన్ని సంక్షోభంలోకి నెట్టివేసేందుకు కృషిచేసారని దుయ్యబట్టారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం నిరంతరం మోడీని తిట్టిపోసేందుకే ప్రాధాన్య తనిచ్చిందని, అయితే మోడీకి దేశంలోని 140 కోట్లమంది కవచంలా ఉన్నారని ఆయన గుర్తుచేసారు. దేశంలో ప్రతిపక్షాలు ఒక నిరాశా నిస్పృహ వాదంతో ఉన్నారని, దేశంలో జరుగుతున్న అభివృద్ధిని వారు చూడలేకపోతున్నారని ఎద్దేవాచేసారు. ఎందుకంటే గతంలోని దశాబ్దకాలంలో ఇలా జరగనందునే వారికి కంటగింపుగా ఉందంటూ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయి విమర్శలుచేసారు. 2004 నుంచి 2014వరకూ ద్రవ్యోల్బణం గరిష్టస్థాయిలోపెరిగిందని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆదశాబ్దంలో జరిగినంత అవనీతి ఎప్పుడూ జరగలేదన్నారు. కాశ్మీర్‌నుంచి కన్యాకుమారివరకూ దేశం మొత్తం ఉగ్రవాదంతో హడలిపోయిందని ఆయన అన్నారు. జమ్ముకాశ్మీర్ నుంచి ఈశాన్యం వరకూ మొత్తంప్రాంతం అభివృద్ధిలేదని, హింసమాత్రమే కనిపించిందన్నారు. ఆ పదేళ్లపాలనలో భారత్‌ప్రపంచ చిత్రపటంలో ఎంతో నిస్తేజంగా కనిపించిందన్నారు. ఏ ఒక్కరూ భారత్‌ను పట్టించుకున్నవారు లేరని, అదే గడచిన తొమ్మిదేళ్లుగా నిర్మాణాత్మక విమర్శలకు బదులు పనిగట్టుకుని విమర్శలుచేసే స్థితి విపక్షాలకు వచ్చిందని, ఎవరైతే మోడీని దూషించారో వారంతా కూడా మోడీ మాత్రమే సమస్యలు పరిష్కరించగలరన్న ధీమా వారిలో కనిపించిందన్నారు. పార్లమెంటులో మరోసారి హార్వర్డ్‌పై చర్చ వచ్చిందని, హార్వర్డు విశ్వవిద్యాలయంలో భారత్‌లోని విధ్వంసం ≫2



# శిథిలాల కింద చితికిన బతుకులు

## టర్కీ, సిరియాలో 11 వేలు దాటిన మృతులు

**అంకారా, ఫిబ్రవరి 8:** టర్కీ, సిరియాల్లో సంభవించిన భారీ భూకంపంలో మృతుల సంఖ్య బుధవారానికి 11వేలు దాటింది. భూకంపం వల్ల వేలాది భవనాలు కుప్పకూలాయి. శిథిలాలు తొలగిస్తున్నకొద్దీ మృత దేహాలు బయటపడుతున్నాయి. దాంతో,రోజురోజుకూ మృతుల సంఖ్య పెరుగుతోంది. ప్రపంచంలో దశాబ్దకాలంగా సంభవించిన భూకంపాల్లో భారీ సంఖ్యలో మరణాలు నమోదైన ఘటన ఇదే. ≫2

# కేంద్రంపై కోర్టుకు

## రావాల్సిన నిధులిచ్చేదాకా వదలం

## రూ.1.25 లక్షల కోట్లపై కేంద్రం జవాబు చెప్పాలి

## కృష్ణా, జూరాలపై న్యాయం కోరుతాం

## కొత్త పన్నులు వేయం

## అసెంబ్లీ బడ్జెట్ చర్చలో ఆర్థిక మంత్రి హరీష్‌రావు



**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలపై కొత్తగా పన్నుల భారం వేయబోమని ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్‌రావు స్పష్టం చేశారు. సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిపారు. 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌పై జరిగిన చర్చకు శాసనసభలో బుధవారం ఆర్థిక మంత్రి సమాధానమిచ్చారు. ఆయన మాటల్లోనే ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సకల జనుల సంక్షేమం, సమీకృత సమ్మిళిత సమగ్ర సుస్థిర అభివృద్ధి ఉంది. తెలంగాణలో అందుబాటులో ఉన్న వనరుల ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు ప్రయత్నం చేస్తాం. బడ్జెట్‌లో సింహభాగం నిధులు పేదలు, బడుగు, బలహీనవర్గాల కోసం నిధులు కేటాయించాం. రాష్ట్రం ఏర్పడినప్పుడు జీఎస్‌డీపీ 4.50 లక్షల కోటున్ల ఉంటే ఇప్పుడు 13.50 లక్షల కోట్లకు చేరింది. రాష్ట్ర్రష్ట జీఎస్‌డీపీలక్ష అప్పుల శాతం 24.7 ఉంటే దాన్ని 23.8 శాతానికి తగ్గించాం. ప్రధానంగా అప్పులను చూడటానికి జీఎస్‌డీపీలో ఎంత శాతం అప్పు ఎంత ఉన్నదో చూడటమే కొలమానం. ఇది రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి నిదర్శనం. ఇదే సమయంలో కేంద్రంఅప్పులు పెరిగాయి. గతఆర్థిక సంవత్సరం జీడీపీలో 55.9 శాతం ఉంటే ప్రస్తుత సంవత్సరం 56.2 శాతానికి పెరిగింది. ఈ విధంగా కేంద్ర జీడీపీ తగ్గుతోంది అప్పులు పెరుగుతున్నాయి. తెచ్చిన అప్పులు 48.7 శాతం రోజు వారీ ఖర్చులు, అప్పు కట్టడానికే సరిపోతుంది. రాష్ట్రాలకు నీతులు చెప్పే కేంద్రం అప్పుల విషయంలో తాను చేసిన చట్టాలనే ఉల్లంగిస్తోంది. 2021 మార్చి నాటికి ఫిస్కల్ డిఫిసెట్ జీడీపీలో 3 శాతానికి తగ్గించాలని చట్టం చేసినా కొత్త బడ్జెట్‌లో 6.3 శాతంగా చూపించారు. అయితే రాష్ట్రాలకు మాత్రం ఎఫ్‌ఆర్‌బిఎం కింద కోత పెడుతోంది. ఇది రాష్ట్రాలను బలహీన పరిచే కుట్ర. రాష్ట్రష్ట సొంత పన్నుల రాబడి ని బడ్జెట్‌లో పేర్కొన్న లక్ష్యానిన 100 శాతం చేరుకోబోతున్నాం. కేంద్రం నుండి 1.25 లక్షల కోట్ల రూపాయలు రావాల్సి ఉంది. గత బడ్జెట్ అంచనాల ప్రకారం 38 వేల రూపాయలు రాలేదు. ఎఫ్‌ఆర్‌బిఎం పేరుతో 15,033 కోటన్ల రూపాయల మేర రుణాల్లో కోత పెట్టింది. అలాగే రైతుల మోటార్లకు మీటర్ల పెట్టమన్నందున 16,653 కోటన్ల రూపాయలు, ఫైనాన్స్ కమిషషన్ ఐదేళ్లలో సూచించిన 30 వేల కోట్లరూపాయలు, స్టేట్‌స్పెసిఫిక్ గ్రాంట్ 5,374 కోటన్ల రూపాయలు, ≫2



**ఎమ్మెల్యేల ఎర కేసులో ఇది ఐదవ సారి**

**కేసు పునర్విచారణకు హైకోర్టు తిరస్కృతి**

17న 'సుప్రీం'లో విచారణ

# మళ్లీ సిబిఐ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎంఎల్‌ఎలకు ఎర కేసుపై సిబిఐ విచారణను అడ్డుకునేందుకు సర్కారు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడంలేదు. ఈ విషయంలో స్టే ఇచ్చేందుకు సుప్రీం కోర్టు బుధవారం నిరాకరించింది. ఈ కేసును అత్యవసరంగా విచారించలేమని ఈ నెల 17వ తేదీన విచారిస్తామని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. మరోవైపు ఇదే కేసును పునర్ విచారించేందుకు హైకోర్టు సింగిల్ బెంచ్‌లో దాఖలైన పిటిషన్‌ను కూడా విచారించేందుకు ఇక్కడి సర్వోన్నత న్యాయస్థానం బుధవారం నాడు నిరాకరించింది. మరోవైపు ఈ కేసుకు సంబంధించిన ఫైళ్లను వెంటనే తమకు అప్పగించాలని సిబిఐ అధికారులు రాష్ట్రంపై ఒత్తిడి తేసా గారు. ఈ విషయమై సిబిఐ అధికారులు చీఫ్ సెక్రటరీ శాంతి కుమారికి ఐదవసారి లేఖ రాశారు. రాష్ట్రంలో ఫాం హౌస్ కుట్ర కేసుగా పిలువబడుతున్న ఎంఎల్‌ఎలకు ఎర కేసు విచారణ సిబిఐ చేబట్టేందుకు మార్గం సుగమమైనట్లుగా కనిపిస్తోంది. ఈ విషయమై హైకోర్టు నుంచి స్టే పొందేందుకు సర్కారు చివరి వరకు ప్రయత్నించినా వీలుకాలేదు. ఇదే విషయమై బుధవారం నాడు సింగిల్ బెంచ్‌లో మరోసారి పిటిషన్ వేసి, తాము సుప్రీం కోర్టును ఆశ్రయిస్తున్నందున కనీసం మూడు వారాల పాటు స్టే ఇవ్వాలని, అలా కుదరకకుంటే కనీసం వారం అయినా ఆపాలని కోరారు. దీనిపై విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భుయాన్ డివిజన్ బెంచ్ ఈ కేసుపై ఇప్పటికే డివిజన్ బెంచ్ తీర్పు ఇచ్చినందున ఇందులో తాము జోక్యం చేసుకోవడం కుదరదని, ఏమైనా కావాలంటే సుప్రీం కోర్టును ఆశ్రయించాలని పేర్కొంది. కేసు ఫైళ్ల కోసం సిబిఐ ఒత్తిడి చేస్తున్నందున సింగిల్ బెంచ్‌లో మరోసారి విచారణకు అనుమతించాలని సర్కారు తరపు ≫2








పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్న బిఆర్‌ఎస్ ఎంపీలు

## లోక్‌సభ నుంచి బిఆర్‌ఎస్ వాకౌట్

### అదానీ వ్యవహారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి8:** అమెరికా పరిశోధన సంస్థ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదికతో అదానీ గ్రూపు షేర్లు తీవ్ర ఒడుదొడుకులకు గురయ్యాయి. ఈ కుంభకోణంపై దర్యాప్తు చేయాలని అటు పార్లమెంట్‌లోనూ విపక్ష పార్టీలు ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నాయి. ప్రధాని మోడీ లోక్‌సభలో ప్రసంగిస్తున్న సమయంలో విపక్షాల నినాదాలు చేశాయి. జేపీసీ వేయాలంటూ విపక్ష సభ్యుల నినాదాలు అందుకున్నాయి. అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేయడంతో కాసేపు సభలో గందరగోళం ఏర్పడింది. విపక్ష సభ్యుల నినాదాలతో కాసేపు ప్రధాని ప్రసంగానికి ఆటంకం కూడా ఏర్పడింది. అదానీ సంస్థల వ్యవహారంపై చర్చించాలంటూ లోక్‌సభ, రాజ్యసభల్లో నోటీసులు ఇస్తూ వస్తున్న బిఆర్ఎస్.. సభాపతులు చర్చను అనుమతించక పోవటంతో నిరసన బాట పడుతున్నారు. తాజాగా లోక్‌సభ నుంచి బిఆర్‌ఎస్ ఎంపీలు వాకౌట్ చేశారు. అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలని బిఆర్‌ఎస్ ఎంపీలు డిమాండ్ చేశారు. జేపీసీ ≫2

## ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు:

# కవిత మాజీ పిఎ, మరొకరి అరెస్టు

### గౌతమ్‌కు వారం రోజుల ఇడి కస్టడీ, బుచ్చిబాబుకు మూడు రోజుల సిబిఐ కస్టడీకి కోర్టు ఆదేశం



బుచ్చిబాబు (ఫైల్)

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో బుధవారం కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఒక్కరోజులో గంటల వ్యవధిలో ఈడీ,సిబిఐ అధికారులు ఉన్నతస్థానాల్లో వున్న ఇద్దరిని అరెస్టు చేశారు. ఇందులో ఈడీ అధికారులు పంజాబ్‌లో అకాలిదళ్‌కు చెందిన మాజీ ఎంఎల్‌ఎ దీ పక్ మల్హోత్ర కుమారుడు గౌతమ్ మల్హోత్రను అరెస్టుచేయగా సిబిఐ అధికారులు బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి, తెలంగాణ సిఎం కెసిఆర్ తనయ కవిత మాజీ పిఎ, చార్టెట్ అ కౌంటంట్‌గా పనిచేస్తున్న హైదరాబాద్‌కు చెందిన గోరంట్ల బుచ్చి బాబును అరెస్టు చేశారు. ఈ రెండు ఘటనలు అటు పంజాబ్, ఇటు తెలంగాణలో రాజకీయంగా ప్రక ంపనలు రేపాయి. గౌతం మల్హోత్రా వ్యాపారవేత్త, రాజకీయ నాయకుడు కాగా బుచ్చిబాబు చార్టెడ్ అకౌంటెంట్, ఆడిటర్ కావడం గమనార్హం. కాగా వీరిలో గౌతం మ ల్హోత్రాకు వారంరోజుల ఈడీ కస్టడీ, బుచ్చిబాబుకు మూడు రోజుల సిబిఐ కస్టడీకి కోర్టు ఆదేశించింది.

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కొన్ని రోజులుగా విచారణకే పరిమితమైన ఈడీ, సిబిఐ బుధవారం నాడు మరోసారి అరెస్టుల పర్వాన్ని కొనసాగించాయి. ఈ కేసులో ఇప్పటి వరకు రెండు విభాగాలు 15 మందికి పైగా రాజకీయ నేతలు, వ్యాపారవేత్తలను అరెస్టు చేయడం తెలిసిందే. ఇందులో కొందరు బెయిలుపై విడుదల కాగా ఇంకొందరు ముందస్తు బెయిలు పొందడం విదితమే. కాగా ఈ కేసులో ఆర్థిక లావాదేవీల అంశాలపై విచారణ జరిపుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) బుధవారం ఆకస్మికంగా పంజాబ్‌లో పేరున్న రాజకీయ కుటుంబానికి చెందిన గౌతం మల్హోత్రాను అరెస్టు చేయడం ఆ రాష్ట్రంలో కలకలం రేపింది. పంజాబ్‌లో శిరోమణి అకాలిదళ్‌కు చెందిన మాజీ ఎంఎల్‌ఎ దీపక్ మల్హోత్రా కుమారుడే గౌతం మల్హోత్రా. శిరోమణి అకాలిదళ్ పార్టీ ఇప్పటికీ కేంద్రంలో అధికారంలో వున్న బిజెపితో ≫2

## ప్రపంచదేశాల్లో 67.66 కోట్లకు పెరిగిన కరోనా కేసులు 5లో



బుధవారం మాజీ రాష్ట్రపతి జాకీర్‌హుస్సేన్‌కు నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# కవిత మాజీ పిఎ, మరొకరి అరెస్టు

>> సంబంధాలు కలిగివుండడం విశేషం. గౌతం మల్హోత్రను ఢిల్లీలో అరెస్టు చేసిన ఈడీ అధికారులు వెంటనే వైద్య పరీక్షలు పూర్తి చేసి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసులో మరిన్ని విషయాలను వెలికి తీసేందుకు మల్హోత్రాను పది రోజుల కస్టడీకి ఇవ్వాలని ఈడీ అధికారులు కోరగా ఈ కేసును విచారించిన రౌస్ అవెన్యూ కోర్టు గౌతం మల్హోత్రాకు వారం రోజుల ఈడీ కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీని తరువాత గౌతం మల్హోత్రాను ఈడీ అధికారులు తమ కస్టడీకి తీసుకున్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వారే అరెస్టు కాగా గౌతం మల్హోత్రా అరెస్టుతో లిక్కర్ స్కాంలో అరెస్టయిన వారిలో పంజాబ్ రాష్ట్రం కూడా చేరింది. కాగా గౌతం మల్హోత్రా అరెస్టుకు కొన్ని గంటల ముందు సిబిఐ అధికారులు హైదరాబాద్‌కు చెందిన చార్టెడ్ అకౌంటంట్ గోరంట్ల బుచ్చిబాబును అరెస్టు చేశారు. బుచ్చిబాబు గ తంలో ఎంఎల్‌సి కవిత వద్ద పిఎగా పనిచేయడంతో పాటు ఆమె వద్ద చార్టెట్ అకౌంటంట్, ఆడిటలర్ కూడా పనిచేశారు. ఈ కేసులో బుచ్చిబాబు పేరు చాలా కాలంగా వినిపిస్తుండడం తెలిసిందే. బుచ్చిబాబును ఇంతకు ముందు పలుమార్లు సిబిఐతో పాటు ఈడీ అధికారులు విచారించడం గమనార్హం. గతంలో ఆయన ఇంట్లో ఈడీ, సిబి ఐ అధికారులు సోదాలు కూడా చేసి, కొన్ని పత్రాలు జప్తు చేశారు. బుచ్చిబాబును అరెస్టు చేసిన సిబిఐ అధికారులు ఆయన్ను వైద్య పరీక్షల తరువాత రౌస్ అవెన్యూ కో ర్టులో హాజరు పరచి మరింతగా విచారించేందుకు వారం రోజుల కస్టడీ కోరగా కోర్టు మాత్రం మూడు రోజుల కస్టడీకి అనుమతించింది. దీని తరువాత సిబిఐ అధికారు లు బుచ్చిబాబును తమ కస్టడీలోకి తీసుకున్నారు. కాగా ఇదే కేసులో ఇంతకు ముందు కవితను కూడా సిబిఐ విచారించడం విశేషం. కవిత మాజీ పిఎ బుచ్చిబాబు అరె స్టుతో లిక్కర్ స్కాంలో తెలంగాణ నుంచి మరికొందరిని సిబిఐ, ఈడీ అరెస్టు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. లిక్క ర్ స్కాంలో గౌతం మల్హోత్రాతో పాటు బుచ్చిబాబు లు లిక్కర్ స్కాంలో ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా లాబీయింగ్ చేశారని సిబిఐ గతంలో ఆరోపించింది. ఆ పా ర్టీకి చెందిన నేతలతో కోట్లాది రూపాయల డబ్బులు తీసుకుని, ఒక మద్యం తయారీ కంపెనీకి అనుకూలంగా పనిచేశారని ఈడీ అభియోగం మోపింది. ఢిల్లీలో మద్య విదానం రూపకల్పనలో వీరిద్దరు ముఖ్య భూమిక వ హించారని కూడా ఈడీ ఆరోపించింది. కాగా సిబిఐ అరెస్టు చేసిన బుచ్చిబాబు ఇదే కేసులో 14వ నిందితుడుగా వు న్న హైదరాబాద్ వాసి రామచంద్ర పిళ్లై సహా మరి కొందరి వద్ద కూడా ఆడిటర్‌గా పనిచేశాడు.

# బిఆర్‌ఎస్ వాకౌట్

>> వేయనందుకు నిరసనగా బిఆర్‌ఎస్ ఎంపీలు వాకౌట్ చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ.. పార్లమెంట్ ఆవరణలో బిఆర్ ఎస్,ఆప్ ఎంపీలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. బిఆర్‌ఎస్ పార్లమెంటరీ పక్ష నేత కె.కేశవరావు, లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వరరావుతో కలిసి ఎంపీలు సురేశ్‌రెడ్డి,ప్రభాకర్‌రెడ్డి,రంజిత్‌రెడ్డి,మాలోత్ కవిత,బీబీ పాటిల్ సహా మిగతా ఎంపీలంతా నిరసన వ్యక్తం చేశారు. అదానీ వ్యవహారంపై జేపీసీ లేదంటే సీజేఐతో విచారణ జరిపించాలని బిఆర్‌ఎస్ పార్లమెంట్‌సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో సభను బహిష్కరిస్తున్నట్లు ఎంపీలు వెల్లడించారు. బిఆర్‌ఎస్,ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీలు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించిన విషయం తెలిసిందే, బిజెపి ప్రభుత్వం ఎనిమిదేళ్లలో చేసిన వైఫల్యాలకు నిరసనగానే తాము ఈ ప్రసంగాన్ని బహిష్కరించినట్లు బిఆర్‌ఎస్ ఎంపీలు ప్రకటించారు. తెలంగాణ,ఢిల్లీ,తమిళనాడు రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవహారశైలి వివాదాస్పదంగా మారాయన్న బిఆర్‌ఎస్ రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు.... వీటిని దేశ ప్రజల ముందు పెట్టేందుకే తామే నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగంలో మహిళా బిల్లు ప్రస్తావన ఏదని లోక్‌సభలో బిఆర్‌ఎస్ పక్ష నేత నామా నాగేశ్వరరావు ప్రశ్నించారు. పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు, రైతులకు ఎంఎస్‌పి వంటి అంశాలు ప్రస్తావనకు రాకపోవడం బాధాకరమని నామా నాగేశ్వరరావు అన్నారు.

ఎస్‌బిఐ,ఎల్‌ఐసి షేర్లు పడిపోవడానికి కారణాలపై ఉభయ సభల్లో చర్చించాల్సి ఉందన్నారు. తెలంగాణకు సంబంధించిన అన్ని ప్రధాన అంశాలను పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావిస్తామని,కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు,తెలంగాణపై కుట్రలను పార్లమెంట్‌లో ఎండగడతామని ఎంపీలు తెలిపారు. దేశంలో నిరుద్యోగం, ధరల పెంపు,మహిళా రిజర్వేషన్ బిల్లు,కనీస మద్దతు ధరకు చట్టబద్ధత,రైతుల ఆదాయం రెట్టింపుపై పార్లమెంట్‌లో చర్చ చేపట్టాలని అఖిలపక్ష సమావేశంలో డిమాండ్ చేసినట్లు నాగేశ్వరరావు తెలిపారు.

# 140 కోట్ల ప్రజలే నా కవచం

>> ఒక కేస్‌స్టడీగా చేపట్టిందని కాంగ్రెస్‌చేసిన విమర్శలపై మోడీ స్పందించారు. ఇందుకు బదులుగా మోడీ మాట్లాడుతూ హార్వర్డ్ విశ్వవిద్యాల్యం భారత్‌లో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల, పతనం అన్న అంశంపైనే కేస్‌స్టడీ నిర్వహించిందని గుర్తుచేసారు. భవిష్యత్తులోప్రపంచంలోని మరిన్ని సంస్థలు కాంగ్రెస్ పార్టీపై అధ్యయనంచేసే అవకాశం లేకపోలేదని ఎద్దేవాచేసారు. అలాగే ఇపుడు ఇడి వల్లనే విపక్షాలన్నీ ఏకం అవుతున్నాయని, ఓటుహక్కు చేయలేని పనిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేసిందని ఆయన పేర్కొన్నారు. అవినీతి అవకతవకలు అన్నీ బయటకు వస్తుండటంవల్లనే ఇపుడు విపక్షాలు ఏకం అవుతున్నాయని మండిపడ్డారు. ముందురోజు ప్రసంగంలో రాహుల్‌గాంధీ విమర్శలుకొనసాగిస్తూ ప్రధానికి బిలియనీర్ గౌతమ్ ఆదానితో లింకులు ఉన్నాయని ఆరోపించారు. అమెరికా కేంద్రంగా ఉన్న హిండెన్‌బర్గ్ పరిశోధన సంస్థ వెల్లడించిననవేదికతర్వాత ఈ గ్రూప్ మోసాలపై ఎందుకు దృష్టిసారించలేదని కూడా ప్రశ్నించారు. ఇదే అంశంపైనే హార్వర్డ్ వర్సిటీ రాజకీయాలు బిజినెస్ అన్న అంశంపైనే కేస్‌స్టడీచేసిందని, ఈ అంశంపై ప్రధానికి గోల్డ్‌మెడల్ ఇవ్వాల్సిందేనని ఎద్దేవాచేసారు.

# కేంద్రంపై కోర్టుకు

>> ఆర్థి రుణ సంస్థ సూచించిన 2,437 కోట్ల రూపాయలు, విద్యుత్‌కు సంబంధించి ఏపీ నుండి 17,800 కోటన్ల రూపాయలు, ఎపికి ఇచ్చినట్లుగా ఎఫ్‌ఆర్‌బిఎం కింద 17,800 కోటన్ల రూపాయలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు 1,350 కోట్ల రూపాయలు, తెలంగాణకు ఇవ్వాల్సిన 495 కోటన్ల రూపాయలను పొరపాటుగా ఎపికి ఇవ్వడం వంటివి ఈ బకాయిల్లో ఉన్నాయి. ఈ విధంగా కేంద్రం ఎగనామం పెట్టిన నిధులు ఒక్క సంవత్సరంలో 37,809 కోట్ల రూపాయలు ఉన్నాయి. అంతేకాకుండా మిషన్‌భగీరథకు 19,205 కోట్ల రూపాయలు, మిషన్ కాకతీయకు 5 వేల కోట్ల రూపాయలు మొత్తంగా 24,205 కోట్ల రూపాయలు రావాల్సి ఉంది. ఈ నిధులఉ వచ్చేంత వరకూ వదిలిపెట్టే ప్రశ్న లేదు. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి అయినా సాధించుకుంటాం.

**సాగుకు స్వర్ణయుగం**

తమది రైతు రాజ్యం. రైతు కండ్లతో చూసి, రైతు హృదయంతో స్పందించి, రైతు మనసుతో ఆలోచించి, ఒక రైతు బిడ్డ కేసీఆర్ నెలకొల్పిన రాజ్యం ఇది. తెలంగాణలో సాగుకు స్వర్ణయుగం వచ్చింది. రాష్ట్ర జీఎస్‌డీపీలో 18.2 శాతం వ్యవసాయ ఆదాయం నుంచే వస్తోంది. ఈ ఎనిమిదేళ్లలో సాగుకు 1.92 లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం. వ్యవసాయానికి కేంద్ర బడ్జెట్‌లో కోతలే కోతలు. ఎరువుల సబ్సిడీని 50 వేల కోట్ల రూపాయలు కోత పెట్టింది. సూపర్ రిచ్ తదితర కార్పొరేట్ వర్గాలకు సర్ చార్జి 37 శాతం నుండి 25 శాతానికి తగ్గించిందని, అయితే రైతు పథకాల్లో మాత్రం కోతలు పెట్టింది. రైతు బంధు, రైతు బీమా తదితర కార్యక్రమాలను చూసి వాటిని తమ రాష్ట్రాల్లో కూడా అమలు చేయాలే డిమాండ్ దేశ వ్యాప్తంగా వస్తోంది.

**ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతోనే..**

అధికారంలోకి వచ్చిన ఆరేళ్లలో మిషన్ భగీరథ ద్వారా 100 శాతం ఆవాసాలకు తాగు నీరు ఇచ్చాం. ఈ పథకానికి 44,933.66 కోట్ల రూపాయల వ్యయం అంచనా వేస్తే వాస్తవంగా 36,900 కోటన్ల రూపాయలు ఖర్చయింది. అలాగే సాగు నీటిరంగానికి సంబంధించి మిషన్ కాకతీయ ద్వారా వేసవిలో కూడా చెరువులు అలుగు పారుతున్నాయి. 500 ఏళ్లలో పడనంత వాన గత ఏడాది పడినా చెరువు కట్టలు తెగలేవు. మిషన్ కాకతీయ సాధించిన విజయం ఇది. కాళేశ్వరం ప్రపంచాన్ని ఆకర్షిస్తోందని, అయితే కేంద్రానికి మాత్రం కనిపించడం లేదు. కాళేశ్వరాన్ని నిలిపేందుకు 300కు పైగా కేసులు వేశారు. వాటన్నింటినీ అధికమించి పూర్తి చేశాం. పాలమూరు, రంగారెడ్డికి సైతం ప్రతిపక్షాలు అడ్డు పడుతున్నాయి. కృష్ణా జలాల్లో వాటా విషయంలో కేంద్రం తేల్చడం లేదు, అవసరమైతే సుప్రీం కోర్టుకు వెళతాం. విద్యుత్‌కు సంబంధించి తెలంగాణ వెలిగిపోతోంది.



టర్కీలో బుధవారం శిథిలాలను తొలగిస్తున్న సహాయక సిబ్బంది

# చితికిన బతుకులు

>> ఒక్క టర్కీలోనే 8754 మంది చనిపోగా, సిరియాలో 2470మంది మరణించారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. మొత్తమ్మీద మృతుల సంఖ్య 11,224కు చేరుకున్నది. గాయపడినవారి సంఖ్య వేలల్లో ఉంది. టర్కీలో 60,000మందికిపైగా సహాయక సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. 20కిపైగా దేశాల నుంచి వెళ్లిన సహాయక బృందాలు కూడా బాధితులను శిథిలాల నుంచి బయటకు తీసేందుకు తోడ్పడుతున్నాయి. భూకంపం వల్ల కుప్పకూలిన భవనాల శిథిలాల కింద చిక్కుకున్న బాధితులు సాయం కోసం ఎదురుచూస్తున్నారు. శిథిలాల కింద ఊపిరాడక ప్రాణాలతో పోరాడుతున్న పలువురు చిన్నారుల్ని గుర్తిస్తున్న సహాయక బృందాలు వారిని జాగ్రత్తగా బయటకు తీసి ఆస్పత్రులకు తరలిస్తున్నాయి. బహుళ అంతస్తుల భవనాల శిథిలాల కింద కుటుంబాలకు కుటుంబాలే మరణించిన ఘటనలు హృదయాలను మెలిపెడుతున్నాయి. భూకంపం ప్రభావం తమ దేశంలోని కోటీ 30 లక్షల జనాభాపై ఉన్నదని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ తెలిపారు. ఆ దేశ మొత్తం జనాభా 8 కోట్ల 50 లక్షలన్నది గమనార్హం.

**బండరాయి కింద చేయి అడ్డుపెట్టి తమ్ముడిని కాపాడిన ఏడేళ్ల బాలిక**

సిరియాలో భూకంపం వల్ల ఓ భవనం కూలిన ఘటనలో ఓ అక్కా, తమ్ముడు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఏడేళ్ల బాలిక తాను బండరాయి కింద నలిగిపోతున్నా తమ్ముడికి దెబ్బలు తగలకుండా అతడి తలపై చెయ్యి అడ్డుపెట్టింది. ఓ భూకంప ప్రభావిత ప్రాంతంలో శిథిలాలను తొలగిస్తున్న సహాయక సిబ్బందికి ఈ దృశ్యం కనిపించింది. అక్కా, తమ్ముడు సజీవంగా బండరాయి కింద ఉండగా..సహాయక సిబ్బంది వారిని కాపాడారు. 17 గంటల తర్వాత వారిద్దరూ ఆ భయానక పరిస్థితి నుంచి బయటపడ్డారు. ఈ ఫోటోను ఐక్యరాజ్యసమితి ప్రతినిధి మహమ్మద్ సఫా తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు.' శిథిలాల కింద 17 గంటలపాటు తమ్ముడి తలకు చేయి అడ్డుగా పెట్టి కాపాడిన 7 యేళ్ల బాలిక సురక్షితంగా బయటపడింది. ఈ ఫోటోను ఎవరూ షేర్ చేయడంలేదు. ఒవేళ మరణించి ఉంటే వైరల్ అయ్యేది. దయచేసి సానుకూల సందేశాలను కూడా షేర్ చేయండ్డి అని ఆయన ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది.' అద్భుతం జరిగింది. ఆమె చాలా గొప్ప అక్క. ధైర్యవంతురాల్ను అంటూ పలువురు నెటిజన్లు కొనియాడుతున్నారు. పిల్లల మధ్య ఉండే ప్రేమ బంధానికి ఈ బాలిక చేసిన సాహసం నిదర్శనమని పోస్టులు పెడుతున్నారు.

# మళ్లీ సిబిఐ లేఖ

>> న్యాయవాది ప్రసాద్ కోరగా ఈ విషయంలో సుప్రీం కోర్టులోనే తేల్చుకోవాలని చీఫ్ జస్టిస్ సూచించారు. దీంతో హైకోర్టులో స్టే లభిస్తుందని భావించిన సర్కారుకు నిరాశ తప్పలేదు. ఇదే సమయంలో సుప్రీం కోర్టులో కూడా బుధవారం నాడు సర్కారు తరపున పిటిషన్ దాఖలవగా దీనిని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ ధర్మాసనం విచారిం చింది. ఈ సందర్భంగా సర్కారు తరపున సిద్ధార్థ లూథ్రా వాదిస్తూ ఎంఎల్‌ఎలకు ఎర కేసులో సిట్ ఇప్పటికే అనేక అంశాలపై విచారణ జరిపి కీలక ఆధారాలు సేకరిం చిందని, ఈ తరుణంలో సిబిఐకి ఇవ్వడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఒకసారి ఈ కేసు సిబిఐకి వెళితే పూర్తిగా నీరుగారి పోతుందని ఆయన తెలిపారు. ఈ విషయమై హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని అలా కుదరకుంటే కనీసం స్టేటస్ కో అయినా ఇవ్వాలని ఆయన అభ్యర్థించారు.

కేసుకు సంబంధించిన ఫైళ్ల కోసం సిబిఐ నుంచి ఇ ప్పటికే ఒత్తిళ్లు పెరిగిపోయాయని, తాజాగా మంగళవారం నాడు ఐదవసారి లేఖ అందిందని ఆయన సుప్రీం కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో స్టేటస్ కో ఇవ్వాలని ఆ యన కోరారు. దీనిపై స్పందించిన చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ స్టేటస్ కో ఇచ్చేందుకు నిరాకరించారు. ఇదే సమయంలో ఈ కేసును అత్యవసరంగా విచారించాల్సిన అగత్యం కూడా కనిపించడం లేదని తెలిపారు. ఈ కేసును ఈ నెల 17వ తేదీన విచారిస్తామని, ఆ రోజునే అన్ని అంశాలను పరిశీలిస్తామని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో మెరిట్స్ వుంటే ఇచ్చిన డాక్యుమెంట్లను వెనక్కు ఇవ్వాలని సిబిఐని ఆదేశిస్తామని, హైకోర్టు ఇచ్చిన తీర్పుపైనా స్టే ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని ధర్మాసనం వెల్ల డించింది. కేసు తీవ్రత దృష్ట్యా 17వ తేదీ కంటే ముందుగానే విచారించాలని సర్కారు న్యాయవాది సిద్దార్థ లూథ్రా ధర్మాసనాన్ని కోరగా, అలా కుదరదని, 17వ తేదీనే విచారణ చేస్తామని స్పష్టం చేసింది.

**సిబిఐ ఎలా వ్యవహరించనుందనే దానిపై ఉత్కంఠ**

ఇదిలావుండగా ఎంఎల్‌ఎలకు ఎర కేసులో హైకోర్టుతో పాటు సుప్రీం కోర్టులోనూ సర్కారుకు ఊరట లభించక పోవడంతో దీనిపై ప్రభుత్వం ఎలా వ్యవహరించనుంద నే దానిపై ఉత్కంఠ మొదలైంది. ఈ కేసులో సర్కారుకు మిగిలిన ఏకైక అవకాశం ఈ కేసును ఈ నెల 17వ తేదీన విచారించేందుకు సుప్రీం కోర్టు అంగీకరించడం. ఈ కేసులో నిజంగా మెరిట్స్ వుంటే స్టే ఇస్తామని సుప్రీం కోర్టు వెల్లడించడం గమనార్హం. ఒకవేళ 17వ తేదీ నాటి విచారణలో సుప్రీం కోర్టు స్టే ఇచ్చేందుకు నిరాకరించినట్ల యితే ఎంఎల్‌ఎలకు ఎర కేసు విచారణ సిబిఐ చేబట్టేందుకు వున్న అడ్డంకులు తొలగిపోయినట్లే. అయితే అప్పటి వరకు అంటే మరో ఎనిమిది రోజుల పాటు ఈ కేసు విషయంలో సర్కారు ఏం చేయనుందనే దానిపై చర్చ మొదలవగా ఇదే సమయంలో కేసు ఫైళ్లను తమకు వెంటనే అప్పగించాలని సర్కారుపై పదే పదే ఒత్తిళ్లు చేస్తూ లే ఖల మీద లేఖలు రాస్తున్న సిబిఐ ఎలా వ్యవహరించనుందనే దానిపైనా ఉత్కంఠ మొదలయ్యింది.

## వారం - వర్జ్యం

**9-2-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
చవితి తె.05-21; ఉత్తర రా.08-29
వర్జ్యం తె.05-18 ల
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృషభం:** వృత్తి విద్యా రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వాహన యోగం.

**మిథునం:** వృథా ఖర్చులుంటాయి. కుటుంబంలో మనస్పర్థలుంటాయి.

**కర్కాటకం:** ఊహించని వార్తలు వింటారు. ముఖ్యమైన పనులు వాయిదా.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**కన్య:** వివాదాలకు దూరంగా వుండండి. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**తుల:** శుభ వార్తలు వింటారు. సామాన్య ధన లాభాలుంటాయి. గృహ యోగం.

**వృశ్చికం:** వ్యాపారులకు పోటీ ఎదురైనా ఎవరి లాభాలు వారికి ఉంటాయి.

**ధనుస్సు:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు. రుణాలు మంజూరు.

**మకరం:** ఉత్సాహంగా గడుస్తుంది. వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు. గృహ ప్రాప్తి.

**కుంభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వివాదాలకు దూరంగా ఉంటే మంచిది.

**మీనం:** స్త్రీలకు శుభ యోగం. ఆకస్మిక ప్రయాణం చేస్తారు. కుటుంబ ఖర్చులధికం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తెలంగాణలో కరోనా తాజా కేసులు 2

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి8:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 2 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,534 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 3988 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,84,31,873 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.

# రాష్ట్రంలో ఆరుగురు ఐపిఎస్‌లలకు పదోన్నతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి8:** తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు ఐపీఎస్‌లకు పదోన్నతులు లభించాయి. 2009 బ్యాచ్‌కు చెందిన ఈ ఆరుగురికి డీఐజీ(డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్‌లుగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింంది. డీఐజీలుగా పదోన్నతులు పొందిన వారిలోఅంబర్‌కిషోర్ ఝా(కేంద్రంలో డిప్యూటేషన్‌లో),రెమా రాజేశ్వరి(రామగుండ పోలీస్ కమిషనర్), ఎల్‌ఎస్ చౌహాన్(జోగులాంబ జోన్ డిఐజీ),కె.నారాయణనాయక్(నగరట్రాఫిక్ జాయింట్ కమిషనర్), పరిమళ హనానూతన్ జాకబ్(హైదరాబాద్ పోలీస్ జాయింట్ కమిషనర్), ఎస్. రంగారెడ్డి(ఎస్పీ-పిఎసీఎస్ అండ్ ఎస్)లు ఉన్నారు. వాళ్లు పదోన్నతులు పొందినప్పటికీ వారి పోస్టులలోనే కొనసాగుతారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:08/02/23

DAY - SINGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 845372
2nd Prize Rs.7000/- 15639
3rd Prize Rs.3500/-
03244 06771 17719 40775 52667
65760 70059 75333 78492 94187
4th Prize Rs.200/-
1024 2215 2233 4135 4654 4920 5343
5834 6787 6845
5th Prize Rs.100/-
0765 0802 1967 4177 5183 5528 5582
5959 7501 8187
6th Prize Rs.50/-
0125 1466 2730 3801 5455 7704 9102
0230 1536 2755 4014 5456 7749 9133
0231 1881 2801 4047 5854 7974 9167
0233 1883 2849 4088 6270 8082 9446
0296 1893 2867 4257 6777 8170 9494
0463 1913 2994 4383 6818 8186 9535
0496 2060 3006 4392 6899 8352 9562
0542 2114 3030 4490 6924 8411 9600
0554 2209 3169 4768 7109 8762 9939
0635 2334 3302 4809 7193 8794 9999
0968 2341 3418 4904 7233 8803
1156 2406 3446 5070 7514 8836
1257 2527 3547 5091 7567 8838
1266 2590 3672 5357 7578 8866
1331 2630 3690 5427 7694 8922

DAY - KUIL SERIES Dr No:173
1st Prize Rs.100000/- 936564
2nd Prize Rs.7000/- 27156
3rd Prize Rs.3500/-
09627 15916 20249 29604 32852
38871 71424 72880 89652 97453
4th Prize Rs.200/-
0117 1157 2121 2307 3515 5577 6117
8569 9378 9421
5th Prize Rs.100/-
0929 1240 1489 3518 4770 5866 6413
7118 8426 8633
6th Prize Rs.50/-
0054 1722 3063 4624 6104 7881 9143
0070 1983 3175 4673 6156 8070 9146
0095 1992 3369 4775 6180 8171 9358
0258 2060 3500 5036 6194 8233 9432
0303 2139 3623 5069 6308 8339 9524
0364 2177 3646 5178 6374 8348 9532
0498 2270 3962 5688 6500 8391 9577
0680 2295 3978 5732 6530 8474 9629
0718 2605 4113 5768 6927 8488 9745
0743 2661 4230 5794 7053 8502 9887
0808 2868 4293 5852 7353 8750
1000 2887 4376 5855 7384 8827
1446 2912 4393 5940 7462 8997
1501 2955 4412 5959 7515 9026
1513 2992 4577 6081 7880 9092

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:08/02/23

DAY - ROSA SERIES Dr No:173
1st Prize Rs.100000/- 384321
2nd Prize Rs.7000/- 79767
3rd Prize Rs.3500/-
12823 30629 41384 41668 48040
53684 62853 73728 82008 82266
4th Prize Rs.200/-
0146 0719 1603 2084 4029 4232 5162
5181 5911 6422
5th Prize Rs.100/-
0666 0986 2161 2803 5056 5358 6217
7049 7573 9972
6th Prize Rs.50/-
0037 1255 2522 3831 5548 7101 8491
0096 1302 2593 3983 5638 7337 8709
0107 1428 2603 4101 5749 7374 8848
0147 1463 2662 4393 5761 7414 8875
0148 1520 2697 4458 5855 7599 9033
0284 1815 2982 4520 6234 7791 9296
0333 1876 3007 4662 6302 7849 9353
0334 1937 3053 4729 6314 7868 9495
0350 1947 3222 5037 6383 8238 9508
0469 1974 3287 5157 6390 8263 9551
0577 2051 3393 5160 6556 8302
0923 2149 3524 5192 6565 8312
1023 2187 3748 5236 6620 8348
1101 2511 3805 5380 6755 8377
1206 2520 3808 5531 7080 8461

DAY - DEAR SERIES Dr No:173
1st Prize Rs.100000/- 427958
2nd Prize Rs.7000/- 35687
3rd Prize Rs.3500/-
09334 10768 12620 31327 32970
35541 37820 57687 67172 75782
4th Prize Rs.200/-
0073 3970 5851 6975 7033 7530 8204
8273 9558 9814
5th Prize Rs.100/-
0285 1594 3971 4992 5537 5698 7316
8265 8555 9586
6th Prize Rs.50/-
0017 1432 2842 4276 5803 7137 8932
0045 1464 2846 4279 5894 7407 9016
0080 1584 3272 4377 6140 7598 9322
0095 1591 3287 4420 6272 7614 9404
0291 1919 3309 4586 6627 7787 9463
0430 2043 3468 4650 6628 7942 9473
0448 2188 3505 4723 6727 7943 9599
0565 2347 3614 4844 6746 8094 9647
0935 2365 3796 5014 6758 8338 9766
1048 2452 3859 5054 6782 8727 9993
1178 2543 3884 5112 6814 8818
1184 2564 4022 5219 6821 8831
1252 2565 4065 5345 6891 8877
1253 2654 4073 5563 6929 8892
1256 2774 4174 5652 7062 8895

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:08/02/23

DAY - THANGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 774293
2nd Prize Rs.7000/- 21649
3rd Prize Rs.3500/-
15992 16076 19315 29118 33324
67996 83941 85960 92699 96429
4th Prize Rs.200/-
0382 1481 1692 1934 2024 2034 5668
5964 7180 8225
5th Prize Rs.100/-
0904 2337 2912 3178 5400 7453 7772
8386 8418 9871
6th Prize Rs.50/-
0002 1732 3584 5412 7079 8232 9501
0179 1900 3612 5699 7093 8310 9510
0406 2260 3661 5935 7345 8312 9528
0433 2343 3946 6015 7363 8313 9622
0499 2378 3988 6033 7385 8338 9624
0525 2557 4403 6046 7516 8344 9680
0528 2604 4419 6089 7538 8365 9718
0640 2685 4425 6130 7592 8419 9747
0789 2691 4464 6280 7714 8604 9957
1200 2785 4468 6322 7737 8973 9988
1335 2826 4539 6540 7769 9019
1377 2984 4707 6688 7815 9119
1479 2995 4806 6771 7871 9195
1496 3325 4810 6862 8016 9202
1596 3455 4862 7014 8024 9375

DAY - VAIRAM SERIES Dr No:32
1st Prize Rs.50000/- 371685
2nd Prize Rs.7000/- 57880
3rd Prize Rs.3500/-
10396 47432 49084 57635 66946
68950 71767 81041 84210 86676
4th Prize Rs.200/-
0910 1389 1410 1545 3659 4468 5352
6727 9039 9754
5th Prize Rs.100/-
1131 2865 3887 4093 6820 7010 7647
8444 8882 9070
6th Prize Rs.50/-
0239 1563 3867 5155 6614 8106 8848
0294 1756 3984 5241 6700 8281 8921
0320 1778 3990 5336 6720 8355 8926
0383 1783 4034 5376 6830 8399 8967
0490 1934 4098 5568 6914 8433 9147
0659 2251 4281 5727 6991 8446 9310
0945 2294 4307 5887 7077 8490 9353
1125 2314 4426 5947 7147 8713 9437
1169 2348 4493 6104 7311 8734 9818
1184 2518 4506 6130 7506 8750 9865
1335 2844 4777 6307 7553 8778
1398 3191 4887 6309 7731 8785
1400 3386 5053 6406 7835 8805
1402 3579 5107 6496 7848 8809
1494 3633 5149 6499 7861 8841

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:08/02/23

DAY - NALLANERAM SERIES Dr No:173
1st Prize Rs.50000/- 563715
2nd Prize Rs.7000/- 42837
3rd Prize Rs.3500/-
19876 22360 24192 31542 37875
42031 64166 92523 94095 96588
4th Prize Rs.200/-
0689 1054 2512 2813 4730 5027 8072
8084 8473 9113
5th Prize Rs.100/-
0343 0545 0572 1791 2714 2910 3438
4268 6908 8963
6th Prize Rs.50/-
0282 1202 2428 4229 5830 6916 8500
0295 1253 2655 4266 5972 7134 8860
0344 1335 2673 4407 6088 7209 8938
0480 1377 2881 4422 6223 7220 9249
0602 1654 2901 4613 6266 7274 9461
0609 1667 3008 5106 6479 7291 9475
0611 1864 3123 5123 6494 7330 9525
0643 1885 3294 5197 6512 7501 9727
0657 1945 3570 5337 6553 7510 9840
0754 1981 3574 5425 6597 7638 9952
0830 2038 3880 5529 6606 7662
0835 2070 3910 5569 6661 7931
0856 2118 4080 5640 6754 7970
1039 2317 4190 5667 6856 8253
1080 2339 4211 5799 6860 8492

DAY - MANI SERIES Dr No:32
1st Prize Rs.50000/- 295998
2nd Prize Rs.7000/- 43988
3rd Prize Rs.3500/-
02980 03057 04921 14138 16613
24630 27791 36857 74023 82680
4th Prize Rs.200/-
0064 0258 0970 1384 1784 2090 6116
6559 9329 9751
5th Prize Rs.100/-
1108 2403 2950 5482 5533 6551 6786
7591 7676 7870
6th Prize Rs.50/-
0125 1190 3167 4889 6178 7417 9394
0159 1316 3226 4942 6204 7468 9450
0192 1373 3408 5143 6209 7515 9546
0214 1391 3416 5188 6331 7815 9590
0234 1759 3458 5189 6382 7864 9597
0245 1847 3731 5248 6608 8094 9675
0337 1890 3732 5365 6645 8408 9724
0358 2078 3841 5486 6692 8475 9727
0440 2202 4055 5634 6739 8498 9890
0626 2342 4299 5635 7115 8529 9894
0749 2602 4412 5710 7192 8537
0848 2642 4479 5793 7222 8555
0957 3079 4531 5796 7260 8957
1116 3106 4690 5856 7278 8999
1142 3165 4824 5979 7350 9035

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:08/02/23

DAY - KUMARAN SERIES Dr No:173
1st Prize Rs.50000/- 824457
2nd Prize Rs.7000/- 57509
3rd Prize Rs.3500/-
03601 05130 26455 35361 44262
71998 82148 89293 89685 96255
4th Prize Rs.200/-
1064 1530 2436 2875 3833 4314 4895
7517 8228 8689
5th Prize Rs.100/-
2418 4027 4188 4195 5946 6212 7470
8852 8893 9682
6th Prize Rs.50/-
0006 1172 2601 4375 6027 7711 9156
0104 1207 2831 4378 6065 7769 9355
0140 1218 2892 4574 6154 7784 9481
0279 1306 3366 4590 6323 7799 9618
0283 1456 3484 4606 6668 7804 9624
0340 1535 3566 4663 6807 7854 9748
0399 1570 3627 4856 6915 7894 9842
0499 1700 3889 5025 7033 8111 9858
0531 1948 4053 5052 7081 8145 9875
0589 2124 4063 5277 7095 8260 9936
0799 2216 4078 5640 7122 8356
0907 2411 4086 5651 7227 8424
0920 2416 4100 5677 7240 8520
1018 2465 4233 5783 7319 8901
1110 2576 4364 5907 7468 8922

DAY - VISHNU SERIES Dr No:173
1st Prize Rs.50000/- 135281
2nd Prize Rs.7000/- 68621
3rd Prize Rs.3500/-
05753 12300 13849 21149 60442
60635 78435 85800 87373 93256
4th Prize Rs.200/-
1119 1915 2403 3522 4037 4949 5547
6994 9115 9137
5th Prize Rs.100/-
2486 2673 2723 2775 2980 4500 5577
7298 7441 7784
6th Prize Rs.50/-
0000 1180 2785 4473 6021 7516 9340
0270 1298 2866 4601 6087 7556 9405
0420 1449 2943 4686 6249 7687 9409
0435 1889 3021 4876 6364 7709 9433
0494 1989 3079 4927 6429 7817 9494
0817 2057 3269 5232 6440 7956 9670
0873 2200 3422 5273 6512 8087 9743
0888 2214 3675 5509 6604 8326 9955
0940 2239 3898 5623 6729 8481 9978
0964 2444 3975 5682 6833 8814 9983
1036 2455 4172 5744 6954 8959
1043 2521 4193 5774 7235 9177
1075 2583 4244 5907 7292 9201
1127 2681 4282 5913 7430 9251
1135 2687 4417 6009 7447 9325

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:08/02/23

SWARNALAXMI SERIES Dr No:173
1st Prize Rs.50000/- 173325
2nd Prize Rs.7000/- 95275
3rd Prize Rs.3500/-
16449 27862 38384 49611 51155
62502 73211 73749 84518 95640
4th Prize Rs.200/-
0298 0487 1602 2372 3472 6218 7579
8084 9049 9253
5th Prize Rs.100/-
0531 4067 4908 5587 6537 6898 7246
8083 8744 9053
6th Prize Rs.50/-
0053 1196 2819 4475 5592 7193 8931
0067 1225 2864 4537 5609 7244 9087
0080 1247 2926 4580 5681 7266 9285
0173 1256 3137 4675 5746 7339 9484
0279 1391 3240 4740 6369 7534 9535
0411 1456 3249 4783 6430 7752 9570
0496 1542 3307 4795 6469 7872 9575
0577 1559 3390 4796 6503 7943 9635
0753 1570 3482 4821 6516 7987 9673
0878 1599 3594 4876 6527 8171 9990
0951 2205 3595 4961 6698 8450
0966 2486 3774 5122 6766 8459
1054 2648 3997 5142 6798 8728
1099 2707 4131 5327 7043 8729
1160 2752 4208 5583 7179 8834

DAY - LION SERIES Dr No:32
1st Prize Rs.50000/- 761137
2nd Prize Rs.7000/- 48797
3rd Prize Rs.3500/-
15699 26431 26811 37766 48169
59502 61635 72649 83219 94156
4th Prize Rs.200/-
3768 4042 4080 4388 4474 5087 5936
6420 6806 9767
5th Prize Rs.100/-
1214 2162 3589 5620 6643 7648 7770
8592 8984 9414
6th Prize Rs.50/-
0002 1429 2838 4408 5758 6726 8773
0030 1548 3117 4640 5820 6736 8827
0045 1609 3130 4832 5841 6738 9029
0075 1663 3310 4880 6077 6891 9134
0122 1667 3440 4888 6108 7162 9313
0159 1763 3503 5107 6159 7412 9388
0490 2036 3802 5157 6308 7718 9754
0587 2102 3811 5313 6344 7768 9779
0626 2115 3829 5387 6349 7780 9811
0765 2223 3848 5503 6402 8070 9906
0832 2348 3889 5587 6469 8110
0942 2398 3912 5591 6474 8255
1008 2543 4055 5639 6547 8447
1171 2553 4068 5705 6662 8555
1406 2561 4361 5755 6675 8569



బుధవారం లీ ఫార్మా పరిశ్రమలో అగ్ని ప్రమాదంలో చెలరేగిన మంటలు

## లీ ఫార్మా పరిశ్రమలో భారీ పేలుడు

### కార్మికుడికి తీవ్ర గాయాలు, ఆస్పత్రికి తరలింపు

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** సంగారెడ్డిజిల్లా జిన్నారం మండలం కాజిపల్లి పారిశ్రామికవాడలోని లీ ఫార్మా పరిశ్రమలో బుధవారం ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. దీంతో పెద్దఎత్తున మంటలు చెలరేగడంతో పాటు దట్టమైన పొగలు వ్యాపించాయి. ఫార్మా కంపెనీలో పెద్ద ఎత్తు కెమికల్స్ నిలువ ఉండడంతో మంటల ధాటికి కెమికల్స్ డ్రమ్స్ పేలిపోతున్నాయి. ఆకస్మాత్తు పరిణామంతో పరిశ్రమలో పనిచేసే కార్మికులు భయంతో బయటకు పరుగులు తీశారు. షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న పాలెన్‌రెడ్డి తీవ్రంగా గాయపడగా కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనపై పరిశ్రమ యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించారు. నాలుగు ఫైరింజన్లు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా ప్రమాదంలో ఆస్తినష్టం భారీగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. జిన్నారం మండలంలోని పారిశ్రామిక ప్రాంతాలలో వరుస అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటూ ఉండడంతో అటు సామాన్య ప్రజలు ఇటు పారిశ్రామికవాడకు చెందిన ప్రజలు భయం గుప్పిట్లో జీనవం సాగిస్తున్నారు.

### బదలీలు, పదోన్నతులు ముగిశాక

# ఉపాధ్యాయ నియామక నోటిఫికేషన్

## ఇంటర్ బోర్డు కార్యదర్శిగా కొనసాగనున్న నవీన్ మిట్టల్: విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి8, ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ముగియగానే ఉపాధ్యాయులు నియామక నోటిఫికేషన్ ను జారీ చేయనున్నట్లు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కొత్త వారిని నియమించే వరకు ఇంటర్ బోర్డు కార్యదర్శిగా నవీన్ మిత్తల్ కొనసాగుతారని తెలిపారు. బుధవారం శాసనమండలి సమావేశాల సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉపాధ్యాయులకు సంబంధించిన బదలీలు, పదోన్నతుల ప్రక్రియ కొనసాగుతోంది. రెండు సంవత్సరాల సర్వీస్ పూర్తయిన ఉపాధ్యాయులకు బదలీలను చేపట్టడంతోపాటు.. పదోన్నతులను కూడా చేపట్టడానికి పాతవాల విద్య శాఖ ఇప్పటికే షెడ్యూల్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే 317 జీవో ద్వారా బదలీ కాబడిన ఉపాధ్యాయులకు కూడా బదలీ కంటే ముందు ఉన్న పాత స్టేషన్(స్కూల్) దగ్గర కొనసాగిన సర్వీస్‌ను పరిగణనలోకి తీసుకొని బదలీలకు అవకాశమివ్వాలని ఉపాధ్యాయులు హైకోర్టును ఆశ్రయించగా.. కోర్టు వారికి అనుకూలంగా తీర్పునిచ్చింది. దీంతో ఈ నెల 12 నుంచి 14 వరకు వారి నుంచి కూడా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఆ తరువాత బదలీలు, పదోన్నతుల ప్రక్రియను కొనసాగిస్తారు. ఇలా బదలీలు, పదోన్నతుల ప్రక్రియ మార్చి 14 వరకు కొనసాగనుంది. మార్చి 14 తరువాత రాష్ట్రంలో ఉపాధ్యాయుల ఖాళీల వివరాలు స్పష్టంగా తెలిసే అవకాశం ఉంటుంది. సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు ఎన్ని ఉంటాయి.. నేరుగా భర్తీ చేయగలిగే స్కూల్ అసిస్టెంట్(ఎస్‌ఏ) పోస్టులు ఎన్ని ఉంటాయనేది స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఉపాధ్యాయ పోస్టుల ఖాళీల వివరాలను డీఈవోల నుంచి తెప్పించుకొని బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ముగిసిన తరువాత ప్రభుత్వం అనుమతి తీసుకొని ఆయా ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కోసం నియామక నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నట్లు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్ విద్య కమిషనర్, ఇంటర్ బోర్డు కార్యదర్శిగా ఇన్‌ఛార్జ్ బాధ్యతలతోపాటు.. కళాశాల విద్య కమిషనర్, సాంకేతిక విద్య కమిషనర్‌గా కొనసాగుతున్న నవీన్ మిత్తల్‌ను రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా బదలీ చేస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈపోస్టుల్లో ఎవరిని నియమిస్తారని విలేకరులు మంత్రిని ప్రశ్నించగా.. కొత్త వారిని నియమించే వరకు నవీన్ మిత్తల్ కొనసాగుతారని మంత్రి తెలిపారు.

**12వేల నుంచి 15 వేల పోస్టులకు నోటిఫికేషన్!**

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్నఉపాధ్యాయుల బదలీల కంటేముందు వరకు రాష్ట్రంలో సుమారు 15వేల ఎస్‌జీటీపోస్టులతోపాటు 2వేల స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాల నేతలు చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల బద లీలు, పదోన్నతుల మూలంగా మరికొన్ని ఎస్‌జీటీ పోస్టులతోపాటు తక్కువ స్థాయిలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కూడా ఖాళీలు ఏర్పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 12వేల నుంచి 15 వేల వరకు ఉపాధ్యాయ పోస్టులకు ఏప్రిల్ లేదా మే నెలలో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

### అసెంబ్లీ మీడియా పాయింట్ ..

## రేవంత్‌రెడ్డిపై పిడీ యాక్ట్ పెట్టాలి

### టిఆర్ఎస్ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వాఖ్యలపై టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పెద్దిసుదర్శన్‌రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి మండపడ్డారు. ప్రతిభన్‌ను పేల్చాలన్న రేవంత్‌రెడ్డి వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఇద్దరూ వేర్వేరుగా మాట్లాడారు. ముందుగా పెద్దిసుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి పీడీయాక్ట్ పెట్టి జైల్లో పెట్టాలన్నారు. మహాత్మాగాంధీ మూలసిద్దాంతాలను కాంగ్రెస్ పార్టీ మార్చుకుందా అని ప్రశ్నించారు. ఛత్తీస్‌ఘడ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. అక్కడ ప్రభుత్వ ఆఫీసులు పేల్చేయాలని డిమాండ్ చేస్తారా అని నిలదీశారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూరేవంత్‌రెడ్డి క్రిమినల్ మాదిరిగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ జోడోయాత్ర చేస్తే,రేవంత్ తోడో యాత్ర అంటున్నారని విమర్శించారు. ఉనికికి కాపాడుకోవడానికే పిసిసి అధ్యక్షడు సంఘ విద్రోహ శక్తుల్లా మాట్లాడుతున్నారన్నారు. మావోయిస్టులను రేవంత్‌రెడ్డి సమర్థిస్తున్నారా? మావోయిస్టులపై కాంగ్రెస్ వైఖరి ఏంటీ ?విధ్వంసమే విధానం అని చెబుతారా అని ప్రశ్నించారు. పేల్చే యడం, కూల్చేయడంఅసాంఘీక శక్తులుమాట్లాడేమాటలని వారు పేర్కొన్నారు.

## మాగొంతు నొక్కేస్తున్నారు ..

### అసెంబ్లీని వారి ఎల్పీఆఫీసుగా మార్చారు

### హరీష్‌రావు ప్రసంగమంతా అబద్దాలతో నిండిపోయింది

### బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** గవర్నర్ ప్రసంగం మీద కెటిఆర్, బడ్జెట్‌మీద హరీష్‌రావు మూడు మూడు గంటల మాట్లాడారని అసెంబ్లీని వారి ఎల్పీ ఆఫీసుల్లా మార్చి తమ గొంతు నొక్కేస్తున్నారని బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ హరీష్‌రావు ప్రసంగం అంతా అబద్దాలతో నిండిపోయిందన్నారు. మాఇంటి పేరు కస్తూరి ..మాఇల్లంతా గబ్బిలాల వాసన అన్నట్లు వీళ్ల తీరు ఉందన్నారు. బడ్జెట్‌పై మొత్తం అబద్దాలే మాట్లడుతున్నారని అసెంబ్లీలో తాను మాట్లాడినదానికి కట్టుబడి ఉన్నానన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలో అత్యంత వేగంగా అప్పులు చేస్తున్న రాష్ట్రం అని మండిపడ్డారు. మూడు లక్షలకోట్లు భూటకం కాకపోతే ఎందుకు ఒకటోతారీఖు జీతాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పోయిన ఏడాది ఆగస్టు నెలలో పెన్షన్ ఎగబెట్టిన మాట వాస్తవం కాదా ? ఇటీవల రెండు నెలల కోసారి పెన్షన్ ఇస్తున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మహిళలకు 4200 కోట్లు వడ్డీ లేని రుణాలు బాకీ ఉంది ఇస్తారా? లేదా ? స్పష్టత ఇవ్వాలన్నారు. మాటల గారడితో అసెంబ్లీని సొంత పార్టీ కార్యాలయంలా మార్చి ప్రతిపక్ష నేతల గొంతు నొక్కుతున్నారన్నారు. తాను ఊరికి పోతే ఎడ్ల బండి అడ్డంపెట్టి పోలీసుల అండదండలతో అవమానించి తిరిగి తమ నేతలు, కార్యకర్తల మీదే కేసులుపెడుతున్నారన్నారు. ఈనిర్బాంధాలన్నీ తమప్రజలు మౌనంగా భరిస్తు న్నారని మరింత పట్టుదలతో ప్రభుత్వంపై కొట్లాడుతాం తప్ప వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

## కొండగట్టు ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి8:** కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్దికి ముఖ్యమంత్రి ప్రత్యేక అభివృద్ధి నిధి కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.100కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయాన్ని రూ.100 కోట్లు కేటాయించి అభివృద్ధి చేస్తానని ముఖ్య మంత్రి కె.చంద్రశేఖరరావు ఇటీవలజిల్లాపర్యటనకు వచ్చిన సందర్భంగా హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఆలయానికి సంబంధించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.100కోట్లు మంజూరు చేశారు. నిధులు కేటాయిం చినందు కు ముఖ్యమంత్రికి చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# దేశంలోనే గొప్ప పథకం 'కంటి వెలుగు'

### అసెంబ్లీలో కంటి పరీక్షల శిబిరాన్ని ప్రారంభించిన స్పీకర్,చైర్మన్

### కంటి వెలుగు కార్యక్రమం అద్భుతంగా ఉంది: ఎంఐఎం ఎమ్మెల్యేలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి8:** కంటి వెలుగు దేశంలోనే గొప్ప పథకమని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇతర రాష్ట్రాల వాళ్లు దీన్ని ఆదర్శంగా తీసుకుంటున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమం పేదలకు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. మెరుగైన, ఆధునిక వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్ల లేక కళ్లు పోగొట్టుకున్న పేదలు లక్షల్లో ఉన్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులందరరూ కంటి వెలుగు కార్యక్రమ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.. అసెంబ్లీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో కలిసి అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఇతర రాష్ట్రాల వాళ్లు ఆదర్శంగా తీసుకుంటున్నారని తెలిపారు. చైర్మన్ సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు.అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు టెస్టింగ్ సెంటర్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు,సిబ్బంది వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక,వైద్య శాఖల మంత్రి హరీశ్‌రావు,అసెంబ్లీ వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర వి.నరసింహాచార్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ప్రభుత్వ విప్‌లు గువ్వల బాలరాజు, గొంగడి సునీత మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పెద్దిసుదర్శన్‌రెడ్డి, చంటి క్రాంతి, సండ్ర వెంకట వీరయ్య, పలువురు ఎమ్మెల్సీలు అసెంబ్లీ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ శ్రీనివాస్‌రెడ్డి, చైర్మన్ సుఖేందర్‌రెడ్డి, మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు,పలువురు ఎమ్మెల్యేలు పరీక్షలు చేయించుకున్నారు.

**ఎంఐఎం సభ్యులకు కంటి పరీక్షలు చేయించిన మంత్రి హరీశ్‌రావు**

ఎంఐఎం ఎమ్మెల్యేలు అక్బరుద్దీన్,పాషా ఖాద్రి,ముంతాజ్ ఖాన్‌లను అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు స్టాల్‌ల వద్దకు స్వయంగా దగ్గర ఉండి తీసుకువచ్చి ఎమ్మెల్యేలకు ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పరీక్షలు చేయించారు. కంటి వెలుగు కార్యక్రమం అద్భుతంగా ఉందని ఎంఐఎం ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా పేద ప్రజలకు ఎంతో లబ్ది కలిగించే అవకాశం ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఆవరణలో కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాటు చేసినం దుకు సిఎం కెసిఆర్‌ను,మంత్రి హరీశ్‌రావును,రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు అభినందించారు.

## కృషి బ్యాంకు డిపాజిటర్లకు మరోసారి చెల్లింపులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** రెండు వేల దశకంలో బోర్డు తిప్పేసి వేలాది మంది డిపా జిటర్లను నిండా ముంచిన కృషి బ్యాంకు వ్యవహారం గురించి అందరికి తెలిసిందే. నాడు విదేశాలకు ఉడాయించిన బ్యాంకు ఛైర్మన్ వెంకటేశ్వరరావును సిఐడి అధికారులు అరెస్టు చేయడంతో పాటు జైలుకు తరలించారు. ఈ కేసులో వెంకటేశ్వరరావు ఆస్తులతో పాటు బ్యాంకు ఆస్తులను అప్పట్లో కోర్టు అనుమతితో సర్కారు వేలం వేసింది. ఈ వేలంలో వచ్చిన డబ్బులను బ్యాంకులో డిపాజిటర్లుగా వున్న బాధితులకు అందజేయాలని నిర్ణయించింది. ఇందులోభాగంగా 2001లో కోర్టు అనుమతితో సిఐడి అధికారులు చెల్లింపులు జరిగేలా చూశారు. అప్పట్లో 700 మంది డిపాజిట ర్లకు చెల్లింపులు జరగగా మరో వంద మంది వరకు తమకు రావాల్సి న డబ్బులను తీసుకోలేదు. వీ రికి మరోదఫా చెల్లింపులు జరిపేందుకు సిఐడి తాజాగా ఏర్పాట్లు చేసింది. అప్పట్లో తమకు రావా ల్సి న డబ్బులను తీసుకోని బాధితులు తగిన ఆధారాలతో సర్కారు ఏర్పాటు చేసిన లిక్విడేటర్‌ను సం ప్రదించాలని సిఐడి చీఫ్ మహేష్ భగవత్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంలో ఇతర వివ రాల కోసం కృషి కోఆపరేటివ్ అర్బన్‌బ్యాంకులిమిటెట్ లిక్విటేడర్ ఫోన్‌నంబర్ 9100115627ను సంప్రదించాలని ఆయన తెలిపారు. నాంపల్లిలోని గృహకల్పలోగల కార్యాలయాన్ని సంప్రదించాలని సిఐడిచీఫ్ తెలిపారు. ఇతర వివరాలకు సిఐడి ఆర్థికనేరాల డిఎస్‌పి9440700870ను సంప్రదించ వచ్చన్నారు.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన పేకాటరాయుళ్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** పాతబస్తీలో పేకాట డెన్‌పై దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఛత్రినాక పోలీసులు సంయుక్తంగా దాడి చేసి 11 మంది జూ దగాళ్లను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి లక్షా 69 వేల 80 రూపాయలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి బుధవారం మీడియాకు వెల్లడించారు. ఛత్రినాక పరిధిలో



కొనసాగుతున్న ఈ డెన్‌కు సంబంధించిన సమాచారం అందిన తరువాత మంగళవారం రాత్రి పోలీసు లు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాట రాయుళ్లు మూడు ముక్కలాట ఆడుతూ దొరికిపోయారు. వీరి వద్ద లక్షా 69 వేల 80 రూపాయల నగదుతో పా టు పది సెల్‌ఫోన్లు జప్తు చేశారు. పట్టుబడ్డ జూదగాళ్లు పాతబస్తీకి చెందిన వారు కావడం గమనార్హం. ఈ దాడులు దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలో జరి గాయి. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం ఛత్రినాక పోలీ సులకు అప్పగించారు.

## యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

### తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 11 యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ ప్రభుత్వాన్ని కోరింది. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 నుంచి జేఎల్, డీఎల్, పాలిటెక్నిక్ కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను రెగ్యులరైజ్ చేస్తారని ప్రకటించిన ప్రభుత్వానికి జేఏసీ కన్వీనర్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని కూడా రెగ్యులరైజ్ చేయాలని గత 25 సంవత్సరాల నుంచి యూనివర్సిటీల్లో బోధనలోగాని, పరిశోధనలోగాని అనేక విధాలుగా యూనివర్సిటీ అభివృద్ధికి తోడ్పాటును అందించడం జరిగిందన్నారు. వేలాది మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 11 యూనివర్సిటీలోలన కలిపి సుమారు 2వేల పైచిలుకు ఖాళీ పోస్టులు ఉన్నాయని.. కానీ కాంట్రాక్ట్ అధ్యాపకులు కేవలం 1335 మంది మాత్రమే పనిచేస్తున్నారని శ్రీధర్ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో 1335 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని జేఏసీగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## ఇంటర్ వార్షిక పరీక్షలపై టీ-శాట్ ద్వారా అవగాహన పాఠ్యాంశాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలతోపాటు.. మార్చి 15 నుంచి ప్రారంభం కానున్న వార్షిక పరీక్షలపై ఇంటర్ విద్యార్థులకు అవగాహన పాఠ్యాంశాలను టీ-శాట్, నిపుణ ద్వారా ప్రసారం చేయనున్నట్టు ఇంటర్ బోర్డుకార్యదర్శి నవీన్ మిత్తల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠ్యాంశాలు నేటి(గురువారం) నుంచి ప్రారంభించి మార్చి 10 వరకు కొనసాగించనున్నారు. 2023 వార్షిక పరీక్షలను ఎలా ఎదుర్కోవాలో, పరీక్ష సమయంలో విద్యార్థులు తీసుకోవల్సిన జాగ్రత్తలపై సబ్జెక్టుల వారీగా లెక్చరర్స్ లైవ్ ద్వారా అవగాహన కల్పిస్తారని టీ-శాట్ సీఈవో శైలేష్‌రెడ్డి తెలిపారు. ఇంటర్ బోర్డు నిర్ణయానికి అనుగుణంగా టీ-శాట్, నిపుణ ఛానల్స్‌లో ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ప్రత్యేక లైవ్ ప్రసారాలు ఉంటాయని వారు తెలిపారు. మరుసటి రోజు విద్య ఛానల్‌లో రాత్రి 9 గంటల నుంచి 10 గంల వరకు పునఃప్రసారం చేస్తున్నట్టు చెప్పారు.

## శ్రీవారి సేవలో తెలంగాణ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి



**తిరుమల, ఫిబ్రవరి 8ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అమలులో అగ్రగామిగా ఉందని, ఈ పథకాలను దేశంలోని ప్రజలకు అందించాలనే ఆశయంతో ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్‌ను స్థాపించారని తెలంగాణా ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో దేశంలో బిఆర్ఎస్ గాలి వీస్తుందన్నారు. తెలంగాణారాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని వెంకన్నను ప్రార్థించానని తెలిపారు. కుటుంబసభ్యులతో కలిసి ఆయన వెంకన్నను దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## నీలకంఠేశ్వరస్వామి ఆలయ కుంభాభిషేకం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాల్లో చేప ట్టిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తి కాగా ఆ ఆలయాల్లో కుంభాభిషేకం చేపట్టారు. బుధవారం బాలాలయస్థాపన, కలశస్థాపన, హోమాలు నిర్వహించారు.

శ్రీకాళహస్తీశ్వరాల యంలో ఈ నెల 13నుంచి మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలు



నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో కుంభాభిషేకం పూజలకు శ్రీకారం

ప్రారంభం కానున్న దృష్ట్యా ఓ వైపు అధికారులు, మరో వైపుధర్మకర్తల మండలి పరు గులు తీస్తుంది. చక చకా పనులు నిర్వహిస్తు న్నారు. ఆహ్వాన పత్రికలను అందిస్తూ మరో వైపు ధార్మిక కార్యక్రమాల వైపు దృష్టిసారించారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయానికి దక్షిణాన వెలసిన పురాతన నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ఆగస్తీశ్వరస్వామి ఆలయం, భక్తకన్నప్ప కొండపై చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి కావటంతో ఇక్కడ కుంభాభిషేకానికి సిద్ధం చేసారు ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్ పర్యవేక్షణలో గురుకుల్ నిరంజన్,పౌరోహితులు అర్ధగిరి స్వామిలు వేద మంత్రాలను పఠిస్తుండగా శాస్త్రోక్తంగా పూజలు ప్రారంభించారు. శుక్రవారం కుంభాభిషేకం నిర్వహించ బడుతుందని ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్ వివరించారు. కాగా ఈ కార్యక్రమాల్లో ఆలయ ఉపప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పాల్గొన్నారు.ఆలయ ధర్మకర్తల మండలి మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# ఇప్పటి వరకు 2,41,142 ఉద్యోగాలకు నోటిఫై చేశాం

### వ్యవసాయాన్ని పండగలాగా చేశాం

### వార్షిక బడ్జెట్ రూ. 62వేల కోట్ల నుంచి రూ.2,90,396 కోట్లకు పెరిగింది

### శాసనమండలిలో బడ్జెట్‌పై ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, ఫిబ్రవరి8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు 2,41,142 ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫై చేశామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శాసనమండలిలో చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు.. కొన్ని కోచింగ్ సెంటర్లు కలిసి ఉద్యోగాల కల్పనపై అనవసరంగా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. శాసనమండలిలో బుధవారం మధ్యాహ్నం 2023-24 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్‌పై చర్చ జరిగింది. ఉదయం ప్రశ్నోత్తరాలు ముగిసిన తరువాత మధ్యాహ్నం 12.55 గంటలకు బడ్జెట్‌పై చర్చను ప్రారంభిస్తున్నట్ట మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. చర్చలో ముందుగా ఎంఐఎం పక్ష నాయకులు సయ్యద్ అమీనుల్ హసన్ జాఫ్రీ మాట్లాడుతూ 80వేల ఉద్యోగాల ప్రకటనను జారీ చేశారని.. అందుకు ధన్యవాదాలు తెలిపారు. అయితే 2018లో రాష్ట్రంలో ఉద్యోగం లేని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని ఇస్తామని ప్రకటించారని.. బడ్జెట్‌లో అందుకోసం నిధులను కేటాయించలేదన్నారు. అంటే నిరుద్యోగ భృతి కేవలం ఎన్నికల వాగ్దానంగానే మిగిలిపోతుందా? అని ప్రశ్నించారు. దళితబంధును మిగిలిన వారికి ఎప్పటిలోగా ప్రవేశ పెడతారో చెప్పాలన్నారు. తరువాత బీఆర్ఎస్ ఎమ్మెల్సీ భాను ప్రసాద్ మాట్లాడారు. బడ్జెట్ అన్ని వర్గాలకు అనుకూలంగా ఉందన్నారు. కాంగ్రెస్ సభ్యులు జీవన్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయానికి నిధుల కేటాయింపును పూర్తిగా ఖర్చు చేయాలన్నారు. రైతుబంధు, రైతు బీమా వంటి కొత్త పథకాలను అమలు చేస్తూనే పాత పథకాలను కూడా కొనసాగించిఉంటే బాగుండేదని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని 125 అడుగుల్లో ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. అలాగే ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన వారిని స్మరించుకుంటూ రూ. 178 కోట్లతో అమరవీరుల స్మృతివనం నిర్మాణం చేపడుతున్నందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టును రాష్ట్రంలో నిర్మింప చేసుకున్నామన్నారు. రాష్ట్రం ఏర్పడిన 2014లో రూ. 62వేల కోట్లతో బడ్జెట్‌ను పెట్టుకోగా.. ప్రస్తుతం రూ. 2,90,396 కోట్లను వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టే స్థాయికి ఎదిగామన్నారు. ఉద్యోగాల కల్పనపై ప్రతిపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు 2,41,142 ప్రభుత్వ ఉద్యోగాలను నోటిఫై చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కల్పనకు వయోపరిమితిని పెంచామన్నారు. 95 శాతం ఉద్యోగాలను స్థానికులకే దక్కేలాగా మార్గదర్శకాలను రూపొందించుకున్నామని తెలిపారు. కేంద్రంలో 10 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఉలుకు లేదు.. పలుకు లేదన్నారు. కేంద్రం ఉద్యోగాల భర్తీ చేపడితే రాష్ట్రం నుంచి కనీసం 2 లక్షల మంది ఉద్యోగాలు సంపాదించుకుంటారని కవిత చెప్పారు. కాంగ్రెస్ సభ్యులు జీవన్‌రెడ్డి జిల్లా పరిషత్‌లో చర్చించాల్సి న అంశాలను రాష్ట్ర శాసనమండలిలో చర్చిస్తున్నారని.. ఇంతటి దౌర్భగ్యమైన పరిస్థితుల్లో వారు ఉన్నారని అన్నారు. దీంతో జీవన్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. అందుకు మండలి ఛైర్మన్ కలగజేసుకుని అన్‌పార్లమెంటరీ పదాలు ఉంటే వాటిని లేకుండా చూస్తామని చెప్పడంతో గొడవ కాస్త సద్దుమణిగింది. తరువాత కవిత బడ్జెట్‌పై మాట్లాడటం కొనసాగించారు. తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖలో 91,313 మంజూరు పోస్టులు ఉన్నా యని.. వాటిలో ప్రస్తుతం 64,907 మంది పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు 2015, 2018, 2021, 2022లో పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లను జారీ చేసినట్టు తెలిపారు. ఇప్పటి వరకు 30,721 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయగా.. వాటిలో 28,369 పోస్టుల భర్తీ ప్రక్రియ ముగిసిందన్నారు. 2022లో 17516 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను జారీ చేశామన్నారు. పోలీస్ ఉద్యోగాల భర్తీలో వయోపరిమితి సడలింపు తోపాటు.. ఈవెంట్లలోనూ సడలింపులు చేపట్టినట్లు కవిత తెలిపారు. పరిశ్రమల స్థాపనద్వారా ఉద్యోగాల కల్పన చేసినట్టు చెప్పారు. 19,469 పరిశ్రమల స్థాప నతో 17 లక్షలకుపైగా ఉద్యోగాల కల్పన చేసినట్టు తెలి పారు. రాష్ట్రం ఏర్పడిన 2014 నుంచి 2023 జనవరి వరకు రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో సుమారు 30 లక్షల వరకు ఉద్యోగాల కల్పన చేసినట్టు కవిత శాసనమండలిలో తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ కేంద్రం రాష్ట్రానికి ఆటంకాలు కలగకుండా చూడాలన్నారు. 317 జీవో ద్వారా బదలీలు కాబడిన ఉపాధ్యాయుల స్థానికత కాపాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో కనీస వేతనం రూ.25 వేలు చేయాలన్నారు. 11వేల మంది కాంట్రాక్ట్ ఉద్యో గులను రెగ్యులరైజ్ చేస్తున్న నేపథ్యంలో యూనివర్సి టీల్లోని కాంట్రాక్ట్ లెక్చరర్లను కూడా రెగ్యులరైజ్ చేయా లని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీల్లో అధ్యాపకుల పోస్టుల భర్తీ కోసం ఏర్పాటు చేసిన యూనివర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు గవర్నర్ ఆమోదం తెలిపి.త్వరగా నియామకాలు జరిగేలా చూడాలన్నారు. రాష్ట్రంలో 33 జిల్లాల ఏర్పాటు అనంతరం అవసరమైన డీఈవో, డీఐఈవో పోస్టులను మంజూరు చేయాలని ప్రభు త్వాన్ని కోరారు. బడ్జెట్‌పై చర్చలో ఎమ్మెల్సీలు ఫారూఖ్‌హుస్సేన్, కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి, ఎంఎస్ ప్రభాకరరావు, కోటిరెడ్డి, బండ ప్రకాష్, రఘోత్తమ్‌రెడ్డి పాల్గొన్నారు.

శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సమావేశాల కొనసాగుతుండగా భోజనానికి వెళ్లగా ఆసమయంలో ప్రొటెం ఛైర్మన్‌గా సీనియర్ సభ్యుల డీ రాజేశ్వర్‌రావు వ్యవహారించారు.

తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
ఖమ్మం జిల్లా, కార్యనిర్వాహక ఇంజనీరు, ఇరిగేషన్ డివిజన్ నెం. 2 ఖమ్మం, పరిధిలో O&M పనులు చేయుటకు టెండర్ నోటీసు నం. 19/2022-23, తేది: 07.02.2023, అంచనా విలువ మొత్తం రూ.11.22 లక్షలకు టెండర్లు ఆహ్వానించడమైనది. టెండర్లు తేది: 08.02.2023, ఉ.10.30 నుండి తేది: 13.02.2023 ఉ.10.30గం. వరకు లభించును. గమనిక: మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.tender.telangana.gov.in లో చూడగలరు.
సం/-. టి.ఆనసీయ, బి.ఇ, కార్యనిర్వాహక ఇంజనీరు, ఇరిగేషన్ డివిజన్ నెం.2, ఖమ్మం.
DIPR.No.12305-PP/CL/Advt/1/2022-23 తేదీ: 08.02.2023

తెలంగాణ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగము
జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ వారి కార్యాలయము, PIU డివిజన్, నాగర్‌కర్నూల్
సంక్షిప్త టెండరు ప్రకటనలు : DB/TO/04/2022-23 తేది: 30.01.2023
పనిపేరు: నాగర్‌కర్నూల్ జిల్లాలో దిగువ సంతకదారుచే (07) నం. పనులు నిర్వహణ. మొత్తం ECV : రూ.40.00 లక్షలు. దరఖాస్తు స్వీకరణకు చివరి తేది: 13.02.2023 సా.5.00గం. వరకు. టెండరు షెడ్యూళ్ళ జారీ : 13.02.2023 సా.5.00గం. వరకు. టెండర్లు స్వీకరించుటకు: 16.02.2023 మ.3.00గం.వరకు. టెండర్ల తెరచుట : 16.02.2023 మ.3.30గం.వరకు. తదుపరి వివరాలను ఈ కార్యాలయం నుండి పొందవచ్చును.
సం/-. జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరు, PIU డివిజన్, నాగర్‌కర్నూల్.
DIPR.No.3452-DP/CL/Advt/1/2022-23 తేది: 08.02.2023

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ
(తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ)
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన -25/2022-23
CGM(ఆపరేషన్)/రూరల్ జోన్ యొక్క 17/2022-23 (SC లకు రిజర్వు చేయబడినది) నిర్దేశిత్వ మొదటి పొడిగింపునకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటిఫికేషను ఈ క్రింది విధంగా గలదు. (1) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభం: 10.02.2023న 14.00గం.ల నుండి. (2) ఆన్‌లైన్‌లో బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ముగింపు తేదీ మరియు సమయము: 20.02.2023న 14.00గం.లు. (3) బిడ్ సమర్పణ చివరి తేదీ మరియు సమయం: 20.02.2023న 14.30గం.లు. (4) డిడి/BG లతో పాటుగా హార్డ్ కాపీలకు చివరి తేదీ మరియు సమయం మరియు సాంకేతిక బిడ్ తెరచు తేదీ మరియు సమయం: 21.02.2023న 14.00గం.లు. 21.02.2023న 15.00గం.లు. (5) ఆర్థిక బిడ్ తెరచు తేదీ మరియు సమయం: 01.03.2023న 15.00 గం.లు. ఇ-టెండరు ప్రకటన మరియు నిర్దేశాలకు దయచేసి www.tender.telangana.gov.inను మరియు ఓపెన్ టెండరు నోటిఫికేషన్‌కు www.tssouthernpower.com ను చూడగలరు మరియు CGM/OP/ రూరల్‌జోన్/గగన్ విహార్,నాంపల్లి, హైదరాబాద్ వారిని సంప్రదించగలరు.ఫోన్ నం.040-23431473.
సం/-. చీఫ్ జనరల్ మేనేజరు,ఆపరేషన్, రూరల్‌జోన్,TSSPDCL, గగన్ విహార్, నాంపల్లి, హైదరాబాద్.
DIPR.No.12316-PP/CL/Advt/1/2022-23 తేదీ: 08.02.2023

వార్త

అతిగా మాట్లాడేవాళ్లు చిల్లిపాత్రల వంటి వారు. అక్కడ అంతా బయటకే పోతుంది.

-సి.సమన్స్

# లక్ష్యానికి దూరమవుతున్న సహకార రంగం!


రైతులు, కార్మికులు, తదితర వర్గాలను వడ్డీవ్యాపారుల, దళారుల కబంధహస్తాల నుండి కాపాడే అవసరం మేరకు ఆర్థిక సహాయం అందించి, ఆదుకునే ప్రభుత్వ ఆశయంతో ఏనాడో ప్రారంభించిన సహకార వ్యవస్థ ఆ లక్ష్యాలకు దూరమవుతుండడం ఆందోళన కలిగించే అంశం. ఒకనాడు రైతులకు, కార్మికులకు ఇతర వర్గాలకు కల్పతరువుగా ఉన్న ఈ సహకార రంగం మితిమీరిన రాజకీయ జోక్యంతో క్షీణదశ ప్రారంభమైందని చెప్పొచ్చు. ఎప్పటికప్పుడు సహకార రంగాన్ని మరింత పటిష్టం చేసి అన్నివర్గాలకు ఆ సేవలు విస్తరింపచేస్తామని పాలకులు ఎంతగాచెప్తున్నారో అంతకు రెట్టింపుస్థాయిలో ఆ వ్యవస్థ దిగజారిపోతున్నది. తెలుగురాష్ట్రాల్లోనే కాదుదేశవ్యాప్తంగా కూడా సహకార రంగం పరిస్థితి అంతంత మాత్రంగానేఉంది. తెలుగు రాష్ట్రాల్లో అయితే ఇప్పటికీ కొన్నివేల సహకార సంఘాలు మూతపడ్డాయి. మరికొన్నిఅదే దారిలో పయనిస్తున్నాయి. ఇదేపరిస్థితి కొనసాగితే అసలు సహకార వ్యవస్థ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని సహకార ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా అనేక అర్బన్ బ్యాంకులు కుంభకోణాల్లో ఇరుక్కుపోయి కుప్పకూలిపోయాయి. పట్టణాల్లోని బ్యాంకుల పరిస్థితి అలావుంటే గ్రామాల్లో సహకార రంగంలోని బ్యాంకులు, సొసైటీలు అంతంత మాత్రంగానే గ్రామీణ ప్రధానంగా రైతులకు సేవలు అందిస్తున్నాయి. పాలకులు ఓపక్క ప్రైవేట్ వడ్డీపై కట్టడి చేసి మరొకపక్క సహకార వ్యవస్థ నుంచి రుణాలు పొందే అవకాశాలు లేకుండా చేయడంతో రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది. ఇక కౌలురైతుల గూర్చి పాలకులు ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా ఆచరణకు వచ్చేసరికి ఏమాత్రం ప్రయోజనకరంగా లేకుండాపోతున్నది. వ్యవసాయాభివృద్ధి బ్యాంకులంటే వాణిజ్యబ్యాంకులు రంగంలోకి దిగినా అవి అంతంత మాత్రంగానే రైతులకు సేవలు అందిస్తున్నాయనే చెప్పొచ్చు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. జిల్లాలస్థాయిలో బ్యాంకర్ల సమావేశం ఏర్పాటు చేసి లక్ష్యాలు నిర్ణయించి అమలుకు ఆదేశాలు ఇచ్చినా ఉన్నతాధికారుల ఆదేశాలను బ్యాంకర్లు అంతగా పట్టించుకోవడం లేదు. వాస్తవంగా చూస్తే పూర్వీకుల నుంచి గ్రామీణరంగంలో రైతులను, రైతుకూలీలను ఆదుకునేందుకు ఏదోఒక రూపంలో అప్పులు అందించే వ్యవస్థ ఉండేది. ఆ గ్రామంలోని అవసరాలను బట్టి రైతులకు రుణసహాయం అందించేవారు. దిగజారిపోతున్న మానవ విలువలతోపాటు ఆ వ్యవస్థ కూడా కేవలం లాభాపేక్ష ధ్యేయంగా మారి అధిక వడ్డీలు, అపరాధవడ్డీలుఅంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 'నాగు'లంటూ పంట కాలానికి బస్తాకు రెట్టింపు వసూలు చేసే విధానం చోటుచేసుకుంది. ఇది తెలంగాణలో ప్రాంతంలో విపరీతంగా పెరిగిపోయింది. ఈ నాగులు, అపరాధవడ్డీలు చెల్లించలేక ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయి. దీనిని నుంచి వెట్టిచాకిరి ఆవిర్భవించింది. అప్పులివ్వడం, వడ్డీల కింద ఏళ్లతరబడి చాకిరి చేయించుకోవడం ఆనాడు కొందరు భూస్వాములకు అలవాటుగా మారిపోయింది. మొత్తం మీద అప్పులతో సతమతమవుతున్న రైతుల పరిస్థితిని అర్థం చేసుకున్న భారత్‌లోని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం 1904లో సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. 1911 మార్చి 17న గుంటూరులో జిల్లాస్థాయి సహకార బ్యాంకు ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్య దేవర కాళేశ్వరరావు, భోగరాజు పట్టాభిసీతారామయ్య వంటిపెద్దలు కలిసి విజయవాడ కోఆపరేటివ్ బ్యాంకు స్థాపించారు. అందులో నుంచి విడిపోయిన పట్టాభి సీతారామయ్య భూములను తనఖా పెట్టుకొని దీర్ఘకాల రుణాలు ఇచ్చే భూతనఖా బ్యాంకులను భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా కృష్ణా జిల్లా, గుడ్లవెల్లూరులో 1925 అక్టోబరు31తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణరంగంలో రుణవసతులుకల్పించడంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకారచట్టం వచ్చింది. రైతుల కష్టాన్నివడ్డీ, చక్రవడ్డీ రూపంలో దోచుకుంటున్న కొందరు వ్యాపారులకు, పెత్తందారులకు అది కొంతమేరకు ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసాదంగా పరిణమించింది. గ్రామీణ రంగంలో సహకార పరపతి వ్యవస్థ ప్రవేశంతో ఆ బాధలన్నీ పోయాయని, రైతులు ఎంతో ఆనందించారు. సహకారవ్యవస్థ అంచలంచెలుగా ఎదిగి గ్రామగ్రామానికి విస్తరించింది. తెలంగాణ రాష్ట్రంలోని ములుకనూరు అంకాపూర్ తదితర సొసైటీలు రాష్ట్రంలోనే కాదు దేశంలోనే గుర్తింపు పొందాయి. మన దేశం నుండేకాక ఇతర దేశాల నుంచికూడా ములకనూరు సొసైటీకి అధ్యయనం కోసం విదేశీప్రతినిధులు వచ్చివెళ్లేవారంటే ఆ సొసైటీ ప్రతిష్ట ఏ స్థాయికి ఎగబాకిందో చెప్పకనే చెబుతున్నది. అవేకాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ ఎన్నో సొసైటీలు రైతులకు అపార సేవలు అందించి ఆదర్శంగా నిలిచాయి. కానీ గత రెండు, మూడు దశాబ్దాలుగా సహకార వ్యవస్థ తిరోగమనం వైపు పయనిస్తుందేమోననిపిస్తున్నది. రాజకీయ జోక్యం పెరగడంతోపాటు ఆదాయ, వ్యయాలతో సంబంధం లేకుండా ఇష్టానుసారంగా ఉద్యోగులను నియమించారు. ఇక అవకతవకలకు, అవినీతికి అంతేలేకుండాపోయింది. రైతుల పేరుతో వారికి తెలియకుండానే వారి భూములను తనఖా పెట్టి అప్పులు తీసుకొని భోంచేసిన పెద్దలు ఎందరో ఉన్నారు. సహకారవ్యవస్థ నష్టాల ఊబిలో కూరుకుపోయింది. ఇప్పటికైనా ఎంతో పవిత్ర ఆశయంతో ప్రారంభించిన ఈ వ్యవస్థకు తూట్లుపొడవకుండా అవసరమైన, పటిష్టమైన చర్యలు తీసుకోవాలి.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పింట్రో

మహాత్ములు మరణిస్తూ కాలమనే ఇసుకపై వారి పాదముద్రలను విడిచిపెడతారు.



లాంగ్‌ఫెలో

## ప్రజావాక్కు



### కొత్త పంచాయతీలకు గూడు కరవు

పాలనాసౌలభ్యం క్షేత్రస్థాయిలో గ్రామాల అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో 500 జనాభా ఉన్న తండాలు, గిరిజన ఆవాసాలను తెలంగాణ ప్రభుత్వం 2018లో కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. పంచాయతీల పునర్విభజనలో భాగంగా అన్ని జిల్లాల్లో పంచాయతీలుండగా వానికి గూడు లేదు. ఇందులో పంచాయతీలను కొత్తగా ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయతీలకు దేనికి పక్కా భవనం లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సర్పంచులకు మరోసీటుకేటాయించి పరిపాలన సాగిస్తున్నారు. ఇలా అంగన్‌వాడీ సెంటర్లు, పాఠశాలల్లోనే పంచాయతీ నిర్వహించడంతో విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారు. ఇప్పటికీ అయినా కొత్త పంచాయతీలకు శాశ్వత భవనాలు నిర్మించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### భవిష్యత్తు అంధకారమే!

రాష్ట్రాభివృద్ధి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయని పాలకులు చేస్తున్న వాదనలో నిజం లేదు. వివిధ కారణాలతో పరిశ్రమలు మూతబడుతున్నాయి. కొత్తగా పరిశ్రమలు రావడం లేదు. పల్లెలు, పట్టణాల నుంచి ఉపాధి కోసం ప్రజలు గతంలో ఎన్నడూలేని విధంగా ఇతరరాష్ట్రాలకు భారీగా తరలి వెళుతున్నారు. ద్విచక్ర వాహన కొనుగోళ్లు దేశవ్యాప్తంగా పెరుగుతుంటే అందుకు భిన్నంగా మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. కనీసం పెట్టిన పెట్టుబడులు రాక రైతులు రుణాల ఊబిలో కూరుకుపోతున్నారు. మరోవైపు పెరిగిన ధరలతో మధ్యతరగతి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇది నిజం. పాలకులు కల్లబొల్లి కబుర్లు చెప్పడం తగదు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### పరిశోధనకు విద్యార్థులు దూరం

ఉన్నతవిద్య చదివే విద్యార్థుల సంఖ్య యేటా పెరుగుతున్నా వివిధ రంగాల్లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ-పిహెచ్‌డి కోర్సుల్లో చేరే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తుంది. ఇటీవల కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన అఖిల భారతస్థాయిలో ఉన్నతవిద్యపై సర్వే నివేదిక ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తుంది. పిహెచ్‌డి చేసిన వారికి సరైన ఉద్యోగావకాశాలు లేనందువల్ల ఈ కోర్సుల్లో చేరికలు తగ్గుతున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. ఈ విషయంలో యువతకు దిశానిర్దేశం చేసి భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు నిపుణులు కృషిచేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### టర్కీ-సిరియా దేశాల విషాదం

తీవ్ర భూకంపాల ధాటికి టర్కీ, సిరియా దేశాలు కకావికలం కావడం బాధాకరం. రెండు దేశాల్లో ఒకే రోజులో వచ్చిన రెండు భూకంపాలకు దాదాపు ఐదువేల మంది మృతిచెందడం, వేలాదిభవనాలు, కట్టడాలు కూలిపోవడంజరిగింది. ఈ శతాబ్దంలోనే తీవ్ర కంపనాలు కలిగిన ఈ ప్రకృతి వైపరీత్యం ఆయా దేశాలకు కలిగించిన నష్టం, కష్టం వర్ణించలేనివి. ఇప్పటికీ క్షతగాత్రుల్నిరక్షించే కార్యక్రమాలు తీవ్రమైనచలి, మంచు కారణంగా ఉధృతంగా సాగలేకపోతున్నాయి. నిరాశ్రయులైన వారు, మౌలిక సదుపాయాలు దెబ్బతిన్న కారణంగా ఏ రక్షణకూ నోచుకోలేని వారు వేలాదిమందిగా ప్రతికూల వాతావరణంలో ఎదురీదుతున్నారు. మరోవైపు తిండి, నీరు అలభ్యత, వ్యాధుల విజృంభణ లాంటి ప్రమాదాలపొంచి ఉన్నాయి. ఈ విషాదం నుండి టర్కీ, సిరియా గుణపాఠాలు నేర్చుకోవాలి. అక్కడ రాగల ప్రమాదాలకు అనుగుణంగా, నష్టనివారణ ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### వృద్ధులకు మెరుగైన ఆసరా కల్పించాలి

ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన ఒక అధ్యయన నివేదిక ప్రకారం వృద్ధులకు సామాజిక రక్షణపరంగా మనదేశం 92వ స్థానంలో ఉండడం నిజంగా సిగ్గుచేటు. జీవితపు చరమాంకంలో చుట్టుముట్టే అనారోగ్యసమస్యలు, కన్నవారి నిరాదరణవంటివి వారి జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి. సొంతంగా పనులు చేసుకోలేని నిస్సహాయస్థితిలో వారు ఇతరులపై ఆధారపడడం తద్వారా వారి చీత్కారాలకు గురవడం బాధాకరం. ఇకగ్రామీణవృద్ధుల జీవితాలుగాలిలో దీపం చందాన తయారయ్యాయి. వృద్ధులకు నిత్యావసరాలుతీరేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, బస్, రైల్వే, ఇతర చోట్ల ఉచిత ప్రయాణం, ఉచిత అంబులెన్స్, వైద్యసౌకర్యాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### విశ్వసనీయత ఎక్కడ?

అధికారంలోకి వచ్చి దాదాపు నాలుగు సంవత్సరాలు కావస్తున్నా కడప ఉక్కు కర్మాగారం నిర్మాణం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. తాజాగా గత డిసెంబర్ మాసంలో ముఖ్యమంత్రి జనవరి మాసంలో నిర్మాణం పనులు మొదలవుతాయని చెప్పారు. అయినా ఆ దిశగా అడుగు ముందుకు పడలేదు. పరిశ్రమలు రావు, ఉన్న పరిశ్రమలు పలు కారణాలతో మూతపడుతున్నాయి. ఉపాధి అవకాశాలు లేక నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

# ఒబిసిలతో కూడిన మహిళాబిల్లును ఆమోదించాలి!

ఇక మహిళాబిల్లు అమల్లోకి వస్తే అగ్రకులాలకు చెందిన మహిళలే ఎన్నికవుతారు. పేరు మహిళలైనా పెత్తనం మాత్రం మహిళా సభ్యురాలి భర్త లేదా తండ్రి లేదా సోదరుడు చేస్తారు. ప్రస్తుతం స్థానికసంస్థలలో సర్పంచ్‌లుగా, జిల్లా పరిషత్ ఛైర్మన్లుగా, మున్సిపల్ ఛైర్మన్లుగా మహిళలు ఎన్నిక అవుతున్నప్పటికీ మెజారిటీసందర్భాల్లో స్వతంత్రంగా వ్యవహరిస్తున్న మహిళలు చాలా తక్కువ అనే విషయం అందరికితెలిసిందే. ఈస్థితిలో విశాలమైన ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని ఒబిసిలకుకూడా రిజర్వేషన్ ఇస్తూమహిళా బిల్లుఆమోదిస్తే బిజెపిపార్టీ రాజకీయచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ జర్నలిస్టు

మహిళా బిల్లు రాజకీయాలు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఆధిపత్య కులాలకు చెందిన రాజకీయ పార్టీలు మహిళా బిల్లు పట్ల అత్యంత ఉత్సాహాన్ని చూపుతున్నాయి. రాజ్యాంగ (నూట ఎనిమిదవ సవరణ) బిల్లు 2008 లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు మొత్తం సీట్లలో మూడింట ఒక వంతు రిజర్వ్ చేయాలని నిర్దేశించింది. ఈ ప్రకారం లోక్‌సభ, రాష్ట్రాలలోని శాసనసభలో ఈ మేరకు సీట్లను మహిళా అభ్యర్థులకు కేటాయించాల్సి ఉంటుంది. నిజానికి ఈ బిల్లు కాలపరిమితి దాటిపోయింది. మొదటిసారి ఈ బిల్లును 1996లో పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఆ తర్వాత మరల 2008లో రాజ్యసభలో ప్రవేశపెట్టగా, 2010లో ఆమోదించింది. అయితే దిగువ సభ (లోక్‌సభ)లో బిల్లు ఆమోదించకుండానే సభ కాలపరిమితి ముగిసింది. దాంతో బిల్లు మురిగిపోయింది. ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఈ బిల్లు మరల ప్రవేశపెడతారని వార్తలు వస్తున్నాయి. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు 2019 ఎన్నికల సమయంలో తమ పార్టీ మేనిఫెస్టోలో మహిళా బిల్లు ప్రస్తావించడాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రయత్నం జరుగుతోంది. మహిళా బిల్లును ఎవరూ పూర్తిగా వ్యతిరేకించడం లేదు. కాకపోతే సమాజంలో మహిళలకు సమానత్వం కావాలని ఏ విధంగా కోరుకుంటున్నారో, బడుగువర్గాల ప్రజలకు కూడా ఆధిపత్య వర్గాలతో సమానంగా అధికారం అందించే విధంగా మహిళా బిల్లులో బడుగు వర్గాల మహిళలకు కూడా రిజర్వేషన్ రూపొందించాలని కోరుతున్నారు. లోక్‌సభ, రాష్ట్రాలలోని శాసనసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే తరహాలోనే రాజ్యసభ, శాసన మండలిలకు కూడా రిజర్వేషన్లు పొడిగించాలని జాయింట్ పార్లమెంటరీ కమిటీ సిఫారసు చేసింది. అంతేకాకుండా 1996 మహిళా రిజర్వేషన్ బిల్లును పరిశీలించిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ నివేదిక ఒబిసిల మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పించాలని సిఫార్సు చేసింది. కాని ఈ సిఫార్సులు బిల్లులో పొందుపరచలేదు. రాజకీయ పార్టీలు మాత్రం ముందుగా 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాలని, ఆ తర్వాత ఒబిసి మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పిస్తామని మోసపూరితంగా చెబుతున్నాయని బహుజనవర్గాలకు చెందిన సభ్యులు వ్యాఖ్యానిస్తున్నారు. రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి వుంటే 33 శాతం మహిళా రిజర్వేషన్‌తోపాటు ఒబిసి మహిళల రిజర్వేషన్ బిల్లు కూడా పెడితేనే మహిళా బిల్లుకు ఆమోదం తెలుపుతామని వారు పట్టుబడుతున్నారు. బడుగుల రాజకీయ హక్కులను, ఒబిసి మహిళల రిజర్వేషన్ బిల్లు పట్టించుకోని కారణంగానే ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టినప్పుడు బడుగు వర్గాలకు చెందిన పార్లమెంటు సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఒబిసి వర్గాలకు చెందిన పార్లమెంటు సభ్యులు కోరేది కూడా మహిళలకే కదా అటువంటప్పుడు వారు కోరుతున్నట్లుగానే ఒబిసి మహిళలకు కూడా రిజర్వేషన్ ఇస్తే ఇబ్బంది ఏముంటుంది? అందువల్ల అధికార బిజెపి ప్రభుత్వం వీరి డిమాండ్ గురించి కూడా ఆలోచించడం మంచిదే. బిల్లులో ప్రస్తావించిన అంశాలకు వస్తే మహిళా బిల్లు అమల్లోకి వస్తే మొత్తం లోక్‌సభ స్థానాలలో 33 శాతం



స్థానాలు మహిళలకు కేటాయించాలి. అదేవిధంగా రాష్ట్రాలలోని శాసనసభలలో కూడా 33 శాతం స్థానాలకు మహిళలకు కేటాయించాలి. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ చేసిన మొత్తం సీట్లలో కూడా మూడింట ఒక వంతు ఆయా వర్గాలకు చెందిన మహిళలకు లోక్‌సభ, శాసనసభలలో రిజర్వ్ చేయాలి. రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలోని వివిధ నియోజకవర్గాలకు రొటేషన్ ద్వారా రిజర్వ్‌డ్ సీట్లను కేటాయించవచ్చు. ఈ సవరణ చట్టం ప్రారంభమైన 15 సంవత్సరాల వరకు మహిళలకు సీట్ల రిజర్వేషన్ అమలు చేయాలి. ఆ తర్వాత రిజర్వేషన్ విధానం రద్దు అవుతుంది. అయితే గత అనుభవాల రీత్యా పేరుకి 15 సంవత్సరాలు మాత్రమే అనిచెప్పి ఆచరణకు వచ్చేసరికి రాజకీయ పార్టీలు రిజర్వేషన్ కాలపరిమితిని పెంచుతూనే ఉంటాయి. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అంటే పరోక్షంగా ఆధిపత్య కులాలకు 33 శాతం రిజర్వేషన్ ఇచ్చినట్లే. ఎందుకంటే రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించే సమయంలో గెలుపు గుర్రాలు, కులాల కూడికలు, ఆర్థిక, సామాజిక అంశాలు అంటూ మహిళ సీట్లను ఆధిపత్య కులాలవారికే అప్పగిస్తాయి. స్వాతంత్య్రం అనంతరం జరిగిన ఎన్నికల్లో సగటున 10నుంచి 15శాతం మంది మహిళలు పార్లమెంటుకు ఎన్నికవుతూనే ఉన్నారు. 1952వ సంవత్సరంలో తొలి లోక్‌సభలో 20 మహిళా సభ్యులు ఎంపిక కాగా, 2019 సంవత్సరంలో ఆ సంఖ్య 78కి పెరిగింది. అంతేకాకుండా ఎంపికైన మహిళలు మంత్రులు, ముఖ్యమంత్రులుగానే కాకుండా ప్రధాన మంత్రిగా కూడా పనిచేశారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో మహిళల కంటే అత్యంత వెనుకబడి ఉండటమే కాకుండా కనీసం ఒక్కసారికూడా పార్లమెంటు, అసెంబ్లీలో ప్రవేశించని బహుజన కులాలు వందలసంఖ్యలో ఉన్నాయి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో 1952 పార్లమెంటు ఎన్నికల నుంచి 2019 ఎన్నికల వరకు 2నుంచి 4మంది మాత్రమే బిసిలకు చెందినవారు ఎన్నికవుతున్నారు. ఈ వెనుకబాటుతనం గురించిప్రధాన రాజకీయ పార్టీలకు తెలిసినప్పటికీ మహిళలకు కేటా యించే 33 శాతంలో ఒబిసి మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పించాలన్న డిమాండ్‌పై మౌనంగా ఉండటాన్ని బట్టి ఆయా పార్టీలు బడుగు వర్గాల పట్ల వివక్షత చూపుతున్నాయని స్పష్టమవుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు పట్ల బడుగుల నుంచే కాకుండా ఇతర మేధావివర్గాల నుంచి కూడా భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రిజర్వేషన్ విధానం వల్ల మహిళల అభివృద్ధి 33 శాతానికి చేసినట్లవుతుంది. ఇప్పటికే మహిళా రిజర్వేషన్లు అమలవుతున్న పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్, దక్షిణాఫ్రికా వంటి దేశాల అనుభవాలు ఇదే అంశాన్ని తెలియచేస్తున్నాయి. రాజకీయపార్టీలు మహిళలను వారికి కేటాయించిన స్థానా లకే పరిమితం చేస్తాయి. దాంతో మహిళలకు ఓపెన్‌గా పోటీచేసే తత్వం తగ్గిపోతుంది. చట్టసభలలో రిజర్వేషన్ ఏర్పాటు చేయడంకంటే రాజకీయపార్టీలే సీట్లు కేటాయించే సమయంలో రిజర్వేషన్లు పాటించాలనే సూచనను కొంతమందిఎన్నికల నిపుణులు అభిప్రా యపడుతున్నారు. చట్టసభలలో ప్రస్తుతం ఉన్న స్థానాలలో రిజర్వేషన్ కల్పించడం కంటే మహిళలకు ప్రత్యేకంగా ద్వంద్వ నియోజక వర్గాలు ఏర్పాటుచేస్తే బాగుంటుందని మరికొంత మందిఅభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం ప్రతిపాదిస్తున్న మహిళా బిల్లులో మహిళలకు కేటాయించే నియోజకవర్గాలను ఎప్పటికప్పుడు రొటేషన్ పద్ధతిలో మార్పు చేయాలని ఉంది. ఈ నిబంధనవల్ల ఒకసారి ఎంపికైన ప్రతినిధి వచ్చే ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశం లేనందున ఎన్నికైన ప్రతినిధి నియోజకవర్గం అభివృద్ధిపట్ల లేదా ప్రజల అవసరాల పట్ల శ్రద్ధచూపించడంలో శ్రద్ధలేకుండాపోతుంది. ఇక మహిళాబిల్లు అమల్లోకి వస్తే అగ్రకులాలకు చెందిన మహిళలే ఎన్నికవుతారు. పేరు మహిళలైనా పెత్తనంమాత్రం మహిళా సభ్యురాలి భర్త లేదా తండ్రి లేదా సోదరుడు చేస్తారు. ప్రస్తుతం స్థానికసంస్థలలో సర్పంచ్‌లుగా, జిల్లా పరిషత్ ఛైర్మన్లుగా, మున్సిపల్ ఛైర్మన్లుగా మహిళలు ఎన్నిక అవుతున్నప్పటికీ మెజారిటీసందర్భాల్లో స్వతంత్రంగా వ్యవ హరిస్తున్న మహిళలు చాలా తక్కువ అనే విషయం అందరికితెలిసిందే. ఈస్థితిలో విశాలమైన ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని ఒబిసిలకుకూడా రిజర్వేషన్ ఇస్తూమహిళా బిల్లుఆమోదిస్తే బిజెపిపార్టీ రాజకీయచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ●

# రాజకీయాల్లో యువత రాణించేనా?


డా.పోలం సైదులు

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల సాధకబాధకాల గురించి వర్ణించాలంటే రాస్తే రామాయణమంతా చెబితే మహాభారతమంతా ఉంటుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రత్యేకంగా ఒక విషయాన్ని ప్రస్తావించాలనుకుంటే ప్రత్యేకత తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు, నిరుద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నప్పటికీ అలా సాధించిన చిరకాలస్వప్నంలో పాల్గొన్నందుకు వారిజీవితం సార్థకమైందని భావించాలి. ఎందుకంటే ఇప్పుడు కాకపోయినా భవిష్యత్తు తరాలకు ఎప్పుడో ఒకప్పుడు మేలు జరుగుతుందన్నమాట వాస్తవం. నాణ్యతాయుతమైన విద్య, ఉద్యోగావకాశాలు వస్తాయని ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి యువతలో వెయ్యికిపైగా ప్రాణాలర్పించుకున్న ఈ ఎనిమిదేళ్లలో జరిగిన అన్యాయాన్ని మాటల్లో వర్ణించలేం. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో జరుగుతున్న రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే ఉద్యమంలో పాల్గొన్న వారికి ఉద్యోగాలు రాని యువత, మేధావివర్గం రాజకీయంలోకి రావలసిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. ఎందుకంటే ఉన్నత విద్యావంతులు సమాజంపట్ల అవగాహన, పోరాటతత్వం, రాజకీయపార్టీల పనితీరుపై ఎప్పటికప్పుడు విశ్లేషించే సామర్థ్యం, సామాజిక మాధ్యమాలలో విశిష్టపరిజ్ఞానం ఇవన్నీ తోడైనప్పుడు నిస్వార్థంతో రాజకీయాలలోకి వస్తే ప్రజలు సైతం గుండెలకత్తుకుంటారనడంలో నిజం లేకపోలేదు. ఎన్నికలు రాబోయేముందు అష్టకష్టాలు పడుతూ, అలుపెరుగని పోరాటం చేస్తున్న యువతను ఉద్యోగ నియామకాలంటూ నోటిఫికేషన్ వేసి వారిని మరొకసారి పుస్తకాలపై మరల్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నారన్నది తేటతెల్లమవుతుంది. అన్నింటికంటే ముందు గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో ఒక పోస్ట్‌కు50మంది చొప్పున, 503పోస్టులకుగాను 25,050 మంది అభ్యర్థులను ఎంపికచేసిన విషయం అందరికీ తెలిసిందే. అలాగే జూన్‌లో మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇదిలాగుంటే తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ నుండి గ్రూపు 2,3,4లలో నోటిఫికేషన్ విడుదలచేసి పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులనుపుస్తకాల పురుగుగా తయారు చేసింది. ఇలాగే విభిన్న వర్గాలలో పోలీసు, విద్యా, బ్యాంకింగ్ తదితర రంగాలలో నోటిఫికేషన్ జారీచేసి చదువుకున్న యువతను తాజా రాజకీయపరిస్థితుల గురించి ఆలోచించకుండా చేస్తుందనడంలో నిజంలేకపోలేదు. రాజకీయాలలో నెగ్గాలంటే డబ్బుయే ప్రాధాన్యత వహిస్తుందని అనుకుంటారు. కానీ కొంతవరకు ఉపయోగపడినా ప్రతిసారి అదేగట్టెకిస్తుందనుకుంటే పొరపాటే. ఎందుకంటే రాజకీయ నాయకులకంటే ఎక్కువ డబ్బులున్న వ్యాపారవేత్తలెందరో ఉన్నారు. అలానే వారు రాజకీయరంగాలలో రాణించగలుగుతున్నారా? కానీ డబ్బులేకున్నా ప్రజాశ్రేయస్సుకు అహర్నిశలు పాటుపడినవారు రాజకీయాలలో రాణించినట్లు చరిత్ర చెబుతుంది. నేటి వర్తమాన సమాజంలో రాజకీయాలు చెడిపోయాయని ప్రజాస్వామ్యానికి ముప్పువాటిల్లుతుందని అత్యున్నత విద్యనభ్యసించిన మేధావి వర్గం, కవులు, కళాకారులు రచయితల ప్రసంగాలలో, రచనలలో తరచుగా వినిపిస్తున్నాయి. అవే రాజకీయాలను ప్రక్షాళనగావించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ యావత్తు ప్రజానీకానికి అండగా నిలవాల్సిన అవశ్యకత ఉన్నదని గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రస్తుతం రాజకీయాలు కేవలం ఓటుబ్యాంకుపై ఆధారపడి పథకాలతో పాలనగావిస్తూ పదవులను కాపాడుకుంటూ అడుగులు వేస్తున్నారన్నది అందరికి తెలిసిన విషయమే. ఎవరోవస్తారు, ఏదో చేస్తారని అనుకోవడం ముప్పే అవుతుంది. సామాజిక మాధ్యమాలవిజృంభణ క్రమంలో భారతరాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు, అవకాశాల గురించి మేధావివర్గం ఎప్పటికప్పుడు విశ్లేషణాత్మక సమాచారాన్ని అందిస్తూనే ఉంటారు. వాటిని మననం చేసుకొని ఎవ్వరికివారు, నాయకత్వం వహిస్తూ ప్రజాసమస్యలపైస్పందిస్తూ, క్షేమం, సంక్షేమం, అభివృద్ధి, సేవాతత్వంతో సేవలు అందించడానికి యువత ముందుకొచ్చి నాయకత్వం వహిస్తూ మేధావి వర్గానికి ఆసరాగా కొనసాగుతూ ముందుకు సాగాలి. ●

# ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న ఫోన్లు!

మోటే చిరంజీవి

ఇటీవలికాలంలో ప్రపంచంలో మొబైల్ ఫోన్లు బాగా వృద్ధి చెందాయి. ప్రజలంతా మొబైల్ ద్వారా సంప్రదింపులు జరుపుకుంటున్నారు. వేర్వేరు చోట్ల నివాసం ఉండే ప్రజలు, కేవలం మొబైల్ ఫోన్ ద్వారా సంభాషించుకోవడానికి బాగా అలవాటుపడ్డారు. మొబైల్ ఫోన్లు వ్యక్తుల జీవితాలపై ఎక్కువ ప్రభావం చూపుతాయని అర్థం అవుతుంది. అయితే మొబైల్ వలన ప్రజలకు లాభాలు ఉన్నట్టే, నష్టాలు కూడా ఉంటాయి. సుదూర ప్రాంతాలలో నివసించే స్నేహితులతో, బంధువులతో వెనువెంటనే సంభాషణలు చేయవచ్చును. వీడియో కాలింగ్ ద్వారా కూడా ఒకరినొకరు చూసుకుంటూ సంభాషించుకోవచ్చు. ఈ విధంగా స్మార్ట్‌ఫోన్ ప్రజల మధ్య కమ్యూనికేషన్‌కు బాగా ఉపయోగపడుతుంది. వ్యాపారస్తులకు కూడా స్మార్ట్‌ఫోన్ చాలా ఉపయోగం, ఇంటర్నెట్ ద్వారా అనేక విషయాలను స్మార్ట్‌ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చును. పాటలు వినవచ్చును. వీడియోలు చూడవచ్చును. వివిధ అప్లికేషన్స్ ద్వారా కొన్ని కంప్యూటర్‌లో చేయగలిగే పనులు కూడా స్మార్ట్‌ఫోన్ ద్వారా చేసుకోవచ్చును. మొబైల్స్ మన జీవితంలో భాగమైపోతున్నాయి. స్మార్ట్‌ఫోన్ ప్రయోజనకారిగా ఉంటూ మనకు నష్టం కూడా చేస్తుంది. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ నుండి వచ్చే రేడియేషన్ వ్యక్తి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని వైద్యులు సూచిస్తారు. ఇంకా పిల్లలకు స్మార్ట్‌ఫోన్ అలవాటుగా మారుతూ, వారిని భౌతిక ఆటలకు దూరం చేయడంలో ప్రభావం చూపుతుంది. అంతేకాదు కొందరికి వ్యసనంగా మారుతుంది. కొందరు ఆటలు ఆడుతూ స్మార్ట్‌ఫోన్‌తోనే ఎక్కువగా కాలం గడిపేస్తూ ఉంటారు. కొందరు ఏదో వీడియోలు చూస్తూ ఫోన్‌తోనే సన్నిహితంగా ఉంటారు. ఏదో ఒక అంశం వ్యక్తిని ఆకర్షిస్తూ, అతనిని, అతని భౌతిక సమాజం నుండి దూరం చేయడంలో ఫోన్ కీలకపాత్ర పోషిస్తుంది. స్మార్ట్‌ఫోన్ వాడకం పెరిగాకా కుటుంబ జీవనంలో కూడా వ్యత్యాసాలు వస్తున్నాయని అంటున్నారు. ఉపయోగించుకుంటే స్మార్ట్‌ఫోన్ ద్వారా అనేక విద్యా విషయాలు తెలుసుకోవచ్చును. అలాగే అనవసర విషయాలవైపు కూడా ఆకర్షితులయ్యే అవకాశం స్మార్ట్‌ఫోన్ వలన అధికంగా ఉంటుంది. ఇంకా స్మార్ట్ మోసాలు కూడా పెరుగుతూ డబ్బులు పోగొట్టుకునేవారు కూడా వార్తా సమాచారంలో కనబడుతూ ఉంటారు. స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉందంటే గేమ్‌లు ఆడుతూ సమయాన్ని, ధనాన్ని వృథా చేస్తున్నారు. కొందరైతే ఫోన్‌లో పబ్‌జీ లాంటి గేమ్‌లు ఆడి తమ ప్రాణాలను సైతం పోగొట్టుకున్నారు. మరికొందరు అయితే ఆస్తి పాస్తులను కూడా పోగొట్టుకున్నారు. ఫోన్ చేతిలో ఉందికదా అని లోన్‌యాప్ ద్వారా అప్పులు తీసుకొని సరైన సమయంలో చెల్లిం చలేక వారు పెట్టే ఇబ్బందులు భరించలేక ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. ఏదైనా ఒక వస్తువుని ఎంతవరకు అవసరమో అంతవరకు మాత్రమే ఉపయోగిస్తే ఆ వస్తువు అతనికి ఉపకారిగా మారుతుంది. అదే వస్తువుతో ఎక్కువసేపు గడిపితే ఆ వస్తువు అతనికి లాభం కన్నా నష్టం ఎక్కువ చేస్తుంది. ఈ విధంగా ఆలోచన చేసినప్పుడు స్మార్ట్‌ఫోన్ ముందుగా నష్టపరిచేది వ్యక్తిని ఒంటరిని చేయడమే. అప్పట్లో



పిల్లలు అన్నం తినడానికి పేచి పెడుతుంటే, చందమామను చూపిస్తూ, వారికి కథలు చెబుతూ అన్నం తినిపించేవారు. కానీ ఈ స్మార్ట్‌ఫోన్ కాలంలో ఉన్న అమ్మలు పిల్లలకు స్మార్ట్‌ఫోనులో చందమామ లేకపోతే, పిల్లల వీడియోలు పెడుతూ అన్నం తినిపించడం జరుగుతుంది. దీనివలన రేడియేషన్ కలిగిన ఫోన్ చిన్ననాటి నుండే పిల్లలతో మమేకం అవుతుంది. రేడియేషన్ ఎంత హానికరమో వైద్యులు చెబుతూనే ఉంటారు. కానీ కొందరు చేసే ఈ పనుల వలన పిల్లలకు చిన్ననాటి నుండే ఫోన్ అంటే ఆసక్తి పెరుగుతుంది. చదువుకునే వయస్సులో టీచర్ ద్వారా చెప్పబడే పాఠాలు వినడం వలన విద్యార్థికి ఊహాశక్తి పెరుగుతుంది. కానీ ఫోన్ ద్వారా తెలుసుకోవడం వలన ప్రయోజనం కన్నా ఫోన్‌పై ఆధారపడడానికి అలవాటు పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది.. మొబైల్ ఫోన్‌లు రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్‌ను విడుదల చేస్తాయి. ఇది వాటిని కవరేజీని అందించే సెల్ టవర్‌లకు కలుపుతుంది. స్మార్ట్‌ఫోన్‌లు విడుదల చేసే సిగ్నల్స్‌ను ఎలక్ట్రోమాగ్నెటిక్ రేడియేషన్ లేదా ఈఎంఎఫ్ అంటారు. ఈ విద్యుదయస్కాంత వికిరణం ఇతర రకాల రేడియేషన్‌లను కవర్ చేస్తుంది. అవి మొబైల్ ఫోన్‌లను ఉపయోగించినప్పుడు ఉప ఉత్పత్తులుగా విడుదలయ్యే వేడి, మైక్రోవేవ్‌లు వంటివి. మన మొబైల్ ఫోన్‌లను మన చెవులకు దగ్గరగా ఉంచినప్పుడు రేడియో తరంగాలు నేరుగా మన మెదడులోకి ప్రవేశిస్తాయి. ఇది మన మొత్తం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. డబ్ల్యూహెచ్‌ఓ ప్రకారం మొబైల్ ఫోన్ వినియోగానికి, కేన్సర్ ప్రమాదానికి మధ్య బలమైన సంబంధం ఉంది. పిల్లలు వారి శరీరాలు ఇంకా అభివృద్ధి చెందుతున్నందున మొబైల్ ఫోన్‌ల చెడు ప్రభావం చూపుతుంది. అంతేకాకుండా మొబైల్ ఫోన్‌లను తమ చేతుల్లో, జేబుల్లో లేదా బ్యాగ్‌లలో తీసుకెళ్లడం వల్ల ఈఎంఎఫ్‌కు ఎక్కువ బహిర్గతం అవుతుంది. పిల్లలు నిద్రపోతున్నప్పుడు వారి ఫోన్‌లను వారి తలలకు దగ్గరగా ఉంచడంవలన ఈ బహిర్గతం కొనసాగుతుంది. మొబైల్ ఫోన్‌ను ఉపయోగించడం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనం ఏమిటంటే అవి కమ్యూనికేషన్ మోడ్‌ను సులభతరం చేయడం, చౌకగాలభించడం, తక్కువధరకు అందుబాటులో ఉండడం. 95శాతం మంది ప్రజలు కమ్యూనికేషన్ కోసం మొబైల్‌ఫోన్లు వాడుతున్నారు. టెలికాం పరిశ్రమల్లో ఇది ఒక విప్లవం. మొబైల్ ద్వారా వాయిస్ కాల్స్, వీడియోకాల్స్, టెక్స్ట్‌మెసేజ్‌లు, రికార్డు చేసిన కాల్స్‌లు, మరెన్నో వాటితో తోటి వ్యక్తిని సంప్రదించడానికి సదుపాయాన్ని కల్పిస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్ల వాడకంలో నేటి యువత ప్రపంచంతో చాలా ముందుగానే నిమగ్నమై ఉన్నారు. వారు తమ ఆరోగ్యాన్ని, సంపదను రెండింటినీ పణంగా పెడుతున్నారు. మొబైల్ వాడకం ఎక్కువైనప్పటి నుంచి కుటుంబంలోని పిల్లలు, పెద్దలు అందరూ ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడుతున్నారు. తమ వర్చువల్ కనెక్టివిటీకి అంతరాయం కలగకూడదని వారు కోరుకుంటున్నారు. వర్చువల్ పరివర్తన కుటుంబంలోని ప్రతి సభ్యుడిని ఏకాంతంగా ఉంచుతుంది. ముఖ్యంగా యువకులు ఇంటర్నెట్‌ను అధికంగా ఉపయోగించడంలో ముందున్నారు. వారు ఆహారం, నీరు లేకుండా జీవించగలరు. కానీ ఇంటర్నెట్ లేకుండా జీవించలేరు. అందుకే అవసరానికి మించి మొబైల్‌ను వాడకూడదు. మంచికోసం మాత్రమే మొబైల్‌ను వాడాలి. తప్పు చెడును ప్రోత్సహించేవిధంగా మొబైల్ వాడకూడదు. ఆ దిశగా తల్లి దండ్రులు కానీ ఉపాధ్యాయులు కానీ ప్రయత్నం చేయాలి. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## జమ్ముకాశ్మీర్ ఆక్రమణల తొలగింపుపై

# మాజీ సిఎం నిరసన



## అదుపులోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఆక్రమణల తొలగింపుడ్రైవ్ చేపట్టిన అధికారుల చర్యలకు నిరసనగా జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ చేపట్టిన నిరసన చేపట్టడంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపుపై ఆమె తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. ఇందుకు నిరసనగా దేశరాజధాని న్యూఢిల్లీలో చేపట్టిన ప్రదర్శనలో ఆమె పాల్గొని తన అభిప్రాయాలు వెలిబుచ్చారు. అయితే అనుమతుల్లేకుండా ప్రదర్శనలు నిర్వహించడం, లోక్‌సభ సమావేశాలు జరుగుతుండటంతో ఢిల్లీపోలీసులు వెంటనేనిరసనకారులపై చర్యలుచేపట్టారు. మాజీ సిఎం ముఫ్తీని కూడా వెంటనే అదుపులోకి తీసుకున్నారు. కాశ్మీర్‌లో పనిచేసే రాజకీయ పార్టీలతోపాటు పిడిపి కూడా ఈ నిరసనల్లో పాల్గొంది. జమ్ముకాశ్మీర్ అధికారులు ఏకపక్షంగా ఆక్రమణలు తొలగిస్తున్నారని, దీనివల్ల అనేకమంది నిరా శ్రయులవుతున్నారని ఆరోపించారు. ఇది కాశ్మీర్‌ప్రజలపై జరుగుతున్న దాడిగా ఆమె పేర్కొన్నారు. కాశ్మీర్‌లోని అన్ని జిల్లాలకు భూమిని తవ్వే యంత్రాలను పంపించారని దీనివల్ల ఒకేసారి అత్యధికంగా ఇళ్లను కూల్చివేసేందుకు ప్రభుత్వం ఉపక్రమించిందని నాయకులు ఆరోపించారు. ఆక్రమణల తొల గింపుపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదలచేయాలని డిమాండ్‌చేసారు. ఈ సందర్భంగా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ మాట్లాడుతూ తన తల్లి మెహబూబాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తన తల్లికి వైద్య చికిత్సలు అవసరం ఉందని వెంటనే ఆమెను విడిచి పెట్టాలని డిమాండ్‌చేసారు. ఆమె మద్దతుదారులు కూడా ఇందుకు సంబంధించి ఆక్రమణల తొలగింపుపై నిరసన ప్రదర్శనచేసారని వెంటనే ఢిల్లీపోలీసులు రంగప్రవేశంచేసి ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. మెహబూబాపై ఢిల్లీపోలీసుల చర్యలను జమ్ముకాశ్మీర్‌నేతలు తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగాన్ని తన గుప్పిట్లోకి తీసుకుంటున్నదని, ఆయుధంతోనే అన్నింటికీ సమాధానం అన్నట్లుగా బిజెపి వ్యవహరిస్తోందని మెహబూబా మీడియాతో మాట్లాడుతూ విమర్శించారు. ఇపుడు ఇక్కడి వాతావరణం కంటే పాలస్తీనా ఎంతో మెరుగని కనీసం ప్రజలు అక్కడ మాట్లాడే స్వేచ్ఛతో ఉన్నారన్నారు.

ఆఫ్ఘనిస్తాన్‌కంటే అధ్వాన్నంగా కాశ్మీర్ తయారవుతోందని బుల్‌డోజర్లను వినియోగించి ప్రజల ఇళ్లను కూల్చివేస్తు న్నారన్నారు. నిరుపేదలు, సామాన్య మధ్య తరగతిప్రజల ఇళ్లను కూల్చివేయడంవల్ల అధికారులకు వచ్చే ప్రయోజనం ఏమిటని ఆమె ప్రశ్నించారు. జమ్ముకాశ్మీర్ చట్టాలను ఎవరైతే దుర్వినియోగం చేసి అతిక్రమించారో వారిపైనే చర్యలు తీసుకుంటున్నామని, నిజమైన అర్హులైన వారికి ఎలాంటి అన్యాయం జరగడంలేదని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌ఝా పేర్కొన్నారు.

# బ్లూ జాకెట్‌తో గ్రీన్ మెసేజ్ ఇచ్చిన






# ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారం రాజ్యసభకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నీలం రంగు జాకెట్‌లో కనిపించారు. సాధారణంగా మోడీ అలాంటి వస్త్రధారణలోనే కల్పిస్తారు కదా అనుకోకండి. ఈ జాకెట్ నిజంగానే ప్రత్యేకమైనది. ప్లాస్టిక్ బాటిళ్లను రీసైకిల్ చేసి దీన్ని తయారు చేశారు. బెంగళూరు వేదికగా జరుగుతున్న ఇండియా ఎనర్జీ వీక్ 2023' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం పాల్గొన్న విషయం విదితమే. ఆ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రధానికి అరుదైన బహుమతిని అందచేసింది. సెట్ బాటిళ్లను రీసైకిల్ చేసి తయారు చేసిన నీలం రంగు జాకెట్‌ను మోడీకి కానుకగా ఇచ్చింది. ఆ జాకెట్‌నే ప్రధాని ధరించి బుధవారం పార్లమెంట్‌కు వచ్చారు. వాతావరణ మార్పులపై పోరాటాన్ని ప్రజా ఉద్యమంలా మార్చేందుకు ప్రధాని మోడీ ఎల్లప్పుడూ ముందుంటారన్నది తెలిసిందే. ఆ మధ్య మహాబలిపురంలో స్వయంగా చీపురు చేతబట్టి బీచ్‌ను శుభ్రం చేసిన ప్రధాని పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు పిలుపునిచ్చారు. ఇక తాజా బ్లూ జాకెట్‌తో హరిత సందేశమిచ్చారు. 'హరిత వృద్ధి'ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మోడీ ప్రభుత్వం ఇటీవలే రూ.19,700 కోట్లతో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను ప్రారంభించింది. కర్బన ఉద్గారాలను తగ్గించి హరిత ఇంధనంతో వృద్ధి సాధించడమే దీని ప్రధాన ఉద్దేశం. ఇక ఇటీవల ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లోనూ తమ ఏడు ప్రాధాన్యాంశాల్లో హరిత వృద్ధిని ఒకటిగా చేర్చిన ప్రభుత్వం ఇంధన పరివర్తన కోసం రూ.35వేల కోట్లు కేటాయించింది. ఇక ప్రధాని మోడీ బుధవారం పార్లమెంట్‌లో ప్రసంగించనున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చకు ప్రధాని బుధవారం లోక్‌సభలో సమాధానమివ్వనున్నారు.

## ఇందిర హయాంను తిరిగితెస్తున్న మోడీ పాలన

## పార్లమెంటులో మజ్లిస్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశంలో నరంఏద్రమోడీ ప్రభుత్వం రానురాను ఇందిరాగాంధీ హయాం పాలనను గుర్తుచేస్తోందని ఇందిర హయాంను మళ్లీ ప్రవేశపెడుతోందని మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, ఎంపి అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. న్యాయమూర్తుల నియామకాలతోపాటు రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వారు కూడా రాజ్యాంగ ప్రాథమిక మూలాలపై మాట్లాడటాన్ని ఒవైసీ



తూర్పారబట్టారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొంటూ మాట్లాడిన ఒవైసీ మైనార్టీలకు మోడీ ప్రభుత్వం ప్రత్యేకించి చేసిందేమీ లేదని ఆరోపించారు. అలాగే భారత్ చైనా సరిహద్దు ప్రాంత వాతావరణంపై ఆయన ఆందోలన వ్యక్తంచేసారు. రాజ్యాంగపదవుల్లో ఉన్నవారు కూడా ఇపుడు రాజ్యాంగం మౌలిక స్వరూపాలపై వ్యాఖ్యలుచేస్తున్నారని, న్యాయశాఖమంత్రి కొల్లిజియంపై వ్యాఖ్యలుచేసారని, జాతీయ న్యాయనియామకాల కమిషన్ బిల్లు ప్రవేశపెట్టినపుడు ఎంపిగా తానొక్కడిని మాత్రమే అభ్యంతరం చెప్పానని, రాజ్యాంగ మౌలికసూత్రాలకు వ్యతిరేకంగా ఉందని ఆనాడే చెప్పానన్నారు. ఇందిరాగాంధీనుంచి ప్రస్తుత పాలకులు పాఠం నేర్చుకోవాలని, ఆనాడు ఇందిర కూడా ఇదేవిధంగా న్యాయవ్యవస్థకూడా తనను అనుసరించాల్సిందేనన్నట్లు వ్యవహరించారని, ఇపుడు ప్రధానిమోడీ కూడా న్యాయవ్యవస్థ తనకు విధేయతగా ఉండాలని కోరుకుంటున్నారన్నారు. ఇపుడున్న పాలకులు కూడా ఆనాటి ఇందిర గాంధీ కాలాన్నే మళ్లీ అమలుకు తెస్తున్నారని విమర్శించారు. సుప్రీంకోర్టు హైకోర్టుల్లో న్యాయమూర్తుల నియామకాలపరంగా న్యావ్యవస్థ, కార్య నిర్వాహక వ్యవస్థలు రెండూ కూడా అంతర్యుద్ధంలో కొనసాగుతున్నాయని, మాటల యుద్ధంజరుగుతోందని ఒవైసీ ఆందోలన వ్యక్తంచేసారు. మోడీప్రభుత్వంమైనార్టీలసంక్షేమానికి ఏమీ చేయకపోగా మైనార్టీల బడ్జెట్‌ను 40శాతం తగ్గించిందని దుయ్యబట్టారు. జనాభాలో 19శాతంవరకూ మైనార్టీలున్నారని, రాష్ట్రపతిప్రసంగంలో కనీసం వారిగురించి ప్రస్తావన లేదన్నారు. బిల్కిస్ బానో కేసును ప్రస్తావించిన ఒవైసీ 20 ఏళ్లుగా ఆమె పోరాడుతున్నా ఆమెకు న్యాయం జరగలేదని ఎందుకంటే ఆమెపేరు బిల్కిస్ బానో కాబట్టేనని అన్నారు. ఇక భారత్‌చైనా సరిహద్దు ఉద్రిక్తతలపై మజ్లిస్ ఎంపి మాట్లాడుతూ ప్రభుత్వం చైనాకు భయపడుతోందని వెల్లడించారు. ప్రధాని చైనాపేరునుప్రస్తావించగలరా. 65 పెట్రోలింగ్ పాయింట్లలో ఇపుడు 26 పెట్రోలింగ్ పాయింట్లు భారత్ కోల్పోయిందని గుర్తుచేసారు. చైనా అంటే మీకు భయం పట్టుకుందని, సైనికదళాల ఉపసంహారణ జరుగుతోందని, ఉద్రిక్తతలను ఎప్పుడు తగ్గిస్తారని, సైనికదళాలను ఎప్పుడు మోహరించగలరని ప్రశ్నించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 96, మృతి ఒకరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,639

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 96 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,639 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,108మంది కోలుకోగా 1785 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,746కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,226కి చేరగా, 79,88,724 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,946కి చేరింది. అందులో 67,57,153మంది కోలుకున్నారు. 71,578మంది మరణించారు. కర్ణాటకలో పాజిటీవ్ సంఖ్య 40,73. 077 చేరింది.

# జడ్జిలుగా మారిన రాజకీయ నేతలు

## నేతలుగా మారిన జడ్జీలు!




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** మద్రాసు హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా జస్టిస్ లక్ష్మణ చంద్ర విక్టోరియా గౌరిని నియమించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. గతంలో ఆమె బిజెపిలో ఉండటమే ఇందుకు కారణం. ఓ పార్టీలో నేతగా ఉన్న వ్యక్తిని జడ్జిగా నియమించడంపై వ్యతిరేకత వస్తోంది. అయితే ఇలా జరగడం మొదటిసారి కాదు. గతంలోనూ ఇలాంటి సందర్భాలు ఉన్నాయి. సిజెఐలుగా పనిచేసిన వాళ్లు కూడా ఎంపిలుగా ఎన్నికైన సందర్భాలు ఉన్నాయి. ఎమ్మెల్యేలుగా ఉన్న వాళ్లు హైకోర్టు జడ్జిలుగా బాధ్యతలు చేపట్టిన ఘటనలు ఉన్నాయి. రాజకీయాలు లేని చట్టం గుడ్డిది. చట్టం లేని రాజకీయాలు చెవిటివి అని ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విఆర్ కృష్ణ అయ్యర్ అప్పట్లో చెప్పారు. ఆయన రాజకీయవేత్తగా మారిన న్యాయమూర్తి. తర్వాత న్యాయమూర్తిగా మారిన రాజకీయ నాయకుడు. సిపిఐ సభ్యునిగా మద్రాస్, కేరళ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1965 వరకు క్రియాశీల రాజకీయ నాయకుడిగా ఉన్నారు. 1968లో హైకోర్టు జడ్జి అయ్యారు. తర్వాత రాజకీయ మద్దతుతో అయిదేళ్లకే సుప్రీంకోర్టు జడ్జిగాను పనిచేశారు. జస్టిస్ బహరుల్ ఇస్లాం కూడా ఇలానే. 1962, 1968 లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1972లో ఎంపి పదవికి రాజీనామా చేశారు. గౌహతి హైకోర్టు జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. మార్చి 1980లో రిటైర్ అయ్యాక మళ్లీ పాలిటిక్స్‌లోకి వచ్చారు. కానీ 9 నెలల తర్వాత ఆయన్ను సుప్రీంకోర్టు జడ్జిగా ఇందిరాగాంధీ ప్రభుత్వం నియమించింది. 1983లో కాంగ్రెస్ బీహార్ సిఎం జగన్నాథ్ మిశ్రాకు అనుకూలంగా తీర్పు ఇచ్చి మళ్లీ రాజీనామా చేశారు. అనంతరం రాజ్యసభకు నామినేట్ అయ్యారు. కెఎస్ హెగ్డే కాంగ్రెస్ నుంచి 1952, 1954లో రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1957లో ఎంపి పదవికి రాజీనామా చేసి మైసూరు హైకోర్టు జడ్జి అయ్యారు. తర్వాత 1967లో సుప్రీంకోర్టు జడ్జి అయ్యారు. ఆయనను, మరో ఇద్దరు సీనియర్ జడ్జిలను కాదని ఎఎన్‌రాయ్‌ను అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం ప్రధాన న్యాయమూర్తిగా నియమించడంతో 1973లో ఆ ముగ్గురూ రాజీనామా చేశారు. ఆ తర్వాత 1977లో హెగ్డే జనతాపార్టీ నుంచి ఎంపిగా పోటీ చేసి గెలిచారు. నాడు లోక్‌సభ స్పీకర్‌గానూ ఎన్నికయ్యారు. జస్టిస్ అఫ్తాబ్ అలం కాంగ్రెస్ ఉండేవారు. హైకోర్టు జడ్జిగా నియమితులయ్యాక పార్టీకి రాజీనామా చేశారు. జస్టిస్ ఎఫ్ఐ రెబెల్లో 1996లో జనతా పార్టీ నుంచి గోవా ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆ సమయంలోనే బాంబే హైకోర్టు జడ్జిగా నియమితులయ్యారు.

2010, 11లో అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. జమ్మూకాశ్మీర్ హైకోర్టు జడ్జి హస్తయిన్ మసూది తన పదవీ విరమణ తర్వాత నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థిగా అనంత్ నాగ్ లోక్‌సభ సీటు నుంచి పోటీచేశారు. జస్టిస్ ఎఎం తిప్పే, జస్టిస్ విజయ్‌బహుగుణ, జస్టిస్ ఎం. రామగోయిస్, జస్టిస్ రాజేందర్ సచర్ తదితరులు హైకోర్టు జడ్జిలుగా రిటైర్ అయ్యాక రాజకీయాల్లోకి వచ్చారు. సుప్రీంకోర్టు సిజెఐలుగా పదవీ విరమణ పొందిన తర్వాత జస్టిస్ రంగనాథ్‌మిశ్రా, రంజన్‌గగోయ్ రాజ్యసభకు నామినేట్ అయ్యారు.

## కేంద్ర బడ్జెట్‌పై మోడీ, నిర్మలమ్మలకు సత్కారం

## నిరుపేదల బడ్జెట్ ప్రవేశపెట్టారని బిజెపి పార్లమెంటరీపార్టీ ప్రశంసలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** సామాన్య మధ్యతరగతి వర్గాలకు మేలుచేసే బడ్జెట్‌నుప్రవేశపెట్టారని భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ప్రధానిమోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు అభినందన కార్యక్రమం నిర్వహించింది. 23:24 బడ్జెట్ నిరుపేదల బడ్జెట్ అని సమ్మిళితమైన బడ్జెట్ అని బిజెపి వెల్లడించింది. పార్టీ చీఫ్ జెపి నడ్డా ఆధ్వర్యంలోప్రధాని మోడీని ప్రత్యేకించి రూపొందించిన గజమాలతో సత్కరించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి సీతారామన్‌ను అభినందిస్తూ సమ్మిళితమైన సమతులత్యత కలిగిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని అభినందించారు. బిజెపి పార్లమెంటరీ పార్టీ ఈ ప్రత్యేక సత్కారసభనను నిర్వహించింది. సమాజంలోని ప్రతి ఒక్క విభాగాన్ని పరిగణనలోనికి తీసుకుని ప్రత్యేకించి అణగారిన వర్గాలు, నిరుపేదలకు మేలుచేసే బడ్జెట్‌ను రూపించించారని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్టీ ఎంపిలు కూడా తమతమ నియోజకవర్గాల్లో బడ్జెట్‌పై ప్రజలకు అవగాహన కల్పించే ప్రచారంచేయాలని సూచించారు. ఎప్పుడు బడ్జెట్‌ప్రవేశపెట్టినా కొందరు ప్రతికూలంగా మాట్లాడతారని, ఈ ఏడాది బడ్జెట్‌ను బిజెపి సిద్ధాంతాలను వ్యతిరేకించేవారు కూడా ప్రశంసించారని మోడీ అన్నారు. ఎన్నికలకోసమే రూపొందించిన బడ్జెట్ అన్న విపక్షాల విమర్శలనుప్రధాని కొట్టివేసారు. తొమ్మిది రాష్ట్రాల్లో ఈ ఏడాది



అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయని, వచ్చే ఏడాదే పార్లమెంటు ఎన్నికలు జరగనుండటంతో ఓటు బ్యాంకుకోసమే ఈ బడ్జెట్ తెచ్చారన్న ప్రధాన విపక్షాల విమర్శలను మోడీ ఖండించారు. ప్రజలతో మన పార్టీ ఎంపిలు నేరుగా ముఖాముః నిర్వహించినట్లయితే ప్రభుత్వంపై వ్యతిరేకత అనేదే కనిపించదని అన్నారు. అందరూ తమతమ నియోజకవర్గాలలో పర్యటించి ప్రజలతో నేరుగా ముఖాముః నిర్వహించాలనిసూచించారు. అలాగే నియోజకవర్గాల్లో ఎంపి క్రీడా పోటీలనునిర్వహించాలని కూడా మోడీ సూచించారని మంత్రి ప్రహ్లాద్‌జోషి ఈసందర్భంగా వెల్లడించారు.



## రాజ్యసభలో విపక్ష సభ్యుల వాకౌట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఆదాని వ్యవహారంపై సంయుక్తపార్లమెంటరీ కమిటీ విచారణ లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తిచేత విచారణజరిపించాలంటూ పట్టుబడుతున్న విపక్షాల్లో కొన్ని బుధవారం రాజ్యసభలో బాయ్‌కాట్‌చేసాయి. ఆమ్ ఆద్మీపార్టీ, శివసేన థాకరే వర్గం, భారత రాష్ట్రసమితికి చెందిన ఎంపిలు వాకౌట్‌చేసారు. ఎంపిలు ఇచ్చిన వాయిదా నోటీసులను రాజ్యసభ ఛైర్మన్ అనుమతించకపోవడంతో సభ్యులు వాకౌంట్‌చేసారు. సభ ప్రారంభం కాగానే రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్‌ధంకర్ మాట్లాడుతూ బిఆర్‌ఎస్‌సభ్యులు కేశవరావు, ఆప్ సభ్యుడు సంజయ్‌సింగ్, శివసేనసభ్యులు సంజయ్‌రౌత్, ప్రియాంక చతుర్వేదిలనుంచి రూల్ 267 కింద నోటీసులు అందాయని వాటిని అనమతించడంలేదని ప్రకటించారు. దీనిపై కేశవరావు వెంటనే లేచి నిలుచుని తన అభ్యంతరానిన తెలిపారు. ఆదాని అంశాన్ని సభలో లెవనెత్తే ప్రయత్నంచేసిన ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ నోటీసును కూడా తిరస్కరించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తంచేసారు. దీనితో బిఆర్‌ఎస్, సే, ఆప్ సభ్యులు సభనుంచి వాకౌట్‌చేసారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ప్రారంభించిన సభలో జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయాన్ని రద్దుచేసారు. విరామంబ్రేక్‌లేకుండానేసభను కొనసాగించారు. నలుగురు సభ్యులు ఇచ్చిననోటీసులను క్షుణ్ణంగాపరిశీలించానని ఈ నోటీసులు ఒక క్రమంలో లేవని అందువల్లనే వాటిని అనుమతించలేనని ఛైర్మన్ చెప్పారు. ముందురోజుసభలో మీరుచేసిన వ్యాఖ్యలు ఉద్రేకపూరితమైన మీ బాడీలాంగ్వేజ్ దురదృష్టకరమైన సంఘటన అని కేశవరావుపేర్కొన్నారు. ఛైర్మన్‌ధంకర్ మాట్లాడుతూ మనం ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపిస్తున్నామని, ఇది ప్రజాస్వామ్యంలో ఎంతో ప్రమాదకరమని, ఆ ఆవేశం సహించలేనిదన్నారు. ప్రతిరోజు ఉదయం సభా కార్యకలాపాలుఒక ఆర్డర్‌లో రావడంలేదని, ఇదొక వ్యూహంగా నడుస్తోందని ఛైర్మన్ వెల్లడించారు. ఆప్ బిఆర్‌ఎస్ సభ్యులు సభలో లేచి నిలుచుని ప్రధాని సభకు రావాలని, జవాబు ఇవ్వాలి, జెపిసి లేదా దర్యాప్తునకు ఆదేశించాలంటూ నినాదాలుచేసారు. ఆ తర్వాత ఈ పార్టీలసభ్యులందరూ పార్లమెంటులోని గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆదాని వ్యవహారంపైనే ఉభయసభలు కొనసాగడంతో సభను వాయిదా వేయకతప్పలేదు.

## ప్రపంచదేశాల్లో 67.66 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

## 67.74 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 8:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. బుధవారం నాటికి మొత్తం 67.66 కోట్లమందికి కరోనాసోకి 67.74 లక్షలమంది చనిపోయారు. మరో 41,149 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 64.92 కోట్లవరకూ నమోదుకాగామరో 2.07 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోఫ్ దేశాల్లో మొత్తం కరోనా సోకి వారిలో 24.51 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.09 లక్షలమంది చనిపోయారు. మరో 6459 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.73 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 12.37 కోట్లకుపైగా నమోదుకాగా 16.01 లక్షలమంది చనిపోయారు. మరో 8090 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.87 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.68 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుత పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.33 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.32 లక్షలమందిచనిపోయారు. మరో 15,752 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.78 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.77 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.48 లక్షలమందిచనిపోయారు. మరో 10,233 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,63,513 మందిపరిస్థితి పూర్తి ఆందోళనకరంగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులున్నాయి. వారిలో 2,58,534 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,57,737 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లమందికి కరోనాసోకి 25,471 మందిచనిపోయారు.

## హజ్ యాత్ర చేస్తూ పాకిస్థాన్‌కు చేరిన

## భారతీయుడికి ఘన స్వాగతం



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 8:** పవిత్ర మక్కా దర్శనానికి కాలినడకన హజ్ యాత్ర చేస్తున్న షిహాబ్ చొత్తూర్ అనే భారతీయుడు సౌదీ అరేబియా మార్గంలో పాకిస్థాన్‌లోకి ప్రవేశించాడు. ఈ యాత్ర కోసం అతను పాకిస్థాన్ వీసా కోసం దరఖాస్తు చేసుకున్నాడు. మొదట తిరస్కరించిన పాక్ అధికారులు అక్కడి సుప్రీంకోర్టు జోక్యంతో వీసా మంజూరు చేశారు. తన యాత్రను పూర్తి చేయాలనే సంకల్పంతో 29 ఏళ్ల షిహాబ్ వాఘా సరిహద్దు గుండా పాక్ చేరుకున్నాడు. షిహాబ్ తరఫున పాక్ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన సర్వర్ తాజ్ భగత్ సింగ్ మెమోరియల్ ఫౌండేషన్ పాకిస్థాన్ ఛైర్మన్ ఇంతియాజ్ రషీద్ ఖురేషీ అతనికి స్వాగతం పలికారు. మక్కాకు తన ప్రయాణాన్ని కొనసాగించేందుకు వీసా లభించినందుకు షిహాబ్ చాలా సంతోషంగా ఉన్నారని ఖురేషి తెలిపారు. కేరళకు చెందిన షిహాబ్‌చాలా సంతోషంగా ఉన్నారని ఖురేషీ తెలిపారు. కేరళకు చెందిన షిహాబ్ గత ఏడాది అక్టోబర్‌లో తన స్వరాష్ట్రం నుంచి వాఘా సరిహద్దు వరకు కాలినడకన 3,000 కిలోమీటర్ల ప్రయాణం ప్రారంభించాడు. వీసా లేనందున అక్కడ పాకిస్తాన్ ఇమ్మిగ్రేషన్ అధికారులు అతన్ని అడ్డుకున్నారు. తాను కాలినడకన హజ్ యాత్ర చేస్తున్నానని వారికి చెప్పాడు. ఇప్పటికే 3 వేల కిలోమీటర్లు ప్రయాణించానని మానవతా దృక్పథంతో దేశంలోకి ప్రవేశించడానికి అనుమతించాలని షిహాబ్ ఇమ్మిగ్రేషన్ అధికారులను వేడుకున్నాడు. ఇరాన్ మీదుగా సౌదీ అరేబియా చేరుకోవడానికి రవాణా వీసా కావాలని కోరాడు. అతని తరఫున కొందరు కోర్టును ఆశ్రయించడంతో వీసా మంజూరైంది.

## రేపిస్టుకి 36 యావజ్జీవాలు విధించిన లండన్ కోర్టు!

**లండన్, ఫిబ్రవరి 8:** అత్యాచారం కేసుల్లో ఓ వ్యక్తికి న్యాయ మూర్తి ఏకంగా 36 యావజ్జీవ కారాగార శిక్షలు విధించడం సంచలనమైంది. ఈ సంఘటన లండన్‌లో చోటు చేసుకుంది. ఈ శిక్ష వేసిన న్యాయ మూర్తి భారత సంతతి వ్యక్తి కావడం గమనార్హం. మాజీ పోలీసు అధికారి అయిన డేవిడ్ కారిక్ (48) మహిళలపై అత్యాచారం కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. 2003 నుంచి 2020 వరకు 12 మంది మహిళలపై అత్యాచారం లేసి, వారిని హింసించాడు. అతను మొత్తంగా 48 అత్యాచారాలు సహా 71 లైంగిక నేరాలకు పాల్ప డినట్లు రుజువైంది.

ఈ నేరాలన్నీ నిరూపితం అవడంతో లండన్‌లోని సౌత్ వార్క్ క్రౌన్ కోర్టు న్యాయమూర్తి పరమ్ జిత్ కౌర్ ఈ కేసుల్లో అతనికి శిక్ష ఖరారు చేశారు. దోషికి ఏకంగా 36 యావ జ్జీవ కారాగార శిక్షలు విధిస్తూ తీర్పునిచ్చారు. పైగా, అన్ని శిక్షలు ఏకకాలంలో అనుభవించాలని స్పష్టం చేశారు. 30 ఏళ్ల జైలు జీవితం గడిపిన తర్వాతే పెరోల్‌కు అనుమతి ఉంటుందన్నారు.

## పవర్‌బాల్ లాటరీలో 6250 కోట్ల బహుమతి!

**కాలిఫోర్నియా, ఫిబ్రవరి 8:** ఒక్క లాటరీ టికెట్ సామాన్యుడి జీవితాన్ని తారుమారుచేస్తుందనడానికి అమెరికాలోనిర్వహించిన పవర్‌బాల్ లాటరీ ప్రత్యక్ష ఉదాహరణ. ఈ లాటరీలో 6250 కోట్ల రూపాయలు గెలుచుకుని ఒక వ్యక్తి విజేతగా నిలిచాడు. వాషింగ్టన్ రాష్ట్రానికి చెందిన ఒక వ్యక్తికి 754.6 మిలియన్ డాలర్ల అంటే 6250 కోట్ల రూపాయలు సొమ్మును సొంతంచేసుకన్నాడు. పవర్‌బాల్ లాటరీ గేమ్‌లో ఈమొత్తం గెలిచాడు. ఆతడు కొనుగోలుచేసిన టికెట్లలో ఒకదానిమొత్తం ఆరునంబర్లతో




సరిపోలాయని దీనిమొత్తం విలువ 754.6 మిలియన్‌లు ఉంటుందని లాటరీ నిర్వాహకులే ప్రకటించారు. విజేత ఎవరన్నది మాత్రం కంపెనీ వెల్లడించలేదు. ఈ మొత్తాన్ని విజేతకు విడతలవారీగా అందిస్తారు. తొలుత కొంత చెల్లించి మిగిలినమొత్తం 29 ఏళ్లపాటు దశలవారీగాచెల్లిస్తారు. ఏడాదికి ఐదుశాతం వడ్డీకూడా కలుపుతారు. అందుకు అంగీకరించకపోతే 754.6 మిలియన్ డాలర్లను కాస్తా య407.2 మిలియన్ డాలర్లకు తగ్గించి విజేత చేతికి ఒకేసారి అందిస్తారు. అమెరికా లాటరీ చరిత్రలో ఇది తొమ్మిదో అతిపెద్ద లాటరీ అని నిర్వాహకులు తెలిపారు.

ఇదే లాటరీలో టెక్సాస్‌కు చెందిన వ్యక్తికి రెండుమిలియన్ డాలర్లు, మిచిగాన్ న్యూయార్క్‌లకు చెందిన మరో ఐదుగురికి మిలియనన డాలర్లచొప్పున లాటరీ వచ్చింది. ప్రస్తుతం ఇది 34వ లాటరీకాగా నవంబరునుంచి ది పెరుగుతూ వస్తోందని పవర్‌బాల్ వెల్లడించింది. లాటరీ టికెట్‌దర రెండు డాల్లు గేమ్ ఆడేవారు తెలుపు బంతులకోసం ఒకటినుంచి 69 వరకూ ఐదు సంఖ్యలను ఎంచుకుంటారు. జాక్‌పాట్ గెలవాలంటే మొత్తం ఐదు తెలుపుబంతులు, ఎరుపుంగు పవర్‌బాల్‌ల సంఖ్యతోసరిపోలాలి.

గ్రాండ్‌ప్రైజ్‌కాకుండా సరిపోయే బాల్స్ ఆధారంగా నాన్‌జాక్‌పాట్‌లోను పవర్‌బాల్ బహుమతిని గెలుచుకోవచ్చు. నాలుగు డార్లనుంచి మిలియన్ డాలర్లవరకూ ఈ బహుమతులుంటాయి. గత ఏడాది నవంబరు ఏడున అత్యధికంగా 2.04 బిలియన్ డాలర్లు బహుమతిని కాలిఫోర్నియా వ్యక్తం గెలిచాడు. ఇప్పటివరకూ పవర్‌బాల్ లాటరీలో ఇదే అత్యధిక మొత్తం.

**టర్కీ, ఫిబ్రవరి 8:** టర్కీ, సిరియా దేశాల్లో సంభవించిన భూకంపం ధాటికి వేలాది మంది మృత్యువాత పడ్డారు. సోమవారం సంభవించిన భూప్రకంపనల్లో వందలాది భవనాలు కుప్పకూలగా, వాటి శిథిలాల కింద వేలాది మంది చిక్కుకుపోయారు. ఇప్పటికి రెస్క్యూ బృందం శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీస్తున్నారు. ప్రస్తుతం భూకంపం సంభవించిన ప్రాంతంలో ఎక్కడ చూసినా ఆర్తనాదాలు, రోదనలే. ఇదిలా ఉండగా, టర్కీకి చెందిన 28యేళ్ల ఫుట్‌బాలర్ గోల్‌కీపర్ అహ్మత్ ఎయుప్ తుర్కస్లాన్

## గోల్‌కీపర్ కన్నుమూత

మృత్యువాత పడ్డాడు. శిథిలాల కింద చిక్కుకున్న ఎయుప్ కన్నుమూసినట్లు యేని మాలత్యస్పోర్ ఫుట్‌బాల్ క్లబ్ తన ట్విట్టర్‌లో ధృవీకరించింది. మాకు ఇది విషాదకర వార్త. గోల్ కీపర్ ఎయుప్ తుర్కస్లాన్ మృత్యువాత పడ్డాడు. శిథిలాల కింద చిక్కుకున్న అతన్ని రక్షించలేకపోయాం. అతని



ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం అంటూ ట్వీట్ చేసింది. 2011లో కెరీర్ ప్రారంభించిన ఎయుప్ తుర్కస్లాన్ అన్ని క్లబ్‌లకు కలిపి 80 మ్యాచ్‌ల్లో గోల్‌కీపర్‌గా వ్యవహరించాడు. ఇక ఘనాకు చెందిన మరో ఫుట్‌బాలర్ క్రిస్టియన్ అట్సూ మాత్రం ప్రాణాలతో బయటపడినట్లు టర్కిష్ ఫుట్‌బాల్ సూపర్ లీగ్ క్లబ్ పేర్కొంది.



## రేవంత్ రెడ్డిపై డిజిపికి బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి8:** తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు,పార్లమెంట్ సభ్యుడు రేవంత్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.బుధవారం ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, టి.రవీందర్‌రావు, ఎల్.రమణ,తాతా మధు, శంభీపూర్ రాజు, దండె విఠల్ కలిసి డిజిపి కార్యాలయానికి వెళ్లి డిజిపిని కలిశారు. రేవంత్‌రెడ్డి మంగళవారం పాదయాత్రలో ముఖ్యమంత్రి పరిపాలనా కార్యాలయం,నివాసాన్ని గ్రైనేడ్స్ పెట్టి పేల్చివేయాల్సిందిగా కోరడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. చట్ట సభల్లో సభ్యుడిగాఉండి అధికారభవనాలను కూల్చివేయాల్సిందిగా కోరడమంటే, ఖచ్చితంగా ఇది చట్టవ్యతిరేక చర్యగా భావించాలని కోరారు. రేవంత్ ప్రసంగాన్ని పరిశీలించి చట్టపరమైన చర్యలవెంటనే తీసుకోవాలని డిజిపిని కోరారు.

## పోలీసు నియామక మండలి మరో కీలక నిర్ణయం

### ఒక సెంటీమీటర్ అంతకంటే తక్కువ ఎత్తు కలిగిన అభ్యర్థులకు మరో అవకాశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** పోలీసునియామక మండలి మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే అర్హత పరీక్షలో తప్పుడు ప్రశ్నల కారణంగా ఉత్తీర్ణత సాధించలేక పోయిన వారికి మార్కులు కలిపి వారికి మరోసారి దేహదారుఢ్య, క్రీడాంశాల పోటీలు నిర్వహించేందుకు నిర్ణయించడం తెలిసిందే. కాగా తాజాగా అభ్యర్థుల ఎత్తు కొలతలో డిజిటల్ పద్దతి వల్ల తాము అర్హత కోల్పోయామని పలువురు హైకోర్టును ఆశ్రయించారు. ఒక సెంటీమీటర్ అంత కంటే తక్కువ ఎత్తు కారణంగా పిఎంటి, పిఈటి పరీక్షల్లో అర్హత సాధించలేకపోయిన అభ్యర్థులకు మరో అవకాశం ఇచ్చారు. వీరికి అంబర్‌పేట్‌లోని సిపిఎల్ (గ్రౌండ్స్)తోపాటు కొండాపూర్‌లోని టిఎస్ఎస్‌పి ఎనిమిదవ బెటాలియన్‌లో మరోసారి ఎత్తు కొలతలు పోలీసు నియామక మండలి స్వీయ పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. ఇందుకోసం గతంలో అర్హత సాధించలేక పోయిన అభ్యర్థులు ఫిబ్రవరి 10వ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి 12వ తేదీ ఫిబ్రవరి రాత్రి ఎనిమిది గంటల వరకు పోలీసు నియామక మండలి వెబ్‌సైట్‌లో లాగిన్ చేసేందుకు అవకాశం కల్పించారు. ఇలా లాగిన్ అయిన అభ్యర్థుల దరఖాస్తులను పూర్తి చేసిన తరువాత అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకునే వీలు కల్పించారు. ఈ విషయంలో ఎలాంటి వ్యక్తిగత దరఖాస్తులను అనుమతించేది లేదని నియామక మండలి బుధవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.

## సిటీ కొత్వాల్ సహా నలుగురిపై హైకోర్టులో పిటిషన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** సిటీ కొత్వాల్ ఆనంద్‌పై హైకోర్టులో బుధవారం నాడు కంటెప్ట్ ఆఫ్ కోర్టు పిటిషన్ దాఖలయ్యింది. ఆనంద్‌తో పాటు సైఫాబాద్ పోలీసులపై కూడా ఈ పిటిషన్ దాఖలయ్యింది. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. వారం రోజుల క్రితం అసెంబ్లీ ముట్టడి లో భాగంగా తనను అక్రమంగా అరెస్టు చేశారని, తనకు నిబంధనల ప్రకారం 41 సిఆర్‌పిసి నోటీసు ఇవ్వకుండా నిర్బంధించారని వెంకట్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అరెస్టుకు ముందు నోటీసు ఇవ్వాలని సుప్రీం కోర్టు నిబంధనలు వున్నా పోలీసులు దీనికి భిన్నంగా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. ఇందుకుగాను సిటీ కొత్వాల్ ఆనంద్‌తో పాటు సైఫాబాద్ ఎసిపి, ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఎస్ఐపై చర్యలు తీసు కోవాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. కాగా వెంకట్ పిటిషనను హైకోర్టు విచారణకు స్వీకరించింది.

## రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

### దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

### ప్రజల మనోభావాలు దెబ్బ తీస్తే సహించేది లేదు

**బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్**

**ములుగు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలు పరిపాలన భవనమైన ప్రగతి భవన్ ను నక్సలైట్లు కూల్చివేయాలని బహిరంగంగా మాట్లాడిన టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి బేషరతుగా తెలంగాణ ప్రజలు క్షమాపణ




చెప్పాలని బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పాదయాత్ర ఎవరైనా చేసుకోవచ్చునని, అయితే అసత్యపు మాటలతో చౌకబారు విమర్శలు చేస్తే, ప్రజల మనోభావాలను దెబ్బతీస్తే సహించేది లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, జడ్పీటీసీ సకినాల భవాని, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మల్క రమేష్, పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, వివిధ మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, పీఏసీఎస్ చైర్మన్‌లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్‌లోపు మన ఊరు- మనబడి మొదటి విడత పూర్తి

### రూ.30 లక్షల కంటే ఎక్కువ విలువ పనులు కూడా ఎస్ఎంసీలకే: శాసనమండలిలో విద్యా మంత్రి సబిత

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు- మన బడి మొదటి విడత పనులను జూన్ లోపు పూర్తి చేయనున్నట్లు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శాసనమండలిలో ప్రకటించారు. రూ. 30 లక్షల కంటే ఎక్కువ విలువ ఉన్న పనులకు కూడా టెండర్‌దారులు రావడం లేదని.. ఈ నేపథ్యంలో వాటిని కూడా స్కూల్ మేనేజ్‌మెంట్లకు ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు మంత్రి తెలిపారు. శాసనమండలి సమావేశాలు బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగానే ప్రశ్నోత్తరాలను చేపడుతున్నట్లు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. ప్రశ్నోత్తరాలు ప్రారంభం కాగానే మన ఊరు- మన బడి, మన బస్తీ- మన బడి కార్యక్రమం పురోగతి ఎంత వరకు జరిగిందని ఎమ్మెల్సీలు తాతా మధుసూదన్, సేరి సుభాష్‌రెడ్డి, తక్కెల్లపల్లి రవీందర్ రావు ప్రశ్నించారు. ప్రశ్నకు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమాధానమిస్తూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 12 రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తూ మన ఊరు- మన బడి.. మన బస్తీ- మన బడి కార్యక్రమాన్ని రూపొందించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 26,065 ప్రభుత్వ పాఠశాలల్లోలన 3 విడతల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. మొదటి విడతలో 9123 పాఠశాలను ఎంపిక చేసినట్లు మంత్రి చెప్పారు. ఇందుకోసం రూ. 3497.62 కోట్లను కేటాయించి నట్లు తెలిపారు. మొత్తం స్కూల్స్‌లో సదుపాయాల కోసం రూ.7289.54 కోట్లను కేటాయించినట్లు చెప్పారు. మొదటి విడతలో చేపట్టిన స్కూల్స్‌లో ఇప్పటికే 1200 స్కూల్స్‌లో పనులు పూర్తయి ప్రారంభించినట్లు తెలిపారు. మిగలిన వాటిలో జూన్ లోపు అన్ని పనులు పూర్తి చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. అలాగే మన ఊరు- మన బడి పనుల కోసం రూ. 30 లక్షల కంటే ఎక్కువ విలువ ఉన్న వాటిని మాత్రమే టెండర్ల ద్వారా పిలుస్తున్నామని, అయితే వాటిలో కూడా కొన్నింటికి టెండర్లు రావడం లేదన్నారు. ఈ నేపథ్యంలో రూ. 30లక్షల కంటే ఎక్కువ వాటికి టెండర్లు రాని ప్రాంతాల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలకే ఆ పనులను అప్పగించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిపారు. దీనిపై త్వరలో నిర్ణయం తీసుకుని జూన్ లోపు మొదటి విడత పనులను పూర్తి చేస్తామని మంత్రి సభలో ప్రకటించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల కోసం ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందని సభ్యుడు ఎంఎస్ ప్రభాకరరావు ప్రశ్నించారు. ఇందుకు హోం శాఖ మంత్రి మహమూద్ అలీ సమాధానమిస్తూ రాష్ట్రంలో 2013 టీఎస్ ప్రజాభద్రత(చర్యలు) అమలు చట్టం పరిధిలోపు సీసీటీవీ నిఘా కెమెరా ప్రాజెక్టు ద్వారా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన కూడళ్లు, రోడ్లు, నేర ప్రభావిత ప్రాంతాలు, సంస్థలు తదితర వాటి దగ్గర సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు తరువాత నేరాల సంఖ్య తగ్గిందని హోం మంత్రి సభకు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధ్వర్యంలో ఎంత మేరకు ధాన్యం కొనుగోలు చేశారని పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. కొవిడ్ మహమ్మారి ఉన్న సమయంలోనూ ధాన్యం సేకరణ చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి సభకు తెలిపారు. 2020-21 రబీలో 51.71 లక్షల ఎకరాల్లో సాగు చేయగా 2021-22 రబీలో 35.82 లక్షల ఎకరాలకు తగ్గిందన్నారు. తద్వారా ఉత్పత్తి 122.20 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 77.72 లక్షల మెట్రిక్ టన్నుల తగ్గిందన్నారు. 2022-23 యాసంగిలో వరి ఉత్పత్తి వివరాల అంచనాను, రాష్ట్రం సేకరించే వరి పరిమాణం అంచనాను కేంద్రం ప్రభుత్వం కోరిందని మంత్రి సభకు తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్రం పాత్ర ఏమాత్రం ఉండదని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వమే పౌరసరఫరాల శాఖ నేతృత్వంలో ధాన్యం కొనుగోలు చేసి వారికి డబ్బులను సైతం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం దయా దాక్షిణ్యలపై లేదని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు చేసిన ఖర్చులను కూడా కేంద్రం ఎప్పుడు ఇస్తుందో.. అప్పటి వరకు ఎదురు చూడాల్సి ఉంటుంది. ఇప్పటికీ కూడా రూ. 370 కోట్లు కేంద్రం నుంచి రావల్సి ఉందన్నారు. రాష్ట్రంలో ఆసరా పెన్షన్ల కోసం వయోపరిమితిని 57 సంవత్సరాలకు తగ్గించిన తరువాత ఎంత మంది దరఖాస్తు చేసుకున్నారు.. ప్రస్తుత ఆసరా పెన్షన్ల వివరాలేమిటని సభ్యులు సయ్యద్ అమీనుల్ హసన్ జాఫ్రీ, మీర్జా రియాజుల్ హాసన్ ఎఫెండీ ప్రశ్నించారు. ఇందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు సమాధానం ఇస్తూ.. ఆసరా పెన్షన్‌కు వయో పరిమితిని 65 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాలకు తగ్గించినట్లు తెలిపారు. వయోపరిమితి తగ్గించడానికి ముందు 68,232 దరఖాస్తులు వచ్చాయని.. వయో పరిమితిని తగ్గించిన తరువాత 8,11,817 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తులను ప్రాసెస్ చేయగా 6,05,018 మంది అర్హులుగా తేలారని మంత్రి చెప్పారు. ప్రశ్నోత్తరాలు ముగిసిన తరువాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనమండలి సభ్యులుగా పనిచేసి ఇటీవల మరణించిన సభ్యులు వలిచేల జగపతి రావు, జస్టిస్ ఏ సీతారాం రెడ్డిలకు సభ సంతాపం తెలుపుతున్నట్లు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. 2 నిమిషాల పాటు సభ్యులు మౌనం పాటించారు. సభలో వీఆర్‌ఏల సమస్యలపై చర్చించాలని కాంగ్రెస్ సభ్యుడు జీవన్‌రెడ్డి వాయిదా తీర్మానం ఇవ్వగా తీర్మానంపై చర్చకు నిరాకరిస్తున్నట్టు ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు.



# రాజకీయ రంగంలో బిసిల ప్రాతినిధ్యం 14శాతమే

### ఎస్సీ,ఎస్టీలకు రాజకీయ రిజర్వేషన్లు పెట్టి, బిసిలకు ఎందుకుపెట్టరు: జంతర్ మంతర్ ధర్నాలో ఆర్.కృష్ణయ్య ఫైర్



ధర్నాలో అభివాదం చేస్తున్న ఎంపిలు ,ఆర్.కృష్ణయ్య,బడుగుల లింగయ్యయాదవ్ తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా రాజకీయ రంగంలో బిసిల ప్రాతినిధ్యం 14శాతం దాటలేదని ఇటీవల కేంద్రప్రభుత్వం సేకరించిన గణాంకాల ద్వారా తెలిసిందని కేంద్రమంత్రి వర్గంలో రాష్ట్ర మంత్రివర్గాల్లో, లోక్‌సభ, రాజ్యసభ, అసెంబ్లీ ,కౌన్సిల్‌లలో 75సంవత్సరాల బిసిల ప్రాతినిథ్యంపై సర్వే చేస్తే 14శాతం దాటలేదని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు బుధవారం పార్లమెంట్ బిసిపెట్టాలని, బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. దీనికి పలు వురు టిఆర్ఎస్ ఎంపిలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసిల ప్రాతినిథ్యం 14శాతం దాటలేదంటే బిసిలకు ఎంత అన్యాయం జరుగుతుందో తెలుస్తుందన్నారు. విద్యా,ఉద్యోగ రిజర్వేషన్లు ఉన్నప్పటికీ రాజకీయ రిజర్వేషన్లు పెట్టలేదని ఎస్సీ,ఎస్టీలకుప రాజకీయ రిజర్వేషన్లు పెట్టి బిసిలకు ఎందుకు పెట్టరని ప్రశ్నించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బిసిలను కులాలవారిగా విభజించి పాలిస్తూ ఆయా సామాజిక వర్గాలను అణచివేస్తున్నాయని మండిపడ్డారు. దేశంలో 29రాష్ట్రాల్లో 16రాష్ట్రాలల్లో ఒక్క పార్లమెంట్ సభ్యుడు కూడా బిసిలేదని, మొత్తం లోక్‌సభ 545మంది సభ్యుల్లో కేవలం 96మందే ఉన్నారన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో 119మంది ఎమ్మెల్యేలు ఉంటే ..బిసిలు కేవలం 22మాత్రమే ఉన్నారని 33జిల్లాల్లో 20జిల్లాల్లో ఒక్క బిసి ఎమ్మెల్యే కూడా లేరన్నారు. రాష్ట్రంలో 129బిసి కులాలు ఉండగా 120కులాలు ఇప్పటివరకు అసెంబ్లీ గడప తొక్కలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 175మంది ఎమ్మెల్యేలు ఉంటే కేవలం 38మంది మాత్రమే బిసిలు ఉన్నారన్నారు. ఇంత తక్కువ ప్రాతినిథ్యం ఉంటే అది ప్రజాస్వామ్యం ఎలా అవుతుందని ఆయా ప్రభుత్వాలను ప్రశ్నించారు. కావున దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వం బిసిల కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిర్వేషన్లు కల్పించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, తెలంగాణ కన్వీనర్ లాల్‌కృష్ణ, ఏపీ కన్వీనర్ నరేష్ నాయత్వంలో జరగగా ఢిల్లీ అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్ సమన్వయం చేశారు. ఈ సమావేశంలో బిసి నాయకులు రాజ్‌కుమార్, గుజ్జసత్యం, భూపేష్‌సాగర్, నీల వెంకటేష్, వెంకన్నగౌడ్, మారేష్, వరప్రసాద్, నాని, పితాని ప్రసాద్, వేముల రామకృష్ణ, నందగోపాల్, హనుమయ్య , కృష్ణమాచారి, రెడ్డిమళ్ల బెల్లం మాధవి , శరత్ ,ఆది మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే బిఆర్ఎస్ లక్ష్యం: బిఆర్ఎస్ ఎమ్మెల్యే బాలరాజు

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. పేద ప్రజల ఆరాధ్య దైవం ముఖ్యమంత్రి కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. శాసన సభలో బుధవారం బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు కృషిచేస్తుంటే వాటిని ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో 90 శాతం మేర ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. అయితే ప్రతిపక్షాలు మాత్రం బడ్జెట్ కేటాయింపులు ఖర్చు చేయడం లేదని ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోస్తుండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ఉద్ధరణ, పేదల న్యాయం చేయవద్దని ప్రతిపక్షాలు ప్రయత్నం చేస్తున్నాయన్నారు. రుణాలను నిలుపుదల చేయడం దుర్మార్గమన్నారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు, కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకుండా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ వ్యామోహంతో పాదయాత్రలు చేస్తున్నారని విమర్శించారు. విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రప్రభుత్వాన్ని ఇబ్బందుల పాల్జేస్తున్నారని అభ్యం తరం వ్యక్తం చేశారు. ప్రగతి భవనం బాంబులు పెట్టి పేల్చండని సంఘ వ్యతిరేక కార్యకాపాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. మోడీ రాజ్యాంగం రావాలని చూస్తున్నారన్నారు. ఎమ్మెల్యేల హక్కులు కాలరాచే విధంగా ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు.



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న కుసుమ జగదీశ్వర్

## రేవంత్ రెడ్డి! ప్రగతి భవన్ కూల్చే దమ్ముందా నీకు

### కళ్లు మసకబారితే కంటి వెలుగులో చూపించుకో

**బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్**

**ములుగు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** సంక్షేమ పాలనకు ఆనవాలు ప్రగతి భవన్ అని, ప్రగతి భవన్‌ను కూల్చే దమ్ము నీకుందా అని ములుగు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ములుగులో జడ్పీ చైర్మన్ బుధవారం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు గడ్డపై ఉండి రాష్ట్ర అభివృద్ధిని విమర్శించడం కళ్లు లేని కబోది లక్షణమని, ములుగు జిల్లాలో అభివృద్ధి చెందిన టూరిజం ఒక వైపు, ములుగు జిల్లాలో ఆదివాసీ ప్రజలకోసం ఏర్పాటు చేయబడ్డ మెడికల్ కాలేజీ, నర్సింగ్ కళాశాల, స్థలం కేటాయించబడ్డ గిరిజన యూనివర్సిటీ వంటి అభివృద్ధి రేవంత్‌కు కనిపించడం లేదా అని అన్నారు.సిఎం కేసిఆర్ చేసిన అభివృద్ధి రేవంత్ రెడ్డికి కనిపించకపోతే కంటి వెలుగు ప్రోగ్రాంలో పరీక్షలు చేయించుకోవాలని ఆయన ఎద్దేవా చేశారు. ములుగు జిల్లా లో జరుగుతున్న అభివృద్ధి మీ సీతక్క మీకు చెప్పలేదా అని ఆయన ప్రశ్నించారు. రాజకీయాలకతీతంగా రాగద్వేశాలు లేకుండా దళిత బంధు ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్కకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన విషయం ఒక్కసారి అడిగి తెలుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడం మీ వల్ల కాదని, మహానేత ముఖ్యమంత్రి కేసిఆర్ తమకు నేర్పిన సహనాన్ని పరీక్షించొద్దని జడ్పీ చైర్మన్ హెచ్చరించారు. ఇకనైన చిల్లర రాజకీయాలు, ఆరోపణలు మానుకోవాలని ఆయన రేవంత్ రెడ్డికి హితవు పలికారు. ఈ విలేకరులు సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, ములుగు జడ్పీటీసీ సకినాల భవానీ, ములుగు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాంనాయక్, ములుగు పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, కోగిల మహేష్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పాపా పాల్గొన్నారు.

# విపక్షాలవి దిక్కుమాలిన,దివాళా రాజకీయాలు



### రాష్ట్రం పట్ల కక్షతో కేంద్రం

### ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధిని అడ్డుకోలేరు


### అసెంబ్లీలో బిజెపి, కాంగ్రెస్‌లపై ఆర్థిక మంత్రి మండిపాటు

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** బిజెపి, కాంగ్రెస్ పార్టీలు దిక్కుమాలిన, దివాళాకోరు రాజకీయాలు చేస్తున్నాయని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో బడ్జెపై జరిగిన చర్చకు బుధవారం సమాధానమిస్తూ ప్రతిపక్షాలపై మండిపడ్డారు. నల్లచట్టాలను వ్యతిరేకించి, వాటిని రద్దు చేయించారని రైతులపై కేంద్రం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోంది. కిసాన్ పేరు కన్పిస్తే నిధుల్లో కోత పెడుతోంది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కింది. 750 మంది రైతులనఉ పొట్టన పెట్టుకున్న బిజెపి నాయకులు ఈ రోజు మాకు రైతుల గురించి సుద్దులు చెబుతున్నారు. కార్పొరేట్లకు 19 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసి, రైతులకు మాత్రం కోతలు పెడుతోంది. రైతులకు ఉపయోగపడేలా కల్లాలను నిర్మిస్తే నిధులు దుర్వినియోగం చేశారని 151 కోటన్ల రూపాయలను కట్టమన్న కేంద్రం వైఖరి ఏ విధంగా ఉందో అర్థమవుతోంది. ధనిక వర్గానికి వరాలు, పేదలు వాడే సిలిండరు, పెట్రోలుకు మాత్రం పెంచుతారు. మమ్మలను ఇది చేయలేదు అది చేయ లేదు అంటున్న తెలంగాణ బిజెపి నాయకులు రాష్ట్రం మీద ఏమాత్రం ప్రేమ ఉన్నా, రైతుల మీద ఏ మాత్రం దయ ఉన్నా రాష్ట్రానికి రావాల్సిన నిధులను తీసుకురండి. కాషాయం పార్టీలో చేరి ఆ కాషాయం తాగంగానే అంతా ఉల్టా పల్టా మాట్లాడుతున్నారు. మాది తాంత్రిక పాలన అని విమర్శిస్తున్నారు, కానీ ఫామ్ హౌస్‌లో చేసేది కపిల గోవుకు పూజలు. మీ పాలన తీరు యూనివర్సిటీలో చేతబడిని కోర్సు పెట్టారు. తంత్రాలైనా, కుతంత్రాలైనా బిజెపికి అలవాటు తప్ప మాకు కాదు. రాష్ట్రానికి బిజెపి చేసిన ద్రోహాల చిట్టా చాలా పెద్దది. కంటివెలుగు, రైతు బంధు, రైతు బీమా, కాళేశ్వరం, మిషఃషన్ భగీరథ తదితర ఎన్నో పథకాలను తీసుకొచ్చి ప్రభుత్వం మంచి పనులు చేస్తోంది. అయితే విపక్షాలు మాత్రం నిండు పున్నమిలో చందమామ వెలుగులు చూడాల్సింది పోయి ఆ చందమామ మీద ఉన్న మచ్చలు వెతికే ప్రయత్నాలు చేస్తున్నాయి. వెనుకటికి ఏం వంక అంటే ఏలువంక అన్న చందంగా బిజెపి, కాంగ్రెస్ పార్టీల తీరు ఉంది. ప్రతిపక్షాల మాటలు బడుగు, బలహీన వర్గాలు, గిరిజనులు, దళితులు, అగ్రవర్ణ పేదలకు ఏమీ చేయవద్దని ఆ పార్టీల మాటల్లో తెలుస్తోంది. దేశానికే ఆదర్శంగా మారిన తెలంగాణ ప్రగతి విపక్షాలకు కనపించడం లేదు. వారు నిస్సారమైన విమర్శలు చేస్తున్నారు తప్ప నిర్మాణాత్మకమైన ధోరణి లేదు. తెలంగాణ వచ్చినప్పటి నుండి కాంగ్రెస్, బిజెపి నాయకులు అంతా కవులు అయిపోయారు. కంటి పరీక్షలు చేయించుకుంటే ప్రగతి కనిపిస్తుంది. మొదటి బడ్జెట్ లో చెప్పిన థీమ్ సబ్‌కా సాత్, సబ్ కా వికాష్. కానీ జరిగింది ఏంటి? విపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రఅభివృద్ధిని మాత్రం అడ్డుకోలేరు. వీరి తీరుతెన్నులు అంతా దోఖానే. సంవత్సరానికి 2 కోటన్ల ఉద్యోగాలు దోఖా, అర్హులైన వారికి ఇళ్లుదోఖా, రైతుల ఆదాయం రెటట్టింపు దోఖా, నదుల అనుసంధానం దోఖా,ఇది బిజెపి విజయాలు.ఇక జిడిపిని మంటగలపడంలోను, 160 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేయడంలో, సెస్సుల రూపంలో అడ్డగోలుపన్నులు, సిలిండర్ ధరపెంచడంలో, పెట్రోల్ ధర పెంచ డంలో,పసిపిల్లలు తాగే పాల మీదకూడా జీఎస్టీ విధించడంలో, ప్రజా స్వామ్యంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలగొట్టడంలో, ప్రతిపక్షాలపై ఈడీ, సీబీఐ దాడులు చేయించడంలో, ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడంలో, ఆదానీ ఆస్తులు పెంచడంలో, మతపిచ్చి మంటలు రేపడంలో డబుల్ సక్సెస్ సాధించింది.


# పచ్చని కాపురంలో చిచ్చుపెట్టిన అదనపు కట్నం

### బాలకృష్ణ హత్య చేశాడని మృతురాలి తల్లిదండ్రుల ఆరోపణ

### మా కూతురును మాకు ప్రాణాలతో తెచ్చి ఇవ్వండి



మృతి చెందిన జ్యోతి



అనాదలైన చిన్నారులు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** బాలకృష్ణ, అతని కుటుంబ సభ్యులపై పోలీసులు 306 498ఎ, 3అండ్4 ఆక్ట్(డిపిఏ) కేసు లను నమోదు చేశారు.అన్యోన్యంగా సాగుతున్న పచ్చని కాపురంలో చిచ్చు ఎలా చేలారేగింది. వివరాల్లోకి వెళితే బాలకృష్ణ గతంలో కానిస్టేబుల్‌గా పని చేసేవాడు, తర్వాత సర్వీస్ కమిషన్ ఎగ్జామ్స్ రాసి నిర్మల్ కమిషనర్‌గా అపా యింట్ అయ్యాడు. తర్వాత గ్రేడ్ వన్ కమిషనర్‌గా పదోన్నతి పొంది మంచి ర్యాల మున్సిపల్ కమిషనర్‌గా కొనసాగుతున్నాడు. కమిషనర్‌గా పదొన్నతి పొందినప్పటి నుండి అదనపు కట్నం కోసం కుటుంబ సభ్యుల వేదింపులు మొదలయ్యాయి, ఐదు కోట్ల కట్నం కావాలని భర్త కూడ వేధించేవాడని, నీకంటే అందమైన భార్య దొరుకుతుందని మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నాడని పండగలకి అత్తా వారింటికి వెళ్ళినప్పుడు కూడా కుటుంబసభ్యులు వేధించే వారని తెలిపారు. ఇద్దరు పిల్లలు ఉండడంతో కాపురం పాడుచేసుకోవద్దని, నచ్చ చెప్పుకున్నామని కానీ మా కూతురు ప్రాణాలకు ముప్పని తెలుసుకోలేకపోయామని వాళ్ళు వాపోయారు. పెళ్లి సమయంలోనే మూడెకరాల వ్యవసాయ భూమి ఇచ్చామని బంధువులు తెలిపారు.మా చెల్లిని చంపి ఆత్మహత్య చిత్రీకరిస్తున్నాడని, జ్యోతి అన్నయ్య ఆరోపించాడు. **పిల్లల పరిస్థితి అగమ్య గోచరం** ఒకపక్క తల్లి చనువు చాలించడం, మరొపక్క తండ్రిపోలీస్ కస్టడీలో, పిల్లల ఆలనా పాలనా ఎవరు పట్టించుకుంటారో ఎవరు సంరక్షిస్తారో వారి పరిస్థితి హృదయ విదారకంగా ఉంది ఆ పసి హృద యాలు జరిగిన సంఘటన గురించి తెలుసుకోలేకపోతున్నాయి అమ్మ ఉందనే భావనలో ఉన్నారు. మంచి చదువు, హోదాలో ఉన్న బాలకృష్ణ ఇలాంటి తప్పుడు ఆలోచనలకు పాల్పడడం నమ్మశక్యంగా లేకపోయినా తల్లిదండ్రులు, బంధువులు చేసే ఆరోపణలకు ఉతమిచ్చే, వాట్సప్ మెసేజ్‌లు, కాల్ రికార్డ్స్ పరిశీలిస్తే తప్ప ఆయన మనస్తత్వం ఏమిటో తెలుస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బావిలో దూకి తల్లీకూతుళ్ల ఆత్మహత్య

### ప్రమాదం నుంచి బయటపడ్డ కుమారుడు

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ఆ తల్లికి ఏం కష్టం వచ్చిందో తెలియదు కాని నవ మాసాలు మోసి కనిన కన్న కూతురు కన్న కొడుకులను వ్యవసాయ బావిలోకి తోసేసి తాను సైతం బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలంలోని రాంతీర్థం గ్రామంలో బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఎస్ఐ వినయ్ కుమార్, గ్రామస్థులు కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తెనుగు తెనుగు మల్లేశం, తెనుగు పుణ్యమ్మలకు ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. మల్లేశం కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. బుధవారం మల్లేశం ఎప్పటి మాదిరిగా కర్ణాటకలోని బీదర్ పట్టణానికి కూలీ పనుల కోసం వెళ్లగా మధ్యాహ్నం తల్లి పుణ్యమ్మ తన కూతురు సంగీత (5వ తరగతి), కుమారుడు రమేశ్ (7)లను గ్రామ శివారులోని శంశర్‌కు చెందిన వ్యవసాయ బావిలో కూతరు, కొడుకును తోసేసి తాను సైతం బావిలోకి దూకేసింది. బావిలో పడ్డ కుమారుడు రమేశ్‌కు బావిలో దరి అందడంతో సురక్షితంగా ప్రమాదం నుంచి బయటపడ్డాడు. తల్లి. కూతుళ్లు ఇద్దరు బావిలోనే తిరిగిరాని లోకాలకు చేరిపోయారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు హద్నూర్ పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ వినయ్‌కుమార్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి గ్రామస్థుల సహకారంతో వ్యవసాయ బావిలో నుంచి తల్లికూతుళ్ల శవాలను వెలికి తీసి జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. తన సంతానంతో వ్యవసాయ బావిలోకి తల్లి ఎందుకు దూకిందో అని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.

# మద్యం తాగించి బాలికపై అత్యాచారం

### నిందితులను రిమాండ్‌కు తరలించిన పోలీసులు

**హైదరాబాద్ (చాంద్రాయణగుట్ట), 8 ఫిబ్రవరి, ప్రభాతవార్త;** బాలికకు మద్యం తాగించిన యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన ఛత్రినాక పోలీస్టేషన్ పరిధిలో ఆలస్యంపై వెలుగు చూసింది. నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండుకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాతబస్తీకి చెందిన ఓ బాలిక(15) ఈ నెల 4వ తేదీన మందులు కొనుగోలు చేయడానికి మెడికల్ దుకాణానికి వెళ్లింది. అక్కడే ఉన్న ఓ యువతి తక్కువ ధరకు మందులు ఇప్పిస్తానంటూ ఆ బాలికను పోలీస్టేషన్ సమీపంలో ఉన్న కందికల్‌గేట్ బోయిగూడలోని ఓ ఇంటికి తీసుకువెళ్ళింది. అప్పటికే అక్కడ ముగ్గురు యువకులు గంజాయి సేవించి మత్తులో ఊగుతున్నారు. అక్కడ బాలికకు హుక్కా పీల్పించారు. తరువాత కూల్‌డ్రింగ్‌లో మద్యం కలిపి తాగించారు. బాలికతో అసభ్యంగా ప్రవర్తించడంతో కేకలు వేసింది. బాలిక మత్తులోకి జారుకోగానే ఆ ముగ్గురు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు.

తప్పించుకొని ఇంటికి వచ్చిన బాలిక తన తల్లికి విషయం చెప్పటంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. అత్యాచారం చేసి గుంటూరుకు పారిపోయిన నిందితులను అదుపులోకి తీసుకొని వారికి సహకరించిన మరో ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

# దేశంలో వామపక్ష తీవ్రవాద హింస 76 శాతంమేర తగ్గింది: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** వామపక్ష తీవ్రవాద సంబంధిత హింస దశాబ్ద కాలంలో( 2010తో పోలిస్తే 2022లో) 76 శాతంమేర తగ్గిందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తెలిపారు. మూడంచెల వ్యూహంతో వామపక్ష తీవ్రవాదాన్ని రూపు మాపేందుకు చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. బాధిత రాష్ట్రాల మధ్య సమన్వయంతో, అభివృద్ధిలో ప్రజల్ని భాగస్వాముల్ని చేస్తున్నామని పేర్కొన్నారు. వామపక్ష తీవ్రవాదంపై ఏర్పాటైన పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీ సమావేశంలో అమిత్‌షా ఈ వివరాల్ని వెల్లడించారు.

## సీనియర్ ఎడిటర్ ఎబికె ప్రసాద్‌కు రాజారామ్‌మోహన్‌రాయ్ పురస్కారం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి8:** జర్నలిజం రంగంలో అత్యుత్తమమైన సేవలు అందించినందుకు ప్రతిష్ఠాత్మకమైన రాజా రామ మోహన్‌రాయ్ అవార్డుకు డాక్టర్ ఏబికె ప్రసాద్‌ను ఎంపిక చేసినట్లు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఏబికెగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ అన్నే భవానీ కోటేశ్వర ప్రసాద్ పాత్రికేయ రంగంలో 75 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగియున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెలువడిన ప్రధాన పత్రికలకు సంపాదకులుగా పనిచేసిన అరుదైన గౌరవం వీరికి దక్కింది. 2004-09 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాష సంఘం అధ్యక్షులుగా కూడా ఏబికె పనిచేశారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్‌పర్సన్ జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ నేతృత్వంలోని కమిటీ ఈ అవార్డును ప్రకటించింది. ఫిబ్రవరి 28న డిప్యూటీ స్పీకర్ హాల్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా, రఫీ మార్గ్, ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు ప్రధానోత్సవం జరుగుతుంది.

## బంగారు తెలంగాణను బార్ల..బీర్ల తెలంగాణగా మార్చిన కెసిఆర్

### బహిరంగసభలో వైఎస్‌ఆర్ టీపీ అధ్యక్షురాలు షర్మిళ



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి8 ప్రభాతవార్త :** రాష్ట్రంలో సీఎం కేసీఆర్, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజయ్య ఇద్దరూ 420లు అని వైఎస్‌ఆర్ టీపీ అధ్యక్షురాలు షర్మిళ విమర్శించారు. షర్మిళ చేపట్టిన పాద యాత్రలో భాగంగా బుధవారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నమిలిగొండ గ్రామం చేరుకుని డివిజన్‌కేంద్రంలోని గాంధీ చౌరస్తావద్ద సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్‌ఆర్ మృతిచెంది 14సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా ప్రజలకు గుర్తున్నాడంటే ఆయన ప్రవేశపెట్టిన పథకాలే కారణం అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంకు ఒక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఉన్నారు కదా డబుల్ అభివృద్ధి జరగాలి కదా జరిగిందా లేదు గుండు సున్నా అన్నారు. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి విద్యాశాఖమంత్రిగా ఉన్నప్పుడు ఒక్క డిగ్రీ కళాశాల తీసుకురాలేదని విమ ర్శించారు. తాటికొండ రాజయ్య రాసలీలలు.. కడియం శ్రీహరి ఎన్‌కౌంటర్లు అని తిట్టుకోవడం తప్ప నియోజకవర్గంలో అభివృద్ధి మాత్రం శూన్యం మన్నారు. కడియం శ్రీహరి ప్రెస్‌మీట్ పెట్టి ఉచిత సలహాలు ఇస్తున్నాడు ఇన్ని సంవత్సరాలు మంత్రిగా ఉండి ఏమి అభివృద్ధి చేశారని... తెలంగాణ ఉద్యమ ద్రోహి కడియం శ్రీహరి అని విమర్శించారు. తమ పార్టీ అధికారం లోకి వస్తే అర్హులందరికి పెన్షన్, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ ఆరోగ్యశ్రీ పథకాలను తీసుకొస్తానన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని, రైతుకూలీలను ఆదుకుంటామని, ఇండ్లులేని వారికి ఇండ్లు కట్టిస్తామని, ఉద్యో గాలకోసం సీఎం అయ్యాక మొదటి సంతకం పెడతానని చెప్పారు. కార్యక్ర మంలో ప్రముఖ గాయకుడు పార్టీ నాయకులు ఏపూరి సోమన్న, జనగామ జిల్లా అధ్యక్షులుగౌరబోయిన సమ్మ య్య, శాంతికుమార్, నియోజకవర్గ అధ్యక్షులు సంఘాల ఇర్మియా, టేకుమట్ల విష్ణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచరణ సాధ్యం కాని, అంకెల గారడీ బడ్జెట్

### రూ.4.86లక్షల కోట్లకు రూ.35వేల కోట్ల వడ్డీలు

### ఇదేనా రాష్ట్ర ప్రగతి?: బిజెపి సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** రాష్ట్ర బడ్జెట్ ఆచరణ సాధ్యం కాదని, ఊహాజనితమైందని బిజెపి సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి విమర్శించారు. బుధవారం రాష్ట్ర బడ్జెట్‌పై ఒకపత్రికా ప్రకటన విడుదలచేశారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న రాష్ట్రబడ్జెట్‌లో ఎవరిని ఉత్సాహపరచలేదన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో పన్నుల ద్వారా ప్రభుత్వానికి సొంత ఆదాయాన్ని రూ.1.31లక్షల కోట్లు అంచనా వేయగా, రూ.2.90లక్షల కోట్లుగా అంచనావేశారని, రూ.1.59లక్షల లోటును ప్రభుత్వం ఎలా భర్తీ చేస్తుందో తెలుపాలన్నారు. అవాస్తవికమైన సెంట్రల్ గ్రాంట్లు, రుణాలు, ఎక్సైజ్‌లాబీ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ ద్వారా వచ్చే ఆదాయం, ప్రభుత్వ భూములను విక్రయించడం ద్వారా అంతరాన్ని తగ్గించానికి ప్రభుత్వం ఆధారపడి ఉందని స్పష్టమైందన్నారు. ఇది దివాలా తప్ప మరొకటి లేదన్నారు. ప్రభుత్వం నేడు, కార్పోరేషన్ల ద్వారా తీసుకున్న మొత్తం రుణాలు. 4.86 లక్షల కోట్లుఅని, ఈఆర్థిక సంవత్సరంలో వచ్చే,అసలు చెల్లింపులు రూ. 35,013కోట్లుకేటాయించారని,అంటేపరిస్థితిఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు.

## హుండీపై ఉన్న ధ్యాస ఆలయాల అభివృద్ధిపై లేదు

### నమో మిషన్ వందే గోమాతరం నేషనల్ ప్రెసిడెంట్ పెరక సురేష్

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** ప్రభుత్వాలకు హిందూ దేవాలయాల్లోని హుండీ ద్వారా వచ్చే ఆదాయంపై ఉన్న ధ్యాస ఆలయాల అభివృద్ధిపై ఉండటం లేదని వరల్డ్ హిందూ లయన్స్, నమో మిషన్ వందే గోమాతరం నేషనల్ ప్రెసిడెంట్ పెరక సురేష్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి హిందూ దేవాలయాల్లోని పూజారులకు ప్రభుత్వమే రూ.10వేల రూపాయిల వేతనాలను చెల్లించాలని, వారి పిల్లలకు ఉచిత విద్యుత్తును అందించాలన్నారు. దేవాలయాలకు ఉచితంగా విద్యుత్తును అందించాలన్నారు. ప్రభుత్వాలు స్పందించకపోతే దేశ వ్యాప్తంగా ఆందోళన చేపడతామన్నారు. ఢిల్లీలోని చాందినీ చౌక్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీలు మనోజ్ తివారీ, రాంవీర్ సింగ్, విధురి, బిజెపి ఢిల్లీ స్టేట్ ప్రెసిడెంట్ కిశోర్‌దాస్, ఆచార్యమహా, మహంత్ ధీరసీర్, పూరి మహారాజ్, మహంత్ సతీష్‌దాస్, బోలగిరి, అజబ్‌దాస్‌లు పాల్గొన్నారు.

## హోంసైన్స్‌ను కమ్యూనిటీ సైన్స్‌గా మార్పు

**హైదరాబాద్,ఫిబ్రవరి 8 ప్రభాతవార్తం:** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ఉదయం ప్రారంభం అయ్యాయి. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన సమావేశాలు మొదలయ్యాయి. సమావేశాలు ప్రారంభం కాగానే మాజీ ఎమ్మెల్యేలు మందాడి సత్యనారాయణరెడ్డి, జగపతిరావు, రుద్రమదేవి మృతికి సభ సంతాపం తెలిపింది. వారు చేసిన సేవలను స్పీకర్ సభ ముందుకు ఉంచారు. అదేవిధంగా ప్రొ.జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్ట సవరణ బిల్లును మంత్రి నిరంజన్‌రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. హోంసైన్స్ కోర్సు పేరును కమ్యూనిటీ సైన్స్‌గా మార్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బిఎస్సీ, అగ్రికల్చర్, హార్టికల్చర్ కోర్సులను అనుబంధ గుర్తింపు ఇచ్చే అధికారం యూనివర్సిటీకి ఇస్తూ చట్ట సవరణ చేసింది. ఆ తరువాత సిఎల్‌పి నేత ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను స్పీకర్ తిరస్కరించారు. ఆ తరువాత 2023-24 బడ్జెట్‌ను ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసి మొదలు పెట్టాలని స్పీకర్ కోరారు.

## బడ్జెట్ లెక్కలు వాస్తవాలకు దగ్గరగా లేవు

### సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** రెవెన్యూ వసూళ్ళ 2,16,506 కోట్లు కేటాయించారని, స్వీయ పన్నుల రాబడి ద్వారా రూ.1.31లక్షల కోట్లు వెల్లించారని, గత బడ్జెట్ కేటాయింపుల కంటే సుమారు రూ.40వేల కోట్లు అదనంగా పన్నుల రాబడి పెరుగుతుందని అంచనా చూపిస్తున్నారు, పన్నుల రాబడి ఆదాయం పెరగడానికి ఏమైనా పన్నులు వేస్తారా? పెంచబోతున్నారా? పన్నుల రాబడి ఆదాయం ఎట్లా పెరుగుతుందని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క ప్రశ్నించారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ కింద రూ.41,259.17కోట్లు చూపెట్టగా, కేంద్ర పన్నుల్లో వాటా కింద రూ. 21,470కోట్లు చూపించారని, కానీ కేంద్రం ప్రతి యేడాది కూడా గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ కింద రూ.8నుంచి 10వేల కోట్లు ఇస్తుందని, అంటే ఇందులో రూ. 30వేల కోట్లు అంటే రూ.70వేల కోట్ల బడ్జెట్ ఎక్కువ చూపించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత తలసరి ఆదాయం రూ.1,40,840 కోట్ల నుంచి 2023-24 నాటికి 3,17,115 లక్షల రూపాయల తలసరి ఆదా యం పెరిగిందని గొప్పలు చెబుతున్నారని, పేదప్రజల ఆదాయం పెరిగిందా? సంపన్నుల ఆదాయం పెరిగిందంటే సంపన్నుల ఆదాయం పెరిగిందన్నారు.

## రూ.10లక్షల కోట్ల ప్రజాధనం ఆవిరైనా మాట్లాడని ప్రధాని అవసరమా?

### సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీతో అదానీ వ్యవహారంపై విచారణ జరిపించాలి: కవిత డిమాండ్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి8:** హిండెన్ బర్గ్ నివేదిక విడుదలైన 10 రోజుల్లో.... అదాని ప్రపంచంలోని ధనవంతుల జాబితాలో 2వ స్థానం నుంచి 22వ స్థానానికి పడిపోయారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జాయింట్ పార్లమెంటరీ కమిటీ లేదా సుప్రీంకోర్టు జడ్జీతో అదానీ వ్యవహారంపై విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని ఆమె డిమాండ్ చేశారు. అదానీ సంస్థ అనేక ప్రభుత్వ రంగ సంస్థల నుంచి అప్పులు తీసుకోవడంతో పాటు, ఎల్ఐసి అదానీ గ్రూప్‌లో రూ.80వేల కోట్లు పెట్టుబడి పెట్టిందన్నారు. ఎస్‌బిఐ నుంచి రూ.27వేల కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి రూ.5380 కోట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ.7వేల కోట్లు, ఇలా ఏడు జాతీయ బ్యాంకులు అదానీ సంస్థల్లో పెట్టుబడులు పెట్టాయన్నారు. హిండెన్ బర్గ్ నివేదిక తర్వాత అదానీ సంస్థల షేర్లు 51శాతం పడిపోగా, ఎల్ఐసి రూ.18వేల కోట్లు నష్టపోయిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. చిరుద్యోగులు, మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ప్రజలు ఎల్ఐసీ షేర్లు కొని అదానీ సంస్థ కారణంగా తీవ్రంగా నష్టపోయారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. అదానీ సంస్థల కారణంగా ఎల్ఐసి, ఎస్‌బిఐ లాంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలు నష్టపోతున్నా ప్రధానమంత్రి మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ఆమె ప్రశ్నించారు. అదానీ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి విచారించాలని రాష్ట్రపతి ప్రసంగాన్ని బిఆర్ఎస్ ఎంపీలు బహిష్కరించడం, మోదీ ప్రసంగం సమయంలో వాకౌట్ చేయడంతో పాటు పార్లమెంట్‌లో ప్రతి రోజు నిరసన తెలిపారని పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగం ధన్యవాద తీర్మానంపై గంటన్నర మాట్లాడిన ప్రధాని మోడీ, ఒక్కసారి కూడా అదానీ విషయం ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. పది లక్షల కోట్ల రూపాయల ప్రజాధనం ఆవిరైనా మాట్లాడని ప్రధాని మనకు అవసరమా అని ఆలోచించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మోడీకి ప్రజలపై పట్టింపు లేదని, తన మిత్రులైన పారిశ్రామిక వేత్తలపైనే ఎక్కువ పట్టింపు ఉందనే విషయం ప్రధాని ప్రసంగంలో తేటతెల్లమైందని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన రైతుబంధు పథకాన్ని కాపీకొట్టి కేంద్ర ప్రభుత్వం పిఎం కెసాన్ పథకాన్ని ప్రారంభించిందని, మొదటి ఏడాది 11 కోట్ల 84లక్షల మంది రైతులకు రూ.6వేలు చొప్పున ఇచ్చి, రెండో ఏడాది 9 కోట్ల 30లక్షల రైతులు, ఆ తర్వాత ఏడాది 9 కోట్ల రైతులు, ఆ తర్వాత ఏడున్నర కోట్ల మంది రైతులు, ఈ ఏడాది 3కోట్ల 87లక్షల మంది రైతులకు మాత్రమే ఇచ్చిందన్నారు. జగిత్యాల జిల్లా నుంచి అకారణంగా 50వేల మంద రైతులను, నిజామాబాద్ నుంచి 60వేల రైతులను పిఎం కిసాన్ పథకం నుంచి తొలగించారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కానీ, ప్రధాని మోదీ ఈ రోజు ప్రసంగంలో ఈ ఏడాది కూడా 11 కోట్ల మంది రైతులు పిఎం కిసాన్ పథకం అమలు చేశామని నిండు సభలో అబద్దాలు చెప్పారని విమర్శలు గుప్పించారు.

## తన మంత్రిత్వశాఖ పేరు కూడా తప్పులు లేకుండా రాయలేని ఎర్రబెల్లి మంత్రి అయ్యాడు

### విద్యావంతుడు రసమయి మూలకు పడ్డారు

### ఇది కెసిఆర్ పాలనతీరు: టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్తప్రతినిధి మహబూబాబాద్ :** 2024 జనవరి 1వ తేదీన కొత్తప్రభుత్వం అంటే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని వచ్చిన వెంటనే పోడు భూములకు తామే పట్టాలు ఇస్తామని అప్పట్టిదాక పోడురైతులు ఓపిక పట్టాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పోడు రైతులను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే 10లక్షల ఎకరాలు పోడు రైతులు హక్కుపత్రాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశాడు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో బాగంగా బుదవారం మహబూబాబాద్ జిల్లా పెనుగొండ నుండి 3వరోజు పాదమయాత్ర ప్రారంబిచారు. పాదయాత్రకు ముందు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ టిఆర్ఎస్‌ను వ్యతిరేకించే వారు కాంగ్రెస్‌కే సపోర్టుచెయ్యాలని అదికారంలోకి వచ్చెది కాంగ్రెస్‌పార్టీయేనని తెలిపారు. కెసిఆర్‌ది కుటుంబపాలనని ప్రగతి భవన్‌లోకి తెలంగాణ ప్రజలకు అనుమతిలేదుగాని అంద్రావాళ్లకు అక్కడ రాచమర్యాదలు జరుగు తాయని మనకు అనుమతిలేని ప్రగతి భవన్ ఉంటే ఏంది కూలితే ఏంది మనది కానిది మనపేదలకు అనుమతి లేని ఈ ప్రగతి భవన్‌ను ప్రజలే కూలగొట్టుకుంటారని అన్నారు. కెసిఆర్‌ది రాక్షస పాలన ఈ పాలన పోవాలి అంటే మార్పు రవాల్సిందేనని ఈ దుష్టపాలనను సీసాలో బందించి మూతపెట్టాలని అలా జరగక పోతే ఈరక్త పీచాచీ మనషి రక్తం పీల్చే క్రూరమైన జంతువని ఇది ఇంకా ప్రమాదకారిగా మారుతుందని అందుకే ప్రజలు ఓటుద్వారానే మార్పును చూపించాలని కోరారు. కెసిఆర్ తెలంగాణ ఉద్యమంలో ఉన్నవారిని అడుక్కు తొక్కి తెలంగాణను వ్యతిరేకించిన వారికి తన మంత్రివర్గంలో ప్రత్యేక స్థానం ఇచ్చి తెలంగాణాను కించపర్చాడని 90శాతం మంత్రివర్గంలో తెలంగాణ ద్రోహులే ఉన్నారని ఇందులో ఎర్రబెల్లి, మల్లారెడ్డి ,శ్రీనివాస్‌యదవ్ తదితరులు ఉన్నారని మొదటి నుండి ఉద్యమంను అంటిపెట్టుకుని ఉన్నవారి అవకాశాలు కల్పించలేదని అరోపించాడు. పంచాయితీ రాజ్ గ్రామీణ అబివృద్ది శాఖ మంత్రిగా ఉన్న ఎర్రబెల్లి దయాకర్‌రావుకు తన మంత్రిత్వ శాఖ పేరు కూడా తప్పులు లేకుండా రాయలేడని అలాంటి వ్యక్తికి మంత్రి పదవి ఇచ్చాడని అతనికి ఇవ్వడానికి ప్రత్యేకకారణం కోఅర్ట్ అపరేషన్ అదేవిదంగా కెసిఅర్ కులస్తుడు కావడం వల్లనే ఈ మంత్రి పదవి దక్కిందని కాని మొదటి నుండి తెలంగాణ కొట్లాడిన కొట్టాడిన విద్యావంతుడు, దళితుడు, యంఎ బిఇడి పిహెచ్‌డి అపై ఉపాధ్యాయుడుగా పనిచేసిన రసమయి బాలకిషన్‌కు మంత్రి పదవి ఇవ్వడానికి మాత్రం చేతులు రాలేదు. అంటే ఎలాంటి వారికి తన మంత్రి వర్గంలో చోటు కల్పించాడో అర్థంచేసుకోవచ్చు. తెలంగాణ ఏర్పడటానికి నాడు అన్నిపార్టీల బాగస్వామ్యంతోనే కోదండరామ్ సార్ అద్వర్యంలో ఏర్పడిన జెఎసి ద్వారానే సాద్యమైందని కాని నేడు తెలంగాణ పదంనే లేకుండా చెయ్యడం కోసం కెసిఅర్ పడరాని పాట్లుపడుతున్నాడని దీన్ని తెలంగాణ సమాజం గమనించాలని కోరారు. అనంతరం ఉదయం 9 గంటలకు పెనుగొండ ప్రారంభమైన పాదయాత్ర మహబూబాబాద్ మండలంలోని కి ప్రవేశించి అక్కడి నుండి మహబూబాబాద్ మున్సిపాల్టీపరిదిలో ఉన్న ఈదుల పూసపల్లికి మద్యాహ్నం 1గంటకు చేరుకుని అటుతర్వాత 4గంటలకు ప్రారంభమైన పాదయాత్ర సాయంత్రం 7గంటలకు జిల్లాకేంద్రంలోని కోర్టు సమీపంలో సభ జరిగింది.



ప్రజలకు అభివాదం చేస్తున్న రేవంత్ రెడ్డి

## హైదరాబాద్ ఇవి వాహనాలకు కేంద్రంగా మారబోతుంది

### హైదరాబాద్ ఈ మోటార్ షో 2023ను ప్రారంభించిన మంత్రి కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి8:** హైదరాబాద్ ఈవీ వాహనాలకు కేంద్రంగా మారబోతోందని ఐటీ పరిశ్రమలు, మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఎన్నో ఈవీ కంపెనీలు పెట్టుబడులను పెడుతున్నాయన్నారు. బుధవారం మాదాపూర్ హైటెక్‌లో హైదరాబాద్ ఈ మోటార్ షో 2023ను మంత్రి కెటిఆర్ ప్రారంభించారు. పలు ఈవీ కంపెనీల ఎలక్ట్రిక్ వెహికిల్స్‌తో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని మంత్రి అన్నారు. ఇది మొదటి అడుగు మాత్రమే... రానున్న రోజుల్లో ఈ రంగం అభివృద్ధి మరింతగా చెందుతుందన్నారు. ఈవీ బ్యాటరీ తయారీ కంపెనీ అమర్ రాజా సంస్థ ఇప్పటికే తమ వస్తువులను తయారు చేసే యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిందన్నారు. తెలంగాణ మొబిలిటీ వ్యాలీ ఏర్పాటుకు ప్రకటించామన్నారు. దేశంలో ఈవీ వాహనాలు విషయంలో తెలంగాణ ముందంజలో ఉందని, రానున్న రోజుల్లో ఈ రంగం అభివృద్ధి మరింతగా చెందుతుందని తెలిపారు. నగరంలో ఈవీ వెహికిల్స్ రంగానికి చెందిన ఉత్పత్తుల తయారీ, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ చేస్తామని వివరించారు.

## బ్రిటన్‌లో జెలెన్‌స్కీ ఆకస్మిక పర్యటన

### రిషి సునాక్‌తో భేటీ కానున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు

లండన్, ఫిబ్రవరి 8: ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ బ్రిటన్ చేరుకున్నారు. రష్యాతో యుద్ధం ప్రారంభమైన తర్వాత ఆయన యుకె వెళ్లడం ఇదే తొలిసారి. పర్యటన వివరాల్ని ముందుగా వెల్లడించకుండా అక్కడికి వెళ్లడం గమనార్హం. ఈ పర్యటనలో జెలెన్‌స్కీ బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌తోపాటు బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో కింగ్ ఛార్లెస్ 3తో భేటీ కానున్నారు. యుకె పార్లమెంట్‌ను ఉద్దేశించి ఆయన ప్రసంగించే అవకాశాలున్నాయి. దీంతోపాటు యుకెలో ఉక్రెయిన్ దళాలకు శిక్షణ ఇస్తున్న కేంద్రాలను జెలెన్‌స్కీ సందర్శించనున్నారు. ఈ పర్యటనపై రిషి సునాక్ మాట్లాడ్తూ.. జెలెన్‌స్కీ పర్యటన ఆ దేశ ధైర్యాన్నీ, పోరాట స్ఫూర్తినీ, బ్రిటన్‌తో ఉన్న విడదీయరాని బంధాన్ని తెలియజేస్తుందన్నారు. ఉక్రెయిన్ ఆత్మరక్షణ కోసం, సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడం కోసం ఆ దేశ దళాలకు 2014 నుంచి యుకెలో శిక్షణ ఇస్తున్నట్లు సునాక్ గుర్తు చేశారు.' మా శిక్షణ కార్యక్రమం ఉక్రెయిన్ సైనికుల నుంచి మెరైనర్లు, పైలట్లకు విస్తరిస్తున్నామని చెప్పడానికి సంతోషిస్తున్నాను. తాత్కాలికంగా సైనిక సామగ్రి ఇవ్వడమే కాకుండా..దీర్ఘకాలం ఆ దేశంతో కలిసి ఉంటామన్న నిబద్ధతను తెలియజేస్తున్నాం' అని సునాక్ పేర్కొన్నారు.

## నిస్వార్థతకు నిదర్శనం రమణాచారి

### తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (రవీంద్రభారతి) ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మనస్సుకు వయస్సులేదని, మంచి ఆలోచనలతో నిత్యయవ్వనంగా, శక్తివంతంగా ఉంటుందని, మంచి మనస్సు, నిస్వార్థ సేవాతత్పరతకు నిలువెత్తు నిదర్శనం తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, యువజన సర్వీసులశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పనిచేసిన ప్రతీచోటా సక్రమంగా విధులు నిర్వహిస్తూ ఆయా పదవులకు న్యాయంచేసి, నిస్పక్షపాత, నిస్వార్థ సేవలందించి మంచి పేరుప్రఖ్యాతులు, ప్రజాదరణ ముఖ్యంగా అందరు కళాకారులకు ఆయన జన్మదినమే వారికొక పండుగగా, అన్ని రంగాల వర్గాల ఆప్యాయతలు పొందిన ఏకైక వ్యక్తి ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అని కొనియాడారు. వీటన్నింటిలో సగభాగం, సహకారం, ప్రేమాభిమానం ఆయన భార్యామణిదేనని కొనియాడుతూ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, సారిపల్లి కొండలరావు ఫౌండేషన్, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం, సత్కళాభారతి, యువకళావాహిని సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం నుండి రాత్రి రవీంద్రభారతిలో తెలంగాణ జానపద కళాకారుల వివిధ కళా విన్యాసాలతో, రవీంద్రభారతి ప్రధాన మందిరంలో పదకోకిల పద్మశ్రీ త్యాగరాజు అన్నమయ్య సంకీర్తనా సుమమాలతో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు చైర్మన్ డా. కె.వి.రమణ 71వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్, విశిష్ట అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ దీపికారెడ్డి, మొట్టమొదటి ఛైర్మన్ బాద్మి శివకుమార్, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, అనిల్ కూర్మాచలం, వంశీరామరాజు, డా. ఓలేటి పార్వతీశం, రేలంగి నరసింహారావు, డా. వెనిగెళ్ళ రాంబాబు, ఆత్మీయ అతిథులుగా గుదిబండి వెంకటరెడ్డి, డా. వనజ ఉదయ్, నిర్వాహక సంస్థ అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొనగా రమణాచారి మనువరాలు ఖ్యాతి ప్రార్థనాగీతం ఆలాపన, లక్ష్మీనారాయణ స్వాగతోపన్యాసం, సారిపల్లి కొండలరావు అధ్యక్షోపన్యాసం అనంతరం తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణ దంపతులను గజమాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలను సందర్భంగా నలుగురు కళాకారులు సినీనటి ఝాన్సీ, రంగస్థలనటి రజనీబాయ్, సినీనటుడు రాజా, శాస్త్రీయ సంగీత కళాకారుడు షేక్ ఇమ్దాద్‌లను ఘనంగా సత్కరించి 25వేల రూపాయల నగదు బహుమతి ప్రదానం చేశారు. చివరిగా పలు సంస్థల, రంగాల ప్రముఖులు గజమాలలతో, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



డా. కె.వి.రమణాచారి దంపతులను సత్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, కొండలరావు, బాద్మిశివకుమార్, లంక, దైవజ్ఞశర్మ తదితర అతిథులు

## మాకు టిఫిన్ చేసేందుకు గది లేదు

### బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** అసెంబ్లీకి వచ్చిన తమకు టిఫిన్ చేసేందుకు కూడా సదుపాయం లేదని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఓ ఎమ్మెల్యేకు ఇది అవమానం అన్నారు. అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ తాను ఇంటి నుంచి టిఫిన్ తీసుకుని వచ్చానని, తాను తినడానికి స్థలం లేకపోవడంతో, ఎక్కడ తినాలని ప్రశ్నించారు. ఈ సమయంలో సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క తన కార్యాలయానికి తీసుకుని వెళ్లారన్నారు. తమ సభ్యులు మాట్లాడుకునేందుకు, కూర్చునేందుకు ఒక గదిని కేటాయించాలన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకుని మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ బడ్జెట్‌పై చర్చించాలని, గదివిషయంలో స్పీకర్ కార్యాలయానికి వెళ్లి విజ్ఞప్తి చేయాలన్నారు. ఈ విషయంలో పదేపదే ఈటల రాజేందర్ మాట్లాడుతుండడంతో మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లు సైతం జోక్యం చేసుకుని శాసనసభ సంప్రదాయాలను పాటించాలన్నారు. ఏదైనా సౌకర్యాల గురించి మాట్లాడాలంటే స్పీకర్ చాంబర్‌కు వెళ్లి మాట్లాడాలన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ తాను సభాసంప్రదాయాల గురించి నేర్చుకోవాలా? అంటూ ప్రశ్నించారు. తాను ఈ విషయంపై చాలా సార్లు స్పీకర్‌ను కలిశానని అయినా ప్రయోజనం లేదన్నారు. దీనిపై మంత్రి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు ఎమ్మెల్యే బాల్కసుమన్‌లు జోక్యం చేసుకున్నారు. ఆ తరువాత బడ్జెట్‌పై ఈటల రాజేందర్ మాట్లాడారు. భూముల అమ్మకం ద్వారా వచ్చే మొత్తాలను, కేంద్రం నుంచి వచ్చే నిధులను చూపించి బడ్జెట్‌ను పెంచారన్నారు. రూ.2.96కోట్ల బడ్జెట్‌లో రూ.50వేల కోట్ల రూపాయల బడ్జెట్ వరకు అత్యధికంగా వేసారన్నారు. భూముల అమ్మకాల ద్వారా ఆశించిన బడ్జెట్ రావడం లేదన్నారు. దీంతో బడ్జెట్ రూ.2.36కోట్ల వరకు మాత్రమే చేరుతుందన్నారు. అయితే ఈ బడ్జెట్ కోత కారణంగా బిసిలకు సంబంధించి కార్పోరేషన్‌లపై పడుతుందన్నారు. నిధుల లేక కార్పోరేషన్‌లలో నీరసించి పోతున్నాయన్నారు. కేంద్రం నిధులు ఇవ్వడం లేదూ అంటూ కేంద్రం మీద అబాండాలు వేస్తున్నారన్నారు. ఇక ఎఫ్ఆర్‌బిఎం పరిధికూడా పరిధిలోకి లోబడి ఉంటుందన్నారు. బిజెపి, బిజేపేయేత రాష్ట్రాలకు ఇదే వర్తిస్తుందన్నారు. కేంద్రం అప్పులు కూడా పరిధికి లోబడి ఉంటాయన్నారు. ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు లాంటి రెగ్యులర్ వాటికి తప్ప కొత్త వాటికి నిధులు లేవన్నారు. బడ్జెట్‌కేటాయింపులు చేస్తున్నారని, నిధులను కేటాయించడం లేదన్నారు.

## తెలంగాణ వచ్చే నాటికి ఆర్థిక వృద్ధి రేటు చాలా దారుణం

### టిఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** తెలంగాణ వచ్చే నాటికి ఆర్థిక వృద్ధి రేటు చాలా దారుణంగా ఉందని సభ్యురాలు పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బడ్జెట్‌పై చర్చలో భాగంగా ఆమె మాట్లాడుతూ 2014కు ముందు దారుణంగా ఉందని ప్రస్తుతం ఏవిధంగా ఉందో అందరికి తెలుసునన్నారు. సిఎం కెసిఆర్ పాలనలో ప్రగతి పథంలో ముందుకు జరుగుతుందన్నారు. ఎనిమిదిన్నర సంవత్సరాలలో సిఎం కెసిఆర్ అద్భుతంగా అభివృద్ధి చేశారన్నారు. సంక్షేమ రంగాల్లో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిపారన్నారు. కరోనా సంక్షోభంలోనూ తెలంగాణ ప్రగతిరథం ఆగలేదన్నారు. సిఎం కెసిఆర్ పాలన దక్షతకు ఇది నిదర్శనం అన్నారు. రైతుబంధు పథకంలో గతంలో ఏ ప్రభుత్వం చేయని గొప్ప ఆలోచన అన్నారు. అన్నదాతల పట్ల సిఎం కెసిఆర్‌కు ఉన్న ప్రేమకు రైతుబంధు నిదర్శనమన్నారు. ఇంటింటికి నల్లా ద్వారా మంచినీళ్ల ఇవ్వకుంటే ఓట్లే అడగనన్న దమ్మున్న నాయకుడు సిఎం కెసిఆర్ అన్నారు.

## రాష్ట్ర ప్రగతిని అడ్డుకుంటున్న కేంద్రం

### ఎంఐఎం శాసనసభ్యులు అక్బరుద్దిన్ ఓవైసి

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ఆంక్షలు విధిస్తూ తెలంగాణ ప్రగతిని అడ్డుకుంటుందని ఎంఐఎం శాసనసభ్యులు అక్బరుద్దిన్ ఓవైసి విమర్శించారు. బుధవారం బడ్జెట్‌పై చర్చలో అక్బరుద్దిన్ ఓవైసి మాట్లాడారు. ఈ సందర్భంగా అక్బరుద్దిన్ కేంద్రం ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణాకు రావాల్సిన నిధులు రావడం లేదన్నారు. బడ్జెట్ అంచనాల్లో 20శాతంలోపు మాత్రమే గ్రాంట్ ఇన్ ఎయిడ్ వస్తుందన్నారు. 16 ఫైనాన్స్ కమిషన్ వివరాలు పంపించే ముందు నిజాయితీగా వివరాలు వెల్లడించాలన్నారు. రాష్ట్ర పరిస్థితికి సంబంధించి ఆర్థిక పరిస్థితులను ఖచ్చితంగా తయారు చేయాలన్నారు. ఆర్థిక మంత్రి పూర్తి వివరాలను సిద్ధం చేయాలన్నారు. మైనార్టీ బడ్జెట్ అంతంత మాత్రంగానే ఉందన్నారు. నాల్గవ క్వార్టర్ బడ్జెట్‌ను విడుదల చేయాలన్నారు. షాదీముబారక్‌కు సంబంధించి 63వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని వాటిని తక్షణమే విడుదల చేయాలన్నారు. హైదరాబాద్‌కు అభివృద్ధికి సంబందించి ప్రారంభించాలన్నారు. నోటరైజ్డ్ డాక్యుమెంట్‌లను రిజిస్ట్రర్ డాక్యుమెంట్‌గా భావించాలని సిఎం పేర్కొన్నారు. దీనికి సంబందించిన పనుల వేగం పెంచాలన్నారు. 58,59 జిఒలకు సంబందించి పూర్తిస్థాయిలో పరిశీలించాలన్నారు. లాల్‌బజార్ దేవాలయానికి సంబందించి పనులను పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పూర్తి చేయాలన్నారు. పాతబస్తీని అభివృద్ధి చేయాలన్నారు. ఉస్మానియా ఆసుపత్రి అభివృద్ధి చేయాలన్నారు. చార్మినార్ ఆసుపత్రిని మెరుగుపరచాలన్నారు.

## తెలంగాణ ద్రోహులకు అడ్డాగా ప్రగతిభవన్

### టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** ప్రగతిభవన్ పేదలకు అందుబాటులో లేదని, తెలంగాణ ద్రోహులు, ఆంధ్రా పైరవి కారులకు అడ్డాగా మారిందని టిపిసిసి సీనియర్ అధికార ప్రతిని అద్దంకి దయాకర్ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రగతి భవన్ ప్రజల డబ్బులతో కట్టిందన్నారు. తెలంగాణ వస్తే నక్సలైట్ ఏజెండా అమలు చేస్తామన్నా కెసిఆర్, తెలంగాణ కోసం పనిచేసిన ఉద్యమకారులను, అమరవీరులను మరిచిపోయారన్నారు. కోదండరాం, గద్దర్, మందకృష్ణలాంటి ఉద్యమకారులను అరెస్టు చేయించి జైల్లో పెట్టారన్నారు. జగల్, లగడపాటి రాజగోపాల్, ఉండవల్లి లాంటి వారికి ఎర్రతివాచీ వేసి స్వాగతాలు పలికారన్నారు. తెలంగాణ ద్రోహులకు అడ్డాగా మారి తెలంగాణన ప్రజలు కాలు పెట్టడానికి వీలు లేని ప్రగతి భవన్ ఎవరి కోసం తెలంగాణ ప్రజలకు ఉపయోగం లేని ప్రగతిభవన్ ఉంటే ఏంది లేకపోతే ఏంది అన్నారు. ముఖ్యమంత్రి అధికార నివాసం అని, కెసిఆర్ సొంత ఆస్తికాదన్నారు. తెలంగాణ ప్రజల ఆలోచననే నేను చెప్పానన్నారు. నిరంకుశ పాలన నుంచి శాశ్వత పరిష్కారం కోసం తుది దశ ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల అవసరాల కంటే కాంట్రాక్టర్ల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తున్న కెసిఆర్‌ను గద్దె దించి ప్రజల పాలన తెస్తామన్నారు. ఈ మీడియా సమావేశంలో ఖైరతాబాద్ డిసిసి రోహిన్‌రెడ్డితో పాటు సీనియర్ నేతలు దర్పల్లి రాజశేఖర్, మానవతారాయ్, సుధీర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## పాదయాత్రకు ప్రజా స్పందన లేకే ప్రగతి భవన్‌పై గ్రెనేడ్: ఎర్రబెల్లి దయాకర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి8:** తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రకు ప్రజా స్పందన లేకపోవడంతో ప్రచారం కోసం ప్రగతి భవన్ మీద నక్సలైట్ల గ్రెనేడ్లు వేయాలని చిల్లర మాటలు మాట్లాడుతున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపడ్డారు. ఇలాంటి అసాంఘిక మాటలపై ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని, ప్రజలు తరిమి కొడుతారని దయాకర్‌రావు హెచ్చరించారు. టిఆర్ఎస్ఎల్పీలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఆరూరి రమేశ్‌తో కలిసి మంత్రి దయాకర్‌రావు మీడియాతో మాట్లాడారు. ములుగులో పాదయాత్ర మొదలు పెట్టిన రేవంత్‌రెడ్డి ప్రజల నుంచి స్పందన లేక, నర్సంపేటలో జనం తిరగబడితే వాహనంలో ఎక్కి పారిపోయారని తెలిపారు. ఈ క్రమంలోనే తీవ్ర నిరుత్సాహానికి గురైన రేవంత్‌రెడ్డి ప్రగతి భవన్‌పై నక్సలైట్ల గ్రెనేడ్లు వేయాలని రెచ్చగొట్టేలా మాట్లాడారని ధ్వజమెత్తారు. వెంటనే క్షమాపణలు చెప్పకపోతే తగిన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలు కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తుందా? వ్యతిరేకిస్తుందా? ఆ పార్టీ సీనియర్ నేతలు చెప్పాలని దయాకర్‌రావు డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి మాటలు పార్టీ పరమైనవి అయితే ఒక విధానంలో వ్యక్తిగతమైనవి అయితే మరొక విధానంలో వ్యవహరించాల్సి వస్తుందన్నారు. నక్సలైట్లను నిషేధించిన కాంగ్రెస్ పార్టీ విధానాన్ని రేవంత్‌రెడ్డి ఈ మాటలతో వ్యతిరేకిస్తున్నారా స్పష్టం చేయాలన్నారు. గాంధేయవాదంతో వ్యవహరించే కాంగ్రెస్ నేడు తెలంగాణలో రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గాడ్సే విధానంలో వెళ్తుందన్నారు.

# త్రిపాత్రాభినయం చేయటం నా అదృష్టం: నందమూరి కళ్యాణ్‌రామ్

నందమూరి హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం అమిగోస్.. అషికారంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంలో హీరో కళ్యాణ్‌రామ్ త్రిపాత్రాభినయంలో నటిస్తున్నారు. ఫిబ్రవరి 10న ఈచిత్రం విడుదల కానుంది.. ఈచిత్రం విశేషాలను గురించి నందమూరి కళ్యాణ్‌రామ్ మీడియాతో మాట్లాడారు.. బింబిసార సక్సెస్‌జోష్‌తోనే అమిగోస్ చిత్రం తీశానని అన్నారు. ఏదైనా సినిమా హిట్ అయితే మనపై మనకు కాన్ఫిడెన్స్ బాగా పెరుగుతుందన్నారు.. దీంతో కాస్త బాధ్యత కూడ ఇంకా ఎక్కువవుతుందన్నారు. అందుకే ఇందులో కాస్త కొత్తగా ప్రయత్నిం చానని అన్నారు. పూర్తి భిన్నమైన కథ అన్నారు. ఒకే పోలికలతో ముగ్గురు ఎలా కలిశారు.. అన్న కథాంశంతో మొత్తం ఆసక్తికరంగా ఉంటుందన్నారు. ఫ్రెండ్‌షిప్‌కు సంబంధించిన టైటిల్ పెట్టాలని ఈ టైటిల్ పెట్టామన్నారు. సినిమా మొత్తం 2గంటల 19 నిముషాలు ఉంటుందన్నారు. ఎక్కువగా కళ్యాణ్‌రామ్ కన్పిస్తాడని, మా కుటుంబం నుంచి త్రిపాత్రాభినయం సినిమాలు ఎక్కువగా వచ్చాయని అనుకుంటున్నారని, మా కుటుంబంలోని హీరోలకు ఇలాంటి కథలు రావటం మా అదృష్టం అన్నారు. ఆషికాను హీరోయిన్‌గా టీం అంతా కలిసి ఒకే చేసిందన్నారు. ఆమె మంచి డ్యాన్సర్ అని చెబుతూ, కన్నడ, తమిళంలో కొన్ని చిత్రాల్లో నటించిందన్నారు. ఈచిత్రానికి బ్యాగ్రౌండ్ స్కోర్ స్పెషల్ అట్రాక్షన్ అవుతుందన్నారు. నా తర్వాతి చిత్రం 'డెవిల్' షూటింఫ్ 70 శాతం పూర్తయిందన్నారు.. మరో మూడు నెలల్లో పూర్తవుతుందని తెలిపారు. బింబిసార 2 ఈ ఏడాది చివరలో షూటింగ్ మొదలయ్యే అవకాశం ఉందన్నారు.




# విశ్వకార్తికేయ 'అల్లంత దూరాన'

విశ్వకార్తికేయ హీరోగా, ప్రముఖ నటి ఆమని మేనకోడలు హ్రితిక శ్రీనివాస్ హీరోయిన్‌గా రూపొం దిన చిత్రం 'అల్లంత దూరాన'. చలపతి పువ్వల దర్శకత్వం వహిస్తున్నారు. ఆర్‌ఆర్ క్రియేటివ్ కమర్షియల్ పతాకంపై శ్రీమతి కోమలి సమర్పణలో నిర్మాత ఎన్‌చంద్రమోహన్‌రెడ్డి



తెలుగు, తమిళ, భాషల్లో నిర్మిస్తున్నారు.. ఈచిత్రం రిలీజ్‌కు రెడీ అయ్యింది.. ఫిబ్రవరి 10న ఈసినిమాను విడుదల చేస్తున్నారు. ఈసందర్భంగా ప్రీరిలీజ్ వేడుకను బుధవారం ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నటుడు, ఎపి ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు ఆలీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నిర్మాత చంద్రమోహన్‌రెడ్డి మొదలుకొని సినిమా పట్ల ఎంతో ప్రేమ ఉన్న ప్రేమికులు చేసిన సినిమా ఇది అనా్రను. కరోనా సెకండ్ వేవ్‌లో కూడ అనుమతి తీసుకుని మరీ కేరళ లొకేషన్స్‌లో షూటింగ్ చేశారని, కథను నమ్ముకుని మేకర్స్ చేసిన సినిమా అన్నారు. కార్యక్రమంలో డిఎస్‌రావు, నిర్మాత ఎన్.చంద్రమోహన్‌రెడ్డి, హీరో విశ్వకార్తికేయ, హీరోయిన్ హ్రితిక శ్రీనివాస్, గీత రచియత రాంబాబు, దర్శకుడు రాజశేఖర్, రాజ్, సీనియర్ జర్నలిస్టు వినాయకరావు తదితరులు పాల్గొన్నారు.

# 'బ్రహ్మా వరం' పిఎస్ పరిధిలో..

బ్రహ్మావరం పిఎస్ పరిధిలో ఏం జరిగింది? అనేదే ఈసినిమా కథాంశమని, మేం ఒక థీమ్ లైన్ ఇచ్చామని ఈచిత్రం మేకర్స్ తెలిపారు. సమ్ టైమ్స్ మిస్టేక్స్ , బ్రింగ్ జస్టిస్ అంటే కొన్నిసార్లు మనం చేసే తప్పులు కూడ కొంత జస్టిస్‌ను తీసుకొస్తాయని మేకర్స్ పేర్కొన్నారు. అది ఏంటనేది బ్రహ్మావరం సినిమాచూస్తే అర్ధమవుతుందని దర్శకుడు ఇమ్రాన్ శాస్త్రి అన్నారు. సమ్మెట



గాంధీ, ప్రేమ్‌సాగర్, రూపాలక్ష్మి, బెల్లంకొండ స్రవంతి, హర్షిని, గురుచరణ్ , సూర్య నటీనటులుగా ఇమ్రాన్ శాస్త్రిని దర్శకుడిగా పరిచయంచేస్తూ డ్రీమ్జ్ ఆన్ రీల్జ్ నిర్మిస్తున్న చిత్రం బ్రహ్మావరం.(పిఎస్ పరిధిలో) విజయవంతంగా షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతోమాట్లాడింది.. ఈసంరదర్భంగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. నటుడు సమ్మెట గాంధీ మాట్లాడుతూ, ఈ కథను చదివానని, చాలా బాగా వచ్చిందన్నారు. కథకు తగ్గట్టే మంచి ఆర్టిస్టులు, టెక్నీషియన్లు దొరికారని అన్నారు. మంచి కంటెంట్‌తో వస్తున్న మూవీ అన్నారు. ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో నటుడు ప్రేమ్‌సాగర్, సినిమాటోగ్రాఫర్ ముజీర్ మాలిక్, హీరోయిన్ బెల్లంకొండ స్రవంతి, చిత్ర దర్శకుడు ఇమ్రాన్ శాస్త్రి, నటుడు గురు, సంగీత దర్శకుడు సాకేత్ సాయిరామ్, నటి హర్షిని, నటుడు సూర్య మాట్లాడారు.

# ఉపేంద్ర కంచర్ల 'అనగనగా కథలా'



దర్శకుడిగా తొలి చిత్రం 'ఏచోట నువ్వున్నా 'తో తన ప్రతిభను ఘనంగా నిరూపించుకున్న యువ ప్రతిభాశాలి పసలపూడి ఎస్.వి రెండో చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఉపేంద్ర కంచర్ల హీరోగా నటిస్తున్నారు. ఈచిత్రానికి 'అనగనగా కథలా' అనే పేరు ఖరారుచేశారు. ఇది ఉపేంద్ర కంచర్ల నటిస్తున్న నాలుగో చిత్రం కావటం విశేషం. కంచర్ల, ఉపేంద్ర బి ఫార్మాశీ చిత్రాలతోపాటు, ఐ ఎఫ్‌సి 369 పేరుతో ఏడు భాషల్లో రూపొందుతున్న వెబ్ సిరీస్ చేస్తున్న ఉపేంద్ర ఈ చిత్రాన్ని ప్రస్తుతం హైదరాబాద్ శివారులోని సిబిసి స్టూడియోస్‌లో చిత్రీకరణ జరుపుకుంటోంది.ఎస్ఎస్ ఎల్ఎస్ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం4గా తెరకెక్కుతోంది.. ఈచిత్రంలో శుభశ్రీ, నేహాదేశ్ పాండే హీరోయిన్లుగా నటిస్తున్నారు.




# హైదరాబాద్‌లో పాట చిత్రీకరణ

మెగాస్టార్ చిరంజీవి మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళాశంకర్'.. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.. స్టైలిష్ మేకర్ మెహర్‌రమేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజా షెడ్యూల్ బుధవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. హైదరాబాద్‌లో కోల్‌కతా బ్యాక్‌డ్రాప్ సెట్‌లో చిరంజీవితోపాటు 200 మంది డ్యాన్సర్లు పాల్గొంటున్నారు. ఈ సాంగ్ షూట్ జరుగుతోంది.. ఈపాటను భారీ స్థాయిలో చిత్రీకరిస్తున్నారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. చిరంజీవి చెల్లెలు పాత్రలో ప్రముఖ హీరోయిన్ కీర్తిసురేష్ కూడ ఈ షెడ్యూల్‌లో జాయిన్ అయ్యారు. మెహర్ రమేష్ చిరంజీవిని స్టైలిష్ , మాస్ క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. తమన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. క్రియేటివ్ కమర్షియల్స్‌తోకలిసి అనిల్ సుంకర ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కిషోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# 'పాప్‌కార్న్' సెన్సార్ కంప్లీట్

అవికా గోర్, సాయిరోనక్ జంటగా నటిస్తున్న చిత్రం పాప్‌కార్న్.. ఎంఎస్ చలపతి రాజు సమర్పణలో ఆచార్య క్రియేషన్స్, అవికా స్క్రీన్స్ క్రియేషన్స్ బ్యానర్లపై భోగేంద్ర గుప్తా ఈసినిమాను నిర్మిస్కుతన్నారు. హీరోయిన్ అవికా గోర్ ఈచిత్రానికి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మురళి గంధం దర్శకత్వం వహిస్తున్నారు. ఫిబ్రవరి 10న ఈచిత్రం విడుదల కానుంది..



తాజాగా మూవీ సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈచిత్రానికి సెన్సార్ సభ్యుల నుంచి యుబైఎ సర్టిఫికెట్ అందింది. ఈసినిమా ఆద్యంతం వినోదభరితంగా ఉందని సెన్సార్ సభ్యులు ప్రశంసలు కురిపించినట్టు మేకర్స్ తెలిపారు. టీజర్,ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. నాగచైతన్య చేతులమీదుగా రిలీజ్ చేయించిన మది విహంగమాయే పాట అలరించింది.. ఫిబ్రవరి 10న విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ఈసందర్భంగా కోప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్న అవికాగోర్ మాట్లాడారు.. ఇది ఒక డిఫరెంట్ మూవీ అన్నారు. కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు. ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో హీరో సాయిరోనక్ తదితరులు మాట్లాడారు.

# 'పందిరి మంచం' కథ

మ్యాపిల్ లీప్స్ బ్యానర్‌పై ఈవీ గణేష్‌బాబు నిర్మించి, దర్శకత్వం వహించి హీరోగా నటించిన చిత్రం కట్టిల్. సృష్టి డాంగే కథా నాయికగా నటించింది. పలు ఇంటర్నేషల్ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ప్రదర్శింపబడి అవార్డులు, రివార్డులతోపాటు ప్రశంసలు అందుకున్న ఈచిత్రం 'పందిరి మంచం' పేరుతో తెలుగులోవిడుదల కాబోతోంది.. తాజాగా ఈచిత్రం ఫస్ట్‌సింగిల్ కోవెలలో. లిరికల్ సాంగ్‌ను గాడ్‌ఫాదర్ దర్శకుడు మోహన్‌రాజా లాంచ్ చేశారు. పుష్ప సినిమా తర్వాత తెలుగు,



తమిళ, మలయాళ, కన్నడ, భాషల్లో సిద్‌శ్రీరామ్ పాడిన పాట ఇది. తన వాయిస్‌తో ఆడియెన్స్‌ను ఆయన మెస్మరైజ్ చేశారు.. శ్రీకాంత్ దేవా సంగీతం అందించారు. తరతరాలుగా ఒకే ఇంట్లో ఉన్న పందిరిమంచం కథ ఇది.. ఒక వంశంలోని మూడు తరాల పరంపర గురించి అందరినీ ఆకట్టుకునేలా ప్రజెంట్ చేశారు.

# బాలకృష్ణచే 'శివ వేద' బిగ్ టికెట్ లాంచ్

కన్నడ చిత్రసీమంలో సూపర్‌డూపర్ హిట్‌గా నిలిచిన శివ రాజ్‌కుమార్ 125వ చిత్రం 'శివ వేద'.. ఈచిత్రం ఆయనకు చాలా ప్రత్యేకమైంది. ఈచిత్రాన్ని ఆయన భార్య గీతా శివరాజ్‌కుమార్ నేతృత్వంలోని గీతా పిక్చర్స్ ఆయన హోమ్ బ్యానర్‌లో ఇది మొదటి వెంచర్‌గా రావటం విశేషం. ఈచిత్రాన్ని కంచి కామాక్షి కలకత్తా క్రియేషన్స్ ద్వారా తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే ఈసినిమా నుంచి వచ్చిన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఫిబ్రవరి 9న విడుదల కానుంది.. ఈసందర్భంగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. ముఖ్యఅతిథిగా నటసింహ నందమూరి బాలకృష్ణ విచ్చేసి బిగ్ టికెట్‌ను లాంచ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గీతా పిక్చర్స్ , జీ స్టూడియో నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రం ట్రైలర్ చాలా బాగుందన్నారు. దర్శకుడు హర్షకు మంచి దర్శకుడిగా పేరుందన్నారు. ఈచిత్రాన్ని కూడా చాలా బాగా తీశారన్నారు. మంచి హిట్ సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. శివరాజ్‌కుమార్ కుటుంబంతో ఎప్పటి నుంచో అనుబంధం ఉందన్నారు. చిత్ర హీరో శివరాజ్‌కుమార్ మాట్లాడుతూ తాను చేసే అన్ని సినిమాలను తెలుగుతోపాటు అన్ని భాషల్లో రిలీజ్ చేస్తామన్నారు. ఈచిత్రం అందరినీ అలరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో గీతా ఆర్ట్స్ అధినేత గీత, చిత్ర దర్శకుడు హర్ష, నిర్మాత యంవిఆర్ క్రిష్ణ, హీరోయిన్ ఘనవి తదితరులు మాట్లాడారు.




# ఆకట్టుకుంటున్న రుద్రంగి' ఫోక్ సాంగ్

బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ చిత్రాలకు రైటర్‌గా పనిచేసిన అజయ్ సామ్రాట్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం రుద్రంగి.. సినిమాలోని ముఖ్య పాత్రలను రివీల్‌చేసి ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచేసిన ఈ టీం తాజాగా ఫోక్‌సాంగ్‌ను విడుదల చేసింది.. జాజిమొగులాలి..అంటూ సాగే ఈపాటను మోహన భోగరాజు పాడారు.. బిగ్‌బాస్ ఫేం దివి వాడ్ల ఇందులో స్పెషల్ అట్రాక్షన్ .ఒకవైపు తన అందాలతో అలరిస్తూనే ఫోక్‌సాంగ్ బీట్‌కు భాను మాస్టర్ కొరియోగ్రఫీ అందించగా దివి అద్భుతంగా డాన్స్ చేసింది. పూర్తి తెలంగాణ యాసలో సాగే ఈ జానపద పాటకి క్యాచీ లిరిక్స్ అభినయ శ్రీనివాస్ అందించారు.. నాఫల్ రాజా ఏఐఎస్ సంగీతం అందించారు. భారీ నిర్మాణ హంగులతో ఎమ్మెల్యే, కవి, గాయకుడు రసమయి బాలకిషన్ , రసమయి బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జగపతి బాబు, అశిష్‌గాంధీ, గానవి లక్ష్మణ్, విమలా రామన్, మమతా మోహన్‌దాస్, కాలకేయ ప్రభాకర్ , తదితరులు ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు.



# వేములవాడలో 'దళారి' టీజర్

తాజాగా వేములవాడలో 'దళారి' టీం సందడి చేసింది.. ఇంఢ్రస్టీ ఆఫ్ తెలంగాణ ఫోక్ సింగర్స్ నిర్వహించిన గూగులమ్మతల్లి బోనాలు కార్యక్రంలో దళారి సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఈ వేడుకలో హీరో షకలక శంకర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.. టీజర్ లాంచ్ అనంతరం చిత్ర దర్శకుడు కాచిడి గోపాల్‌రెడ్డి మాట్లాడారు.. ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి ఈ కరీంగనర్




జిల్లా బిడ్డగా ఈ దళారి సినిమాను అందరినీ మెప్పించేలా అద్భుతమైన కథతో తెరకెక్కించటం జరిగిందన్నారు. ఈసినిమాను అందరూ ఆదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. హీరో షకలక శంకర్ మాట్లాడుతూ, ఈసినిమా చేయటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కథ ఎంతోగానో ఆకట్టుకుందని అన్నారు. నిర్మాత వెంకట్‌రెడ్డి ఈసినిమాను నిర్మాతగా ఎక్కడా రాజీపడకుండా నిర్మాణం పూర్తిచేశారని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత వెంకట్‌రెడ్డి, సినీగాయని మధుప్రియ, ఐటిఎఫ్ నిర్వాహకులు జివిల్ నాందేశ్ మాట్లాడారు.కాతిడి గోపాల్‌రెడ్డి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. అక్స ఖాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రధాన పాత్రలో రాజీవ్ కనకాల నటిస్తున్నారు.

# సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'సందిగ్ధం'

నిహాల్, సంధ్య, అర్జున్, ఐశ్వర్య హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా సందిగ్ధం.. బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్‌బాబు కీలకపాత్రలో అతిథిగా నటిస్తున్నారు. ఈచిత్రాన్ని తీర్ధ క్రియేషన్స్ సంస్థ తన ప్రొడక్షన్ నెం1 మూవీగా నిర్మిస్తోంది. ఈచిత్రానికి తీర్ధ నిర్మాత.. సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు పార్ధసారధి కొమ్మోజు రూపొందిస్తున్నారు. బుధవారం ఈచిత్రం సినిమా పూజా కార్యక్ర




మాలతో ప్రారంభమైంది.. భాజపా నేత పద్మ వీరపనేని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. తొలి సన్నివేశానికి దేవుని పటాలపై క్లాప్ ఇచ్చారు. రాజకీయప్రముఖులు రమేష్ గుజ్జా, నిర్మాతలు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, సాయి వెంకట్ స్క్రిప్టును దర్శకుడు పార్ధసారధికి అందజేశారు..దర్శకుడు మాట్లాడుతూ, సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ కథతో ఈచిత్రాన్ని ఆద్యంతం ఆసక్తికరంగా రూపొందిస్తున్నామన్నారు.. ఈనెలాఖరు నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తామని తెలిపారు. మంచి టీం దొరికిందన్నారు.. ఒక మంచి చిత్రాన్నిప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నామని తెలిపారు.

# 'మిస్టర్ ధర్మ'



శ్రీ వెంకటేశ్వర స్వామి మూవీస్ పతాకంపై ప్రదీప్ రాజ్ దర్శకత్వంలో, రమేష్ ఆర్‌కె నిర్మిస్తున్న చిత్రం మిస్టర్ ధర్మ. ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ వేడుకను ఫిలిం ఛాంబర్‌లో నిర్వహించారు. ప్రముఖ నిర్మాత ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు బసిరెడ్డి , ప్రముఖ రచయిత , దర్శకు డు వడ్డేపల్లి కృష్ణ, దర్శకుడు బాబ్జీ, నటుడు కోట శంకరరావు, శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా బసిరెడ్డి మాట్లాడారు. బడ్జెట్ చిత్రాల నిర్మాతలు పడుతున్న బాధలను ప్రముఖ రచయిత, దర్శకుడు బాబ్జీగారు చెప్పిన విషయాల పట్ల ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడిగా నా వంతు కృషిచేస్తానన్నారు. చిన్న నిర్మాతలను దృష్టిలోపెట్టుకుని చిన్న చిత్రాల రిలీజ్ కమిటీని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ కమిటీ ద్వారా షేరింగ్ విధానంలో కొన్నిచిత్రాలను విడుదల చేయటం కూడ జరిగిందన్నారు. అనుకోని కారణాల వల్ల కమిటీ కార్యక్రమాలు సజావుగా జరగటం లేదన్నారు. ఈ విషయంపై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. శాంతికుమార్‌మాట్లాడుతూ, కామెడీ ప్రాధాన్యత కలిగిన పాత్రను పోషిస్తున్నాని అన్నారు. కోట శంకరరావు మాట్లాడారు.

# 'ఉత్తమ శకట' రూపశిల్పి ఆమె..



దేశరక్షణలో నారీశక్తిని చాటే ఆ శకటాన్ని రూపొందించడమే కాదు.. ముందుండీ నడిపించారామె. ఇటీవల ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ప్రజాదరణ పొందిన 'ఉత్తమ శకటం'గా ప్రశంసలందుకొన్న దీని రూపకర్త.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కాటారంలో 58వ బెటాలియన్‌లో సిఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కోమల్‌ప్రీత్‌కౌర్. తన చిన్ననాటి కలని నిజం చేసుకున్న వైనాన్ని తెలుసుకుందాం.

నేను పుట్టి పెరిగిందంతా హరియాణాలోని రతియా పట్టణంలో నాన్న కళాశాల ప్రిన్సిపల్. అమ్మ లెక్చరర్. ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే. నేను, తమ్ముడు ఇదే మా కుటుంబం. చిన్నప్పుడు గణతంత్ర వేడుకల్లో వివిధ సాయుధ బలగాలు చేసే విన్యాసాలు, మార్చ్‌లని టివిలో చాలా ఇష్టంగా చూసేదాన్ని. ఆ జ్ఞాపకాలు నాలో బలంగా నాటుకుపోయాయి. కిరణ్‌బేడీ స్ఫూర్తితో యూనిఫాం సర్వీసులో చేరాలని చిన్నప్పుడే నిర్ణయించుకున్నా.

**అమ్మానాన్నల ప్రోత్సాహంతో.....** ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్‌లో ఎంటెక్ చేశా. అయినా కేంద్ర సాయుధ సిఆర్పీఎఫ్‌లో చేరాలన్న కల మాత్రం అలానే ఉండేది. సాధారణంగా ఏ కుటుంబంలోనైనా ఇలాంటి సవాళ్లతో కూడుకున్న వృత్తిలోకి ఆడపిల్లల్ని పంపించడానికి ఆలోచిస్తారు. కానీ మా అమ్మానాన్న మాత్రం నన్ను ప్రోత్సహించారు. నా లక్ష్యాన్ని తెలుసుకొని వెన్నుతట్టారు. యూపిఎస్సీ నిర్వహించిన పరీక్షలో మొదటిసారి విఫలమయ్యా. అయినా పట్టుదలతో మరోసారి ప్రయత్నించి విజయం సాధించా. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారంలో 58వ బెటాలియన్‌లో అసిస్టెంట్ కమాండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాను.

**గొప్ప అనుభూతి...** ఈసారి గణతంత్ర వేడుకలు నారీశక్తిని ప్రతిబింబించేలా జరిగాయి. కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో తొలిసారిగా సిఆర్‌పిఎఫ్ తరఫున మహిళలతో మార్చ్, శకటాల ప్రదర్శన చేపట్టాం. సాయుధ బలగాల్లో మహిళలు మగవారితో సమానంతా రాణించగలరనే ఉద్దేశంతో 'సిఆర్‌పిఎఫ్‌లో నారీశక్తి' అనే ఇతివృతంతో శకట ప్రదర్శన నిర్వహిచాం. దీనికి నాయకత్వం వహించడం, దేశాధినేతల ముందు ప్రదర్శన చేయడం మరిచిపోలేని అనుభూతి కలిగించింది.

**సామాజిక సేవలో....** ఆడవారు ఏ వృత్తిలోనైనా రాణించగలరు. వారి లక్ష్యాలను చేరుకొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే చాలు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. నా వంతు కృషిగా విద్యార్థులు, మహిళలు వారి కళ్లమీద వారే నిలబడేలా ఆత్మ సైర్యాన్ని నింపుతున్నా. వీలైనప్పుడల్లా పాఠశాల, కళాశాలల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నా. ఈ నెల 26 నుంచి 28 వరకూ గణతంత్ర దినోత్సవాల్లో పాల్గొన్న శకటాలకు.. మైగవ్ ఇన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. నచ్చిన శకటానికి ఓటు వేసే అవకాశం కల్పించారు. అలా ఈ పోటీల్లో సిఆర్పీఎఫ్ నారీశక్తి అత్యంత ప్రజాదరణ కలిగిన ఉత్తమ శకటంగా మొదటి స్థానంలో నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది.



# వీటి వల్ల ప్రయోజనాలెన్నో !



నలుపు, నీలం.. మొదలైన రంగుల్లో ఉండే కొన్ని పదార్థాలను బ్లాక్ ఫుడ్స్‌గా చెప్పుకోవడం తెలిసిందే. ఆంథోసయనిన్స్ అనే పిగ్మెంట్లు వీటిలో అధికంగా ఉంటాయట. వీటిలో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంపొందించి వివిధ అనారోగ్యాల నుంచి రక్షణ కల్పిస్తాయి. నల్ల ద్రాక్ష, నల్ల నువ్వులు కూడా ఇదే కోవకు చెందుతాయి. ఈ క్రమంలో వీటి వల్ల కలిగే కొన్ని ప్రయోజనాల గురించి తెలుసుకుందాం...

**నల్ల ద్రాక్ష......**

పుల్లపుల్లగా-తియ్యతియ్యగా ఎంతో రుచిగా ఉండే నల్ల ద్రాక్ష పండ్లలో ఎన్నో పోషకాలు నిండి ఉన్నాయంటున్నారు నిపుణులు.

- ఇవి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.
- కొవ్వులు కూడా చాలా తక్కువగా ఉండడం వల్ల బరువు తగ్గాలనుకునే వారు, గుండె జబ్బులున్నవారు వీటిని తీసుకోవచ్చు.
- వీటిని నేరుగానైనా తినవచ్చు. సలాడ్స్, స్మూతీస్, జామ్స్, రూపంలోనైనా ఆహారంలో చేర్చుకోవచ్చు.

**నల్ల నువ్వులు ....**

- నల్ల నువ్వులతో లడ్డూలు తయారుచేసుకోవడం, వీటిని సలాడ్స్‌లో గార్నిష్ కోసం వాడడం, బ్రెడ్-స్మూతీస్-సూప్స్ తయారీలో భాగం చేయడం. ఇలా నల్ల నువ్వులకు ఎన్నో రకాలుగా వాడచ్చు.
- రోజూ 2. గ్రాముల చొప్పున వీటిని తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది.
- ఇక ఇందులో ఉండే కొన్ని సమ్మేళనాలు క్యాన్సర్, గుండె జబ్బులు.. వంటి సమస్యలు దరిచేరకుండా కాపాడతాయి.



- నల్ల నువ్వుల్లో విటమిన్'బి', జింక్, మెగ్నీషియం, కాపర్, అన్‌శ్యాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి బాలింతల్లో పాల ఉత్పత్తిని పెంచుతాయి.
- ఎండ వల్ల చర్మ ఆరోగ్యం దెబ్బతినకుండా ఉండాలన్నా, జుట్టు ఒత్తుగా పెరగాలన్నా నల్ల నువ్వుల్ని ఆహారంలో చేర్చుకోవడంతోపాటు దీంతో తయారుచేసిన నూనెను కూడా ఉపయోగించడం మంచిదంటున్నారు నిపుణులు. ❑

# అందానికి మీనాకారి !






మీనా అంటే పర్షియన్ భాషలో స్వర్గం అని అర్థం. మీనాకారి అంటే నేరుగా స్వర్గం నుంచి దిగివచ్చిన అందం అని అర్థం. నీలిరంగుని ప్రత్యేక పద్ధతిలో నగలపై అద్దే ఈ కళ మొగలుల ద్వారా ప్రాచర్యంలోకి రావడంతో.. మొగల్ మీనాకారి అయ్యింది. ప్రస్తుతం ఈ మొగల్‌మీనాకారి పనితనంతో చేసిన గాజులు, నగలు ట్రెండుగా మారాయి. చూడముచ్చటైన అందాలతో అమ్మాయిల మనసు దోచుకుంటున్నాయి.









# దుమ్ముతో తిప్పలా?

పండగ వేళల్లో, వేడుకలప్పుడు ఇల్లంతా మెరిసేలా చేస్తాం. అసలే దుమ్ముతో పని! తుమ్ములు, దగ్గు.. అలర్జీల సమస్యలా? ఈ చిట్కాలను పాటించేయండి.

- గోరువెచ్చని నీటిలో తేనె కలిపి, రోజుకు రెండు మూడు సార్లు తాగండి. ఉపశమనం దొరుకుతుంది. దుమ్ము కాస్త లోపలికి వెళ్లిందంటే తుమ్ములు మొదలవుతాయి కొందరిలో! నిమ్మ, సిట్రస్ ఫలాలను ఎక్కువగా తీసుకోండి. వీటిల్లోని విటమిన్ సి అలర్జీలను దూరం చేస్తుంది. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి సమస్యను అదుపులోకి తెస్తుంది. గుమ్మడిలో పుష్కలంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు దగ్గు నుంచి ఉపశమనమిస్తాయి.
- పుదీనా ఆకులతో టీ చేసుకొని రోజులో మూడుసార్లు తాగండి. ఇందులో పంచదారకు బదులుగా బెల్లం లేదా తేనె వేసుకోవాలి. కాస్త నిమ్మరసమూ చేర్చుకుంటే రుచి బాగుంటుంది. పుదీనాలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, మెతాల్ గుణాలు తుమ్ములు, ముక్కు దురద వంటివి తగ్గిస్తాయి దుమ్ము కారణంగా వచ్చే తుమ్ములు, ముక్కు కారడాన్నీ తగ్గిస్తాయి.
- యూకలిప్టస్ ఆయిల్‌లో యాంటీ మైక్రోబియల్ గుణాలుంటాయి. ఇది తుమ్ములనే కాదు.. ఆగకుండా వచ్చే దగ్గు నుంచీ ఉపశమనం కలిగిస్తుంది. అర స్పూను కొబ్బరి నూనెలో 3,4 చుక్కల యూకలిప్టస్ ఆయిల్ కలిపి గొంతు, గుండె మీద రాస్తే సరి. వేడి నీటిలో కొన్ని చుక్కలు వేసి, ఆవిరి పీల్చినా ఉపశమనం ఉంటుంది.



- అలర్జీ లక్షణాలు కనిపించినప్పుడు ఆహారంలో ఎక్కువ మొత్తంలో నెయ్యిని చేర్చుకోండి. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా సమస్యను తగ్గిస్తాయట. అయితే కళ్లు తిరగడం, గుండెల్లో నొప్పిలా అనిపించడం, విపరీతమైన కళ్ల మంట వంటివి ఉంటే మాత్రం వైద్యులను సంప్రదించడం తప్పనిసరి. ❑

శ్వాస సంబంధ సమస్యలకు పుదీనా చక్కటి ఔషధంలా పనిచేస్తుంది. జలుబూ, గొంతునొప్పి లాంటి వాటిని వెంటనే తగ్గిస్తుంది. ఒక గిన్నెలో వేడినీటిని తీసుకుని దాంట్లో కొన్ని చుక్కల పుదీనా నూనె వేసి ఆవిరి పట్టు కున్నా ఉపశమనం లభిస్తుంది. ❑

**చెలి చిట్కా**

## పంచరతన్ హల్వా ..



వలసినవి : ఖర్జూరాలు : 20, ఎండుద్రాక్ష : పావు కప్పు, బెల్లంతురుము : అరకప్పు, పంచదార : పావుకప్పు, బాదం, జీడిపప్పు: 2 టీస్పూన్లు

**తయారు చేసే విధానం :**

- ఖర్జూరాల్లో గింజలు తీసి ఓ బాణలిలో వేయాలి. అందులోనే ఎండుద్రాక్ష కూడా వేసి అవి మునిగేవరకూ నీళ్లు పోసి మెత్తగా అయ్యేవరకూ ఉడికించి దించాలి.
- మిక్సీలో బాదం, జీడిపప్పు వేసి కాస్త గరుకుగా ఉండేలా పొడి చేయాలి. ఇప్పుడు దీన్ని విడిగా తీసి ఉంచాలి. అదే మిక్సీలోచల్లారిన ఖర్జూరాలూ ఎండుద్రాక్ష వేసి మెత్తగా రుబ్బాలి. తరువాత బాదం, జీడిపప్పు పొడ కూడ వేసి ఓ సారి తిప్పి తీయాలి.
- బాణలిలో బెల్లం, పంచదార వేసి అవి మునిగేవరకూ నీళ్లు పోసి గరిటెతో తిప్పుతూ చిక్కని ఉండ పాకం వచ్చేవరకూ ఉడికించాలి. ఇప్పుడు అందులో కిబ్బరి, రుబ్బిన ఖర్జూర మిశ్రమం వేసి, నెయ్యి కూడా వేసి బాగా తిప్పుతూ ఉడికించాలి. మిశ్రమం దగ్గరగా బాగా చిక్క బడ్డాక గసగసాలు చల్లాలి. ఇప్పుడు దీన్ని మరో సారి కలిపి నెయ్యి రాసిన ప్లేటులో వేసి ఆరాక ముక్కలుగా కోయాలి. ❑

# ఆమెలో భయాన్ని పోగొట్టండి..



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్ర:** మా అమ్మాయికి 18 ఏళ్ళు. మాది పల్లెటూరు. మాకు ఒక్కతే అమ్మాయి. అపురూపంగా పెంచాం. అమ్మాయి పట్టణానికి వెళ్లి చదువుకోవాలంటే భయపడుతున్నది. కొద్ది ఆలస్యంగా ఇటీవల ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ చేర్పించాం. అక్కడ హాస్టల్లో పెట్టాం. అయితే ఆమె హాస్టల్లో ఉండనని ఏడుస్తోంది. అమ్మను వదిలి ఉండలేనని, పట్టణంలో ఒక ఇల్లు తీసుకుని అమ్మ తోడుగా ఉంటే చదువుకుంటానని చెపుతున్నది. లేదంటే ఇంటికి వచ్చి పొరుగూరులో ఉన్న కాలేజీలో చదువుతానని మొండికేస్తోంది. ఆమె పట్టణంలో చేరిన గ్రూపు మా పొరుగూరి కాలేజీలో లేదు. పైగా ఇక్కడ అరకొరవసతులు, చాలీచాలని లెక్చరర్లతో కాలేజీ జరిగీ జరగకుండా ఉంది. మేము కూలి పనులు చేసి జీవనం సాగిస్తుంటాం. పట్టణంలో బాడుగ ఇల్లు తీసుకుని బిడ్డను చదివించే స్థోమత లేదు. ప్రభుత్వ కాలేజి దానికి అనుబంధంగా ఉన్న హాస్టల్ అయితే ఖర్చు లేకుండా చదివించవచ్చు. బాగా చదువుకుని ఉద్యోగం వస్తే ఆమె జీవితం బాగుపడుతుందని ఆశపడుతున్నాం. అయితే తాను హాస్టల్లో ఉండి చదువుకోలేనని ఏడుస్తోంది. కాలేజీ పేరుఎత్తితే ఏడుస్తున్నది. చేతులు చల్లబడిపోతున్నాయి. ఆకలి మందగించి అన్నం తినడం కూడా తగ్గించి వేసింది. ఒక్కోసారి గుండెదడ వస్తోంది. ఆమె మొండితనం చూసి విసిగిపోయిన మా ఆయన రోజు కొట్టి భయపెట్టి కాలేజీకి పంపించాలని చూస్తున్నాడు. పదెనిమిది ఏళ్ళ వయస్సు వచ్చిన అమ్మాయికి ఈ భయం ఏమిటో అర్థం కావడం లేదు. చిన్న పిల్లలను కొట్టి భయపెట్టి స్కూలుకు పంపడం చూశాం కాని ఇలా వయసుకు వచ్చిన పిల్లలను భయపెట్టి కాలేజికి పంపడం ఎక్కడా చూడలేదు. ఇంతకు మా అమ్మాయిని ఒప్పించి కాలేజీకి పంపడం సాధ్యవుతుందా లేదా అన్నది అర్థం కావడం లేదు. మాకు తెలిసిన వారిని అడిగితే సైకాలజిస్టుకు చూపిస్తే మంచిదన్నారు. సైకాలజిస్టు అయితే హిప్నాటిజం ద్వారా అమ్మాయిని మారుస్తారని చెప్పారు. అది నిజమేనా లేక ఇంకేదైనా మార్గం ఉందా? చెప్పగలరు. - ఒక సోదరి, నెల్లూరు.

**జవాబు:** అమ్మా మీ అమ్మాయి తీవ్రమైన భయం, ఆందోళనకు గురవుతున్నదని అర్థమవుతున్నది. ఈ భయాందోళనలు చిన్న వయసుల్లోనే కాదు యువత, వృద్ధుల్లో కూడా ఉంటుంది. ఆలోచనల దృక్పథంలో లోపం పరిస్థితులను బట్టి సర్దుకోలేకపోవడం, చాలా సున్నితమైన స్వభావం హార్మోన్ల అసమతుల్యత లాంటి పలు అంశాలు దీనికి కారణం. సాధారణంగా ఒక మోస్తరు భయాందోళనలు వివేకం కల్పిస్తే తగ్గిపోతాయి. కొందరిని అనునయించి, వివరించి, ప్రోత్సహించి, ఆత్మవిశ్వాసం కల్పించి మార్చవచ్చు. అయితే కొద్దిగా ఎక్కువగా ఉన్నప్పుడు కౌన్సెలింగ్ పద్ధతుల ద్వారా తగ్గించవచ్చు. ఆ వ్యక్తి భయం ఆందోళనకు గల కారణాలను అడిగి తెలుసుకుని పూర్తిగా విశ్లేషించాలి. వాటికి అనుగుణంగా వివేకం కల్పిస్తే ధైర్యం వస్తుంది. దీనినే కాగ్నెటివ్ బిహేవియర్ థెరపి అంటారు. అలాగే సిస్టెమాటిక్ డిసెన్సిటైజేషన్ పద్ధతి ద్వారా వారిలో తట్టుకునే శక్తిని పెంచవచ్చు. అంటే కొద్దికొద్దిగా సమస్యకు లేదా భయానికి దగ్గర చేయడం అన్నమాట. దీని ప్రకారం మీ అమ్మాయిని నెమ్మది నెమ్మదిగా కాలేజికి హాస్టల్‌కు అలవాటు చేయడం ఆమె అమ్మను వదిలి ఉండలేనంటున్నందున, ప్రిన్సిపాల్, వార్డెన్ అనుమతి తీసుకుని కొద్దిరోజులు తల్లిని హాస్టల్‌లో ఉంచడం ద్వారా భయాన్ని తగ్గించవచ్చు. నెమ్మదిగా అలవాటు అయిన తరువాత ఆమెను హాస్టల్లో ఉంచేసి తల్లి ఇంటికి వెళ్లవచ్చు. ఈ దశలో ఆమె తరగతిలోని సహ విద్యార్థులు, హాస్టల్లో కలిసి ఉండే వారితో స్నేహం పెంపొందించడం చాలా అవసరం. వారితో సాన్నిహిత్యం పెంపొందితే ఒంటరి తనం నుంచి బయట పడుతుంది. ఆమెలో బిడియం, సంకోచం, సిగ్గు లాంటివి ఉంటే వాటి నుంచి బయట పడే మార్గాలు నేర్పాలి. స్వీయ హిప్నాటిజం, విజవలైజేషన్ పద్ధతుల ద్వారా కూడ మానసిక స్థైర్యాన్ని పెంపొందించవచ్చు. అలాగే ఎక్స్‌పోజర్‌థెరపి. అపరెంట్ బిహేవియర్ టెక్నిక్స్ ఉపయోగించి భయం, ఆందోళనను దూరం చేయవచ్చు. ఇవన్నీ శాస్త్రీయ, సాంకేతిక పద్ధతులు కావడం వల్ల అనుభవం ఉన్న సైకాలజిస్టుల ద్వారా ఆచరింపజేయడం మంచిది. ఇక కుటుంబ సభ్యులు కూడ ఈ సమస్య పట్ల అవగాహన పెంచుకుని జాగ్రత్తలు పాటించాలి. అనవసరంగా నిందించడం మంచిది కాదు. భయానికి మరో భయం విరుగుడు అనుకుని కొట్టి భయపెడితే సమస్య మరింత జడిలమయ్యే ప్రమాదం ఉంది. ఆమె భయాన్ని, అందుకు గల కారణాలను శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలి. ఆమె బాధలు పూర్తిగా చెప్పుకోనివ్వాలి. ఆదరించి, ప్రోత్సహించి ధైర్యం చెప్పాలి. దీనితోపాటు ఆమెకు ఇష్టమైన పనులు, వ్యాపకాలు, అభిరుచులు తెలుసుకుని అందులో సమయం గడిపేలా చేయాలి. దీని ద్వారా సమస్య నుంచి కొంత ఉపశమనం చేయాలి. అలాగే ఒత్తిడి నిర్వహణా పద్ధతులను నేర్పిస్తే తట్టుకునే శక్తి పెరుగుతుంది. యోగ, ధ్యానం లాంటివి ఆచరించడం వల్ల కూడ మంచి ప్రయోజనం ఉంటుంది. కాగా ఆమెలో లక్ష్యం నిర్దేశించి, ఆ లక్ష్య సాధన పట దృష్టి నిలిపేలా చేస్తే మనసు డైవర్ట్ అవుతుంది. అలాగే ఆమె చదువులో ఏదైనా సమస్యలు ఉన్నాయా, హాస్టల్ రూములో ఉన్నవారివల్ల ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అన్నది కూడ తెలుసుకుని పరిష్కరించాలి. సమస్య మరీ తీవ్రంగా ఉంటే మాత్రం సైకియాట్రిస్టును కలిసి చికిత్స చేయిస్తే మంచిది. ❑



**వ్యధ**

# భగవంతుడే గొప్ప !

**సాయిబాబా ఇతరులతో** సంభాషిస్తూ ఫిబ్రవరి 20(1912)న 'భగవంతుడే అందరి కంటే గొప్పవాడు' అన్నారు పదే పదే. సాయిబాబాయే మరొకసారి 'ఎవరైతే గురువు యొక్క మహిమను, గొప్పతనమును గ్రహించెదరో, ఎవరైతే గురువుని హరిహర బ్రహ్మల (త్రిమూర్తుల) అవతారమని గ్రహించెదరో వారే ధన్యులు' అంటారు. గురువు ఎప్పుడూ తాను భగవంతుని కంటే అధికుడనని చెప్పడు. సాయి అనేక దివ్య లీలలను ప్రదర్శించినా అవన్నీ తన గురు ప్రసాదమని, భగవంతుని కృపే అన్నారు గాని తన గొప్ప తనమని ఎనాడూ చెప్పలేదు. అన్ని మతాలలోను అంతే. ఒక ఉదాహరణ : ఫరీదుద్దీన్ గంజ్ శక్కర్ గురువు కుతుబుద్దీన్ భక్తియార్ కాకి. గురూజీ ఒకసారి ఫరీద్ గృహానికి వచ్చేవాడు. ఆ గురువుకి నిద్ర లేవగానే వేడి నీటితో కాలకృత్యాలు తీర్చుకోవటం అలవాటు ఫరీద్ ఆ ఏర్పాట్లు చేస్తాడు. ఆ రోజు రాత్రి వాన కురుస్తోంది. కటిక చీకటి కమ్మేసింది. ఎక్కడా దీపమే లేదు, ఫరీద్ గృహంలో నిప్పులేదు. తెల్ల వారగానే గురువుకి వేడి నీరు ఎలా సరఫరా చేసేది? వాన తగ్గగానే నిప్పుకోసం వేట మొదలెట్టాడు. దూరంగా మిణుకు, మిణుకు మంటు ఒక దీపం కనిపించింది. ఆ ఇంటికి వెళ్లి తలుపు తట్టగానే ఒకామె తలుపు తీసి 'ఇది వేశ్యాగృహం. ఎందుకు వచ్చారు'? అన్నది. అతడు కారణం చెప్పాడు. 'అయితే అందుకు ఖరీదు చెల్లించాలి' అంది ఆమె. నా దగ్గర డబ్బులు లేవు అన్నాడు అతను. నీకు నిప్పు కావాలంటే నీ రెండు కళ్లల్లోని ఒక కంటి గుడ్డు కావాలి అంది. అతను వెంటనే కత్తితో తన కంటి గడ్డును తీసి ఇచ్చి ఆమె ఇచ్చిన నిప్పుతో ఇంటికి వెళ్లాడు. తెల్లవారుతోంది గురువు గారికి వేడి నీటిని సిద్ధం చేసాడు. 'కంటికి ఆ కట్టేమిటి' అని ప్రశ్నించాడు గురువు గారు. 'ఏదో మంట గా ఉండి నీరు కారు తోంది. అందుకే కట్టుకట్టాను అని సమాధాన మిచ్చాడు శిష్యుడు. అంతా బాగానే ఉన్నది. ఏది కట్టు విప్పు అది గురువు ఆదేశం. శిష్యుడు కట్టు విప్పాడు. పోయిన కన్ను స్థానంలో కన్ను వచ్చింది. ఆశ్చర్యపోయాడు శిష్యుడు. ఇది భక్తియార్ గురులీల. ఇప్పుడు వచ్చి కన్ను కొంచెం చిన్నగా ఉంటుంది. ఎందుకంటే దైవతో సమానంగా అత కన్ను ఇవ్వకూడదు గదా! అన్నాడు. అదిదైవానికి గురువు ఇచ్చే గౌరవం.



- యం.పి.సాయినాథ్

**ఆధ్యాత్మికం**



## నాగ్‌పూర్‌పిచ్‌ను పరిశీలించిన ఆసీస్ హెడ్‌కోచ్

**నాగ్‌పూర్:** భారత్‌ఆస్ట్రేలియాలమధ్య జరిగే తొలి టెస్టుమ్యాచ్‌కి నాగ్‌పూర్ ఆతిథ్యం ఇస్తోంది. గురువారం ఉదయం 9.30 గంటలకు మ్యాచ్‌ప్రారంభం అవుతుండగా ఇప్పటికే రెండుజట్ల ఆటగాళ్లు అక్కడికి చేరుకుని నెట్‌లోప్రాక్టీస్‌చేస్తున్నారు. మ్యాచ్‌కి ముందు నాగ్‌పూర్‌పిచ్ ఆస్ట్రేలియా హెడ్‌కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్‌తోకలిసి వైస్ కెప్టెన్ స్టీవ్‌స్మిత్ పరిశీలిస్తూ కనిపించాడు. నాగ్‌పూర్ పిచ్ స్పిన్‌కి అనుకూలం అయితే క్యూరేటర్ మాటల్ని బట్టిచూస్తుంటే పిచ్‌డ్రైగా ఉండి తొలిరోజునుంచే బంతి తిరిగే సూచనలున్నాయి. అలాఅయితే భారత స్పిన్నర్లు రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్‌లను ఎదుర్కొనడం ఆసీస్ బ్యాటర్లకు సవాలే. ముఖ్యంగా ఆసీస్‌పై మెరుగైన రికార్డు ఉన్న అశ్విన్‌కు వికెట్ల పండగేనని చెప్పాలి. అశ్విన్‌ను ఎదుర్కొనేందుకు నెట్స్‌లో ప్రత్యేకించి ఆసీస్ టాప్ ఆర్డర్ బ్యాటర్లుప్రాక్టీస్‌చేస్తున్నారు. అశ్విన్‌బౌలింగ్ తరహాలోనే ఉన్న బరోడా బాబు మహేష్ పితియాని నెట్స్‌కు పిలిపించుకుని మరీ ఆతని బౌలింగ్‌లో ఆసీస్‌బ్యాటర్లు ప్రాక్టీస్‌చేసారు. మహేస ప్రాక్టీస్ సెషన్‌లో ఆరుసార్లు స్టీవ్‌స్మిత్‌ని ఔట్‌చేసాడట. అశ్విన్ బౌలింగ్ ఎదుర్కొనేందుకు మేం సిద్దమేనంటున్న బ్యాటర్లు లోలోపల కంగారుగానే ఉంది. ఆసీస్‌పై టెస్టుల్లో అశ్విన్ ఇప్పటికే 89 వికెట్లు తీసాడు. కేవలం 18 టెస్టుల్లోనే ఈ రికార్డుసాధించాడు. దీనితో అశ్విన్‌తోనే ఆసీస్‌కు ఎక్కువప్రమాదం ఉందని ఆ దేశ మాజీక్రికెటర్లు చెపుతున్నారు.

## పిచ్‌పైకాదు ఆటపై దృష్టిపెట్టాలి

### ఆసీస్ ఆరోపణలకు కెప్టెన్ కౌంటర్ అటాక్



**నాగ్‌పూర్:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీ ప్రారంభానికి ఒక్కరోజుముందు తొలతిటెస్టు జరిగే నాగ్‌పూర్‌పిచ్‌పై ఆస్ట్రేలియా మాజీలు అక్కడి మీడియాలుచేస్తున్న ఆరోపణలను భారత్‌కెప్టెన్ తీవ్రంగాఖండించారు. పిచ్‌ను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన ఆరోపణలపై రోహిత్ స్పందిస్తూ ఆటపై దృష్టిపెట్టాలని, పిచ్‌పై కాదని కౌంటర్ అటాక్ చేసాడు. మీడియాతో రోహిత్‌మాట్లాడుతూ ఆటపై దృష్టిపెట్టండి పిచ్‌పై కాదు. ఇక్కడ ఆడే 22 మంది ఆటగాళ్లు నాణ్యమైన ఆటగాళ్లే అంటూ జవాబిచ్చాడు. ఇక పిచ్‌గురించి మాట్లాడు తూ ఇది స్పిన్నర్లకు సహకరిస్తుందని ఈపరిస్థితుల్లోస్ట్రైక్ రొటేట్‌చేయడం ఎంతోముఖ్యమన్నాడు. ప్రణాళికతో ఆడాల్సి ఉంటుందని, ఒక్కొక్కరికి ఒక్కో పద్ధతి ఉంటుందని, కొందరు స్వీప్‌షాట్లు ఆడటానికి ఇష్టపడతారని, కొందరు బౌలర్‌పైనుంచి కొట్టేప్రయత్నంచేస్తారని స్ట్రైక్‌రొటేట్‌చేయడం అవసరమని కొన్నిసార్లు ఎదురుదాడి చేయాలని రోహిత్ వెల్లడించాడు. సిరీస్‌పై మాట్లాడుతూ ఇదొక ఛాలెంజింగ్ సిరీస్ అని ఈసిరీస్ గెలవాలనుకుంటున్నామని సన్నద్ధతే కీలకమని మనం బాగా సిద్దమైతే అందుకు తగిన ఫలితాలు రాబట్టుకోగలమని హిట్‌మాన్ కెప్టెన్ అన్నాడు.

### టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు

# టీమిండియా రిహార్సల్స్



## నేడు నాగ్‌పూర్‌లో ఆసీస్ వర్సెస్ భారత్ తొలి టి20

**నాగ్‌పూర్:** ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ వేటలో ఉన్న టీమిండియాకు అసలు సిసలు పరీక్ష ప్రారంభం అవుతోంది. ఫైనల్ చేరాలంటే తప్పకుండా నెగ్గాల్సిన సిరీస్‌లో పటిష్టమైన ఆస్ట్రేలియాతో తలపడుతోంది. గురువారంనుంచి నాగ్‌పూర్‌వేదికగా జరిగే తొలి టెస్టులో జట్టు పేయర్లు నాగ్‌పూర్‌లోనే ప్రాక్టీస్‌ను ఇరుజట్లు ముమ్మరంచేసాయి. సొంత అభిమానులమధ్య మరోసారి ఆధిపత్యం చాటిచెప్పాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ఇదే సమయంలో ఈసారి టీమిండియాకు గట్టిపోటీ ఇచ్చే లక్ష్యంతో ఆసీస్ ఉంది. మన పిచ్‌లలో ఉండే సహజసిద్దమైన స్పిన్‌కు రెడీ అయినట్లు టీం వెల్లడించింది. ఇక ఆస్ట్రేలియాతో జరిగే తొలిటెస్టు తుదిజట్టు ఎంపికపై టీమిండియా ఎటూ తేల్చుకోలేకుండా ఉంది. ఎవరిని ఆడించాలి ఎవరిని బెంచ్‌కి పరిమితంచేయాలో పాలుపోవడంలేదు. కోచ్‌ద్రావిడ్, కెప్టెన్ రోహిత్‌లు తికమక పడుతున్నట్లు అంచనా. ఇక ముగ్గురు స్పిన్నర్లు ఇద్ద పేసర్ల ఫార్ములాతో బరిలోకి రావాలా లేక ముగ్గురు స్పిన్నర్లు, ముగ్గురుపేసర్లతో బరిలోకి దిగాలా అన్నది సందిగ్ధంగా ఉంది. మొదటి దానికే టీమ్‌మేనేజ్‌మెంట్ ఓటువేస్తున్నట్లు కనిపిస్తోంది.

పిచ్‌స్పిన్‌కావడంతో ఇద్దరుపేసర్లతో బరిలోకి దిగే అవకాశంలేకపోలేదు. దాంతో తొలిటెస్టులో సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, అక్షర్‌పటేల్‌లు బెంచ్‌కేపరిమితం కావాల్సి ఉంటుంది. రిషబ్‌పంత్ లేనందున వికెట్‌కీపర్ శ్రీకర్‌భరత్ అరంగేట్రంచేయవచ్చని అంచనా. టి20 ఫార్మాట్‌లో దంచి కొట్టి ఆల్‌ఫార్మాట్‌ప్లేయర్‌గామారిన సూర్యకుమార్ యాదవ్ టెస్టుల్లో అరంగేట్రంచేసేందుకు మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ఓపెనర్లుగా గిల్ రోహిత్‌లు బరిలోకి వస్తారని, రాహుల్ ఐదోస్థానంలో బ్యాటింగ్‌కు రావచ్చని అంచనాలున్నాయి. నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరుగుతుంది. భారత్ స్వదేశంలో 2017 బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీని గెలిచింది. తుదిజట్టు అంచనాగా రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్; రవీంద్రజడేజా, కెఎస్‌భరత్, ఆర్ అశ్విన్; కుల్దీప్‌యాదవ్, మహ్మద్ షమీ, మహ్మద్‌సిరాజ్‌లు ఉంటారు.

### లండన్ ఓవల్ గ్రౌండ్‌లో ప్రపంచ

# టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్స్

### జూన్ ఏడునుంచి 11వరకూ టైటిల్‌ఫైట్

**దుబాయ్:** ఐసిసి ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ 2021:23 ఎడిషన్‌కు సంబంధించి తుది ముహూర్తం ఖరారయింది. ఇంగ్లండ్‌లోని ఓవల్ మైదానం వేదికగా వచ్చే జూన్ ఏడునుంచి 11వరకూ ఈ టైటిల్‌ఫైట్ నిర్వహిస్తామని ఐసిసి బుధవారం ప్రకటించింది. జూన్ 12ను రిజర్వుడేగా కేటాయించింది. ఆస్ట్రేలియా ఈ పోటీల్లో ఇప్పటికే ఫైనల్‌చేరగా మరో బెర్త్‌కోసం టీమిండియా, శ్రీలంక దక్షిణాఫ్రికాలు పోటీపడుతున్నాయి. రెండేళ్లపాటు తొమ్మిదిజట్లమధ్య జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో మొత్తం 24 టెస్టుల్లో 61 మ్యాచ్‌లు జరగనున్నాయి. భారత్ ఆస్ట్రేలియా మధ్య గురువారంనుంచి ప్రారంభం కాబోతున్న నాలుగు టెస్టుల సిరీస్ ఇరుజట్లకు ఈ ఛాంపియన్‌షిప్‌లో చివరిది. న్యూజిలాండ్‌తో శ్రీలంక, వెస్టిండీస్‌తో దక్షిణాఫ్రికా రెండు టెస్టల సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ ఛాంపియన్‌షిప్ పాయింట్లపట్టికలో ఆస్ట్రేలియా జట్టు 136 పాయింట్లతో టాప్‌లో ఉంది. 14 మ్యాచ్‌లు ఆడిన భారత్ 8మ్యాచ్‌ల్లో గెలిచి 99 పాయింట్లతో రెండోస్తానంలో ఉంది. పది మ్యాచ్‌లు ఆడి ఐదు విజయాలతో 64 పాయింట్లతో శ్రీలంక మూడోస్థానంలో ఉంది. దక్షిణాఫ్రికా కూడా 13 మ్యాచ్‌లు ఆడి ఆరువిజయాలతో 74 పాయింట్లతో నాలుగోస్థానంలో ఉంది. కానీ ఆసీస్‌మాత్రం 15 మ్యాచ్‌లు ఆడి పది విజయాలుసాధించింది. కరోనా టైమ్‌నుంచి జట్ల ర్యాంకింగ్‌లను పాయింట్ల ఆధారంగా కాకుండా మ్యాచ్‌ల గెలుపుశాతం ఆధారంగా నిర్ణయించారు. ఆసీస్‌కు 75.56శాతం, భారత్ 58.93శాతం, శ్రీలంక 53.33శాతం, దక్షిణాఫ్రికా 48.72శాతం చొప్పున టాప్ నాలుగుస్థానాల్లో ఉన్నాయి. ఆస్ట్రేలియాతోప్రారంభం అవుతున్న నాలుగు టెస్టుల సిరీస్‌ను గెలిస్తేనే భారత్‌కు ఫైనల్ బెర్త్ దక్కుతుంది. కనీసం రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా ఫైనల్ బెర్త్ ఆశలుంటాయి. ఓడితే మాత్రం బెర్త్‌చేజారిపోతుంది. ఈ సిరీస్‌కి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. డబ్ల్యుటిసి తొలి ఎడిషన్‌లో అసాధారణప్రదర్శనతో ఫైనల్స్‌కుచేరిన టీమిండియా కీలక ఫైనల్‌లోమాత్రం న్యూజిలాండ్‌చేతిలో ఓటమి పాలయింది. వర్షం అంతరాయంతో ఆరురోజులుపాటుజరిగిన ఈమ్యాచ్‌లో టీమిండియా అవకాశాలు దెబ్బతిననఅనయి. ఇక ఐపిఎల్ 2023 సీజన్‌తర్వాత తాజా ఎడిషన్ ఫైనల్‌జరగనుండటం టీమిండియాకకు ప్రతికూలం కావచ్చని నిపుణుల అంచనా.



## రాహుల్‌కంటే గిల్ బెటర్!

### ఓపెనర్లపై నెటిజన్లలోపోటీ

**న్యూఢిల్లీ:** భారత టెస్టుజట్టులో ఓపెనింగ్ స్థానం కోసం పోటీ పెరిగింది. కెప్టెన్ రోహిత్‌శర్మ ఓపెనర్‌గా రావడం లాంఛనమే అయితే ఆతనికి జోడీ ఎవరు అనేది ఇపుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఆసీస్‌తో నాగ్‌పూర్ వేదికగా గురువారంనుంచి తొలిటెస్టుమ్యాచ్‌ప్రారంభం అవుతోంది. ఇప్పటివరకూ కెఎల్‌రాహుల్, శుభమన్‌గిల్‌లలో ఎవరు ఓపెనర్ అన్నది నిర్ధారణ కాలేదు. కెప్టెన్‌కూడా స్పష్టత ఇవ్వడంలేదు. గిల్‌పరంగాచూస్తే కొన్నిరోజులుగా సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. సెంచరీ, డబుల్‌సెంచరీతో ఓపెనింగ్‌స్థానంకోసం మూడు ఫార్మాట్లలోను గట్టిపోటీనిస్తున్నాడు. కెఎల్ రాహుల్ మాత్రం అంత టచ్‌లో లేనట్లు కనిపిస్తోంది. గ తేడాది గాయం నుంచి కోలుకుని జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చిన తర్వాత కనీసం ఒక్కసిరీస్ లోకూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. దాంతో కెఎల్‌రాహుల్‌తో పోలిస్తే శుభమన్‌గిల్‌కే నెటిజన్లనుంచి ఎక్కువమద్దతు లభించింది. మాజీ హెడ్‌కోచ్‌రవిశాస్త్రికూడా నెటిజన్లకే మద్దతిచ్చాడు. రాహుల్ ప్రస్తుతం భారత టెస్టుజట్టుకు వైస్‌కెప్టెన్‌గా ఉన్నాడు. అయితే వైస్ అయినంతమాత్రాను తుదిజట్టులో ఆటోమేటిక్‌ఛాయిస్‌గా ఎంపికచేయాల్సిన అవసరం లేదని రవిశాస్త్రి అన్నాడు. ఫుట్‌వర్క్, షాట్ సెలక్షన్ పరంగా ప్రస్తుతం రాహుల్‌కంటే గిల్‌మెరుగ్గా ఉన్నాడని కితాబిచ్చిన రవిశాస్త్రి తుదిజట్టు ఎంపికనిర్ణయం మాత్రంపూర్తిగా జట్టు మేనేజ్‌మెంట్‌దేనని తేల్చేసాడు.

## నాగ్‌పూర్ పిచ్‌పై కోచ్‌ద్రావిడ్ అసంతృప్తి



**నాగ్‌పూర్:** భారత్ ఆసీస్‌జట్లమధ్యజరిగే బోర్డర్ గావస్కర్‌ట్రోఫీలో చర్చలన్నీ పిచ్‌పైనే జరుగుతున్నాయి. భారత్ తమకు అనుకూలంగా ఉండే స్పిన్ వికెట్లను తయారుచేసిందని ఆసీస్‌మీడియాతోపాటు ఆజట్టు ఆటగాళ్ల చేసిన ఆరోపణలతో టీమిండియా హెడ్‌కోచ్ నాగ్‌పూర్‌పిచ్‌పై అసంతృప్తి వ్యక్తంచేసాడు. పిచ్‌లు తమకు అననుకూలంగా ఉండేవిధంగా సిద్ధంచేసుకుంటున్నదన్న ఆసీస్ ఆరోపణలను పట్టించుకోని భారత్ టర్నర్ వికెట్‌ను సిద్ధంచేయాలని క్యూరేటర్‌ను కోరింది. నాగ్‌పూర్ టెస్ట్‌కోసం సిద్ధంచేసిన పిచ్‌పై ద్రవిడ్ అసంతృప్తి వ్యక్తంచేసాడు. మ్యాచ్‌ప్రారంభానికి 72 గంటలముందు పిచ్‌ను మార్చాలని క్యూరేటర్‌ను ద్రవిడ్‌కోరినట్లు తేలింది. రెండుమూడురోజులుగా భారత్‌జట్టు తొలిటెస్టుజరగనున్న విసిఎ స్టేడియం సెంటర్ వికెట్‌పై ప్రాక్టీస్‌చేసింది. హటాత్తుగా ద్రవిడ్‌మ్యాచ్ ప్రారంభానికిమూడురోజులముందు పిచ్‌మార్చాలని కోరడంతో అధికారులు, క్యూరేటర్లు రాత్రిపగలు కొత్తపిచ్‌ను సిద్ధంచేసేందుకు ప్రయత్నించారు. పిచ్‌ను మార్చితే సైట్‌స్క్రీన్స్‌ను కూడా అందుకు తగ్గట్లు సర్దుబాటుచేయాలి. స్పిన్‌ఫ్రెండ్లీ పిచ్‌లపై ఆడేందుకు టీమిండియాను హెడ్‌కోచ్ సిద్ధంచేయడమే ఈమార్పుకు కారణం.

# ఆర్‌బిఐ మరోసారి రెపో రేట్ల పెంపు

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** యూనియన్ బడ్జెట్ తర్వాత రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొత్త యేడాది తన తొలి మానిటరీ పాలసీ సమావేశాన్ని నిర్వహిస్తోంది. బుధవారం నిర్వహిస్తున్న సమీక్షా సమావేశంలో కీలక వడ్డీరేటు అయిన రెపోరేటును 25 పాయింట్ల మేర పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మూడు రోజుల పాటు జరిగిన ఎంసిసి సమావేశాల్లో చివరి రోజున గవర్నర్ శక్తికాంత దాస్ రేట్ల ప్రకటన చేశారు. రిటైల్ ద్రవ్యోల్బణం మోడరేషన్ సంకేతాలను చూపడం, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 6శాతం ఎగువ టాలరెన్స్ స్థాయి కంటే తక్కువగా ఉండడం, ఏప్రిల్ నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం కావడం లాంటి కారణాల వల్ల సెంట్రల్ బ్యాంకు ఈ సారి రేట్ల పెంపులో దూకుడు తగ్గించింది. గతంలో మాదిరిగా కొనసాగితే జిడిపి వృద్ధి మందగిస్తుందని నిపుణులు అంచనా వేసిన తరుణంలో కీలక వడ్డీరేట్ల పెంపులో ఆర్‌బిఐ జాగ్రత్తగా ముందుకు సాగుతున్నట్లు చెప్పుకోవచ్చు. ద్రవ్యోల్బణం



కారణంగా రిజర్వ్‌బ్యాంకు 2022 మే నుంచి రెపోరేటు పెంపును కొనసాగిస్తోంది. అప్పట్లో మొదటిసారి 40బేసిస్‌పాయింట్లను పెంచింది. ఆ తర్వాత మూడు సార్లు జూన్ నుంచి అక్టోబర్ మధ్య నిర్వహించిన ఎంపిసి సమావేశాల్లో 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటును ఆర్‌బిఐ పెంచింది. చివరిగా డిసెంబర్‌లో నిర్వహించిన ద్రవ్యపరపతి సమావేశంలో రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్ల పెంపులో దూకుడును కొంత తగ్గించి 35 బేసిస్ పాయింట్లకు పరిమితంచేసింది. దీంతో ప్రస్తుతం రెపొ రేటు 6.25 శాతానికి చేరుకుంది. రిజర్వ్ బ్యాంకు తన వడ్డీరేట్లను పెంచడం వల్ల గృహ రుణాలు, కారు లోన్స్, పర్సనల్ లోన్స్ వంటివి కొంతమేర ఖరీదు కానున్నాయి. ఇది రుణగ్రహీతలకు కొంత భారాన్ని కలిగిస్తున్నప్పటికీ పొదుపరులకు మాత్రం మంచి వడ్డీ ఆదాయం లభిస్తోంది. వడ్డీరేట్ల పెరుగుదల కారణంగా బ్యాంకు డిపాజిట్లపై రేట్లు మరింత ఆకర్షణీయంగా మారాయి.


# 'జూమ్'లో 1300 మంది ఔట్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 8:** ఇప్పుడు అమెరికన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ కంపెనీ జూమ్ వంతు వచ్చింది. తమ మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 15శాతం అంటే దాదాపు 1,300 మంది ఉద్యోగులను ఇంటికి పంపేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు తమ బ్లాగ్ ద్వారా ఉద్యోగులకు తెలియచేసింది. సంస్థలోని ప్రతి విభాగంలోనూ ఉద్యోగుల కోత ఉంటుందని జూమ్ సిఇఒ ఎరిక్ యాన్ తెలిపారు. నిర్ణయం కఠినమైనదే అయినా తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకోవాల్సి వచ్చిందని, కష్టపడి పనిచేసే, నైపుణ్యం ఉన్న తమ సహచరులను తొలగించక తప్పడం లేదని చెప్పారు. తన వేతనంతో పాటు, ఇతర ఎగ్జిక్యూటివ్‌ల వేతనంలోనూ కోత ఉంటుందని ఈ సందర్భంగా ఎరిక్ పేర్కొన్నారు. కంపెనీ వ్యవస్థాపకుడిగా, సిఇఒగా ఉద్యోగుల తొలగింపునకు పూర్తి బాధ్యత తనదేనని అన్నారు. మాటల్లోనే కాకుండా తనపై సొంతంగా చర్యలు తీసుకోవడం ద్వారా దానికి బాధ్యత వహిస్తానని పేర్కొన్నారు. అందులో భాగంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో తన వేతనాన్ని 98 శాతం తగ్గించుకుంటున్నట్లు చెప్పారు. అలాగే ఎగ్జిక్యూటివ్ లీడర్‌షిప్ బృందం సభ్యులు కూడా తమ మూల వేతనాలను 20శాతం తగ్గించుకుంటారని వివరించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కార్పొరేట్ బోనస్‌ను కూడా వారు కోల్పోతారని తెలిపారు.

## అదానీకి మహారాష్ట్ర ప్రాజెక్టు అప్పగింత


**ముంబై, ఫిబ్రవరి 8:** హిండెన్‌బెర్గ్ ఆరోపణలతో ఒక్కసారిగా అందరూ ఉన్న ఏకాకిగా మారారు దిగ్గజ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ. దేశీయంగానే కాకుండా అంతర్జాతీయంగా అనేక సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి. కానీ ఇది జరిగి దాదాపు రెండు వారాలు గడుస్తున్న తర్వాత పరిస్థితులు పూర్తిగా మారినట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర ప్రభుత్వం తన తాజా నిర్ణయంతో అదానీకి అండగా నిలుస్తోంది. అతిపెద్ద మురికివాడగా ఉన్న ధారావీని రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టును అధికారికంగా అదానీ గ్రూప్‌కు అప్పగించడానికి సన్నాహాలు చేస్తోంది ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం. ప్రాజెక్టును అదానీ గ్రూప్‌కు అప్పగించడానికి



ప్రభుత్వ తీర్మానాన్ని జారీచేయనున్నట్లు డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టును దక్కించుకునేందుకు గతంలో అదానీ గ్రూప్ బిడ్ దాఖలు చేసిన విషయం విదితమే. అంచనా వేసిన రూ.23 వేల కోట్ల ప్రాజెక్టు కోసం రూ.5,069 కోట్లకు వేలం జరిగింది. ఈ ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతంలోని మురికివాడల ప్రజలు లబ్ధి పొందనున్నారు. ఈ ప్రాజెక్టు కింద ధారవిలోని మురికివాడల్లో నివసిస్తున్న అర్హులైన ప్రజలు ఉచితంగా ఇళ్లను పొందనున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న విషయం విదితమే. ప్రాజెక్టు రద్దును సవాలుచేస్తే దుబాయ్‌కి చెందిన సెక్లింక్ గ్రూప్ దాఖలు చేసిన కేసు బాంబే హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ, గత డిసెంబరులో అదానీ గ్రూప్‌కు ఈ ప్రాజెక్టును అప్పగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికి అవసరమైన 47 ఎకరాల రైల్వే భూమిని జాయింట్ మేనేజ్‌మెంట్ చివరి దశలో ఉంది.

## బ్యాంకు రుణాలపై అదానీ ఎఫెక్ట్ ఉండదు: ఫిచ్, మూడీస్


**ముంబై, ఫిబ్రవరి 8:** అదానీ గ్రూప్, హిండెన్‌బెర్గ్ వివాదం నేపథ్యంలో రేటింగ్ దిగ్గజాలు కీలక వ్యాఖ్యలు చేశాయి. అదానీ గ్రూపునకు బ్యాంకుల రుణాలు వాటి 'రుణ నాణ్యతపై' ప్రభావితం చూపే భారీ స్థాయిలో లేవని గ్లోబల్ రేటింగ్ దిగ్గజాలు ఫిచ్, మూడీస్ పేర్కొన్నాయి. అవసరమైతే వాటికి ఆ స్థాయిలో ప్రభుత్వం నుంచి మూలధన మద్దతు అందే అవకాశం ఉందని కూడా విశ్లేషించాయి. ప్రైవేట్ రంగ బ్యాంకుల కంటే ప్రభుత్వ రంగ బ్యాంకులు అదానీ గ్రూప్‌కు ఎక్కువ రుణాలు ఇచ్చినప్పటికీ, అవి ఆయా బ్యాంకుల మొత్తం రుణాలలో ఒక శాతం కంటే తక్కువగా ఉన్నాయని మూడీస్ పేర్కొంది. 'భారతీయ బ్యాంకుల కార్పొరేట్ రుణాల మొత్తం నాణ్యత స్థిరంగా ఉంది. అయితే గత కొన్ని సంవత్సరాలలో చిన్న స్థాయి కార్పొరేట్‌లు నష్టపోయాయి. ఇది కొన్ని బ్యాంకుల కార్పొరేట్ రుణ పుస్తకాలలో భారీ వృద్ధిని నిలువరించింది అని మూడీస్ విశ్లేషించింది. ఏదైనా అవసరమైతే అసాధారణ రీతిలో బ్యాంకింగ్‌కు ప్రభుత్వ మూలధన మద్దతు ఉంటుందనడంలో సందేహం లేదని ఫిచ్ తన నివేదికలో పేర్కొంది.



అదానీ గ్రూప్‌కు దేశ దిగ్గజ బ్యాంకు రుణాలు రూ.27వేల కోట్లు. పంజాబ్ నేషనల్ బ్యాంకు వాటా రూ.7 వేల కోట్లు. ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంకు మొత్తం రుణాల్లో అదానీ గ్రూప్ రుణ వాటా 0.94 శాతం. దేశ మౌలిక రంగం పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్న అదానీ గ్రూప్‌కు కష్టాలు కొనసాగితే, మధ్యకాలికంగా అది దేశ ఆర్థిక వృద్ధిపై నామమాత్రపు ప్రభావమే చూపుతుందని ఫిచ్ అంచనా వేస్తోంది.

## ఫైనాన్స్, ఐటి రంగాల మద్దతు

**ముంబై, ఫిబ్రవరి 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. దీంతో రెండు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఊహించినట్లుగానే ఆర్‌బిఐ రెపోరేటును 25 బేసిస్ పాయింట్ల మేర పెంచడం సూచీలపై పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో సెన్సెక్స్ 377 పాయింట్లు పుంజుకొని 60,663.79 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 150 పాయింట్ల లాభంతో 17,871.70 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, రిలయన్స్, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎల్‌అండ్‌టి, భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.50గా ఉంది. అదానీ విల్మర్ మూడవ త్రైమాసిక ఫలితాల్లో 15శాతం లాభాన్ని నమోదు చేసింది. దీంతో అక్టోబర్–డిసెంబర్ త్రైమాసికంలో ఏకీకృత నికర లాభం రూ.246.11 కోట్లకు చేరింది. గతేడాది ఇదే త్రైమాసికంలో లాభం రూ.211.41 కోట్లుగా నమోదైంది. మొత్తం ఆదాయం కూడా 14,398.08 కోట్ల రూపాయల నుంచి 15,515.55 కోట్ల రూపాయలకు పెరిగింది.



## క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే నాణేలు!

**ముంబై, ఫిబ్రవరి 8:** చిల్లర సమస్యకు చెక్‌పెడుతూ ముఖ్యంగా నాణేల చలామణిని ప్రోత్సహిస్తూ భారతీయ రిజర్వ్ బ్యాంకు సరికొత్త పరిష్కారాన్ని తీసుకొస్తోంది. కొన్ని ముఖ్యమైన బ్యాంకులతో కలిసి క్యూఆర్ కోడ్ బేస్డ్ కాయిన్ వెండింగ్ మిషన్లను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ద్రవ్య విధాన ప్రకటన సందర్భంగా తెలియచేశారు. ఎంపిక చేసిన 12 నగరాల్లోని 19 ప్రాంతాల్లో ఈ మిషన్లను పైలట్ ప్రాజెక్ట్ కింద ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సాధారణంగా కాయిన్ వెండింగ్‌మిషన్లలో మనం నోట్లు పెడితే అందుకు తగినంత నగదు నాణేల రూపంలో వస్తుంది. కానీ నోట్లు



లేకుండా నగదు నాణేల రూపంలో కావాల్సిన వారు ఈ మిషన్ల ద్వారా పొందవచ్చు. ఇతర కాయిన్ వెండింగ్ మిషన్‌ల మాదిరిగా కాకుండా ఇది యుపిఐ వ్యవస్థ అనుసంధానంతో పనిచేస్తుంది. కాయిన్స్ కోసం నోట్లు ఇవ్వాల్సిన పనిలేదు. వినియోగదారులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమకు కావాల్సిన నాణేలు, అవసరమైన డినామినేషన్‌లో పొందవచ్చు. పైలట్ ప్రాజెక్ట్ కింద మొదట ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఈ మిషన్ల పనితీరు, ఉపయోగాన్ని పరిశీలించిన తర్వాత ఇతర ప్రాంతాలకు విస్తరించి నాణేల విస్తృత చలామణికి సంబంధించి బ్యాంకులకు గైడ్‌లైన్స్ ఇవ్వనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ పేర్కొన్నారు.

## మైక్రోసాఫ్ట్ 'బింగ్' సెర్చ్ ఇంజిన్ లాంచ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** సెర్చ్ ఇంజిన్ మార్కెట్‌లో గూగుల్ ఆధిపత్యానికి చెక్‌పెట్టేలా మైక్రోసాఫ్ట్ సంస్థ తాజాగా కొత్త బింగ్ సెర్చ్ ఇంజిన్‌ను ప్రారంభించింది. మైక్రోసాఫ్ట్ సారథ్యంలోని చాట్‌బాట్ 'చాట్‌జిపిటి'కి పోటీగా గూగుల్ బార్డ్ పేరిట తన చాట్‌బాట్‌ను పరిచయం చేసిన మరుసటి రోజు మైక్రోసాఫ్ట్ కొత్త 'బింగ్'ను వినియోగదారుల ముందుంచింది. చాట్‌జిపిటి కంటే అధిక సామర్థ్యం కలిగిన లాంగ్వేజ్ మోడల్‌తో ఈ సెర్చ్ ఇంజిన్‌ను తీర్చిదిద్దింది. కొత్త బింగ్‌తో పాటూ ఎడ్జ్ బ్రౌసర్ కూడా మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. కృత్రిమ మేథ (ఏఐ) ఆధారిత లార్జ్ లాంగ్వేజ్ మోడల్‌తో సిద్ధం చేసిన బింగ్ కొత్త వర్షన్, ఆన్‌లైన్‌లో సమాచార అన్వేషణకు మరింత అనుకూలమని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదేళ్ల తెలిపారు.



సమాచార సేకరణ కోసమే దీన్ని ప్రత్యేకంగా రూపొందించామని చెప్పారు. చాట్‌జిపిటి కంటే ఇది శక్తిమంతమైనదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం బింగ్ సెర్చ్ ఇంజిన్, బ్రౌజర్ సేవలు కొద్ది మంది వినియోగదారులకు మాత్రమే పరిమితమయ్యాయి. భవిష్యత్తులో దీన్ని అందరికీ అందుబాటులోకి తెస్తామని మైక్రోసాఫ్ట్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్, కన్స్యూమర్ మార్కెటింగ్ ఆఫీసర్ యూసుఫ్ మెహదీ పేర్కొన్నారు. బింగ్‌డాట్‌కామ్‌లో కొత్త సెర్చ్ ఇంజిన్ సేవలను ట్రై చేయవచ్చు. పూర్తిస్థాయి సేవల కోసం వినియోగదార్లు తమ పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ఏఐ ఆధారిత బింగ్ సెర్చ్ ఇంజిన్, ఎడ్జ్ బ్రౌజర్లు వినియోగదారులకు సాయంగా ఉండే కో–పైలట్‌లు అని మైక్రోసాఫ్ట్ సంస్థ అభివర్ణించింది. అవి యూజర్లు కోరిన సమాచారాన్ని మరింత కచ్చితంగా, పూర్తి వివరాలతో అందిస్తాయని పేర్కొంది. 'సాఫ్ట్‌వేర్ రంగంలోని అన్ని విభాగాల ముఖచిత్రాల్నీ ఏఐ మార్చివేస్తుంది. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో సమాచార అన్వేషన తీరుతెన్నులు సమూలంగా మారిపోతాయి' అని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.